Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు


Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 215 Issue No : 215 | ఆదివారం Sunday | జూలై 19, 2026 19 JULY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మరో చారిత్రక మైలురాయికి ఇస్రో

### విక్రమ్-1' రాకెట్ ప్రయోగంపై చంద్రబాబు హర్షం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : విక్రమ్-1' రాకెట్ తొలి ప్రయోగంలోనే విజయం సాధించడంపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

2 లో



## 'భారత్‌ను గర్వపడేలా చేశారు'..

### విక్రమ్-1 విజయంపై స్కైరూట్‌కు మోదీ ఫోన్

- 'భారత్‌ను గర్వపడేలా చేశారు' అంటూ ప్రశంస
- యువతపై తన నమ్మకం నిజమైందన్న ప్రధాని
- స్కైరూట్ టీమ్ సగటు వయసు 28 ఏళ్లని పవన్ వెల్లడి
- విక్రమ్-1తో అంతరిక్షంలోకి మోదీ రాసిన 'వందేమాతరం' సందేశం

2 లో



## కరెన్సీలో కొత్త అధ్యాయం..

### ప్లాస్టిక్ నోట్ల దిశగా ఆర్బీఐ అడుగులు

న్యూఢిల్లీ : దేశంలో మరింత మన్నికైన, భద్రత కలిగిన పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తొలిదశలో రూ.10, రూ.20 నోట్లపై పైలట్ ప్రాజెక్టును చేపట్టేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకోసం అవసరమైన ప్రత్యేక పాలిమర్ షీట్ల సరఫరాకు ఆర్బీఐ అనుబంధ సంస్థ భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణ్ ప్రైవేట్ లిమిటెడ్ (బీఆర్‌బీఎన్ఎంపీఎల్) గ్లోబల్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఈఓఐ)ను ఆహ్వానించింది. అధునాతన భద్రతా ప్రమాణాలతో కూడిన ఒపాసిఫైడ్ బైయాక్సియల్లీ ఓరియెంటెడ్ పాలీప్రొపైలిన్ (బీఓపీపీ) పాలిమర్ షీట్ల కోసం ఈ టెండర్‌ను విడుదల చేసింది.

- మిగతా 2లో..

# 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

## బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగారు

- మీ ఊరిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మీదే
- ప్రజా ప్రభుత్వానికి పేదల పక్షాన ఆలోచించే మనసు ఉంది
- భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులు సహించేది లేదు
- గుడివాడ స్వచ్ఛాంధ్ర-- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.15,274 కోట్లతో పట్టణాభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి కృష్ణా/గుడివాడ : స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు అన్నారు. ఇంటి నుంచే చెత్త రాకుండా నెట్ జీరో విధానాన్ని అలవాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. కార్బన్ న్యూట్రల్ జీవన విధానం అవలంబించాలని, ఇంటిపై పడే వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకునే చర్యలు తీసుకోవాలని సూచించారు.

కృష్ణాజిల్లా గుడివాడలో నిర్వహించిన 18వ స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 120 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో రూ.15,274 కోట్ల విలువైన ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ప్రజా వేదిక సమీపంలో ఆన్‌లైన్ వర్క్స్ మానిటరింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. మెప్మా మహిళా సంఘాలు తయారు చేసి ప్రదర్శించిన ఉత్పత్తులను తిలకించారు. నెల్లూరు, కొండపల్లి, బేతంచర్ల, కమలాపురం, బద్వేల్, ఏలేశ్వరం, నర్సీపట్నం, పెద్దాపురంలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు

2 పేజీలో..







# భారత అంతరిక్ష చరిత్రలో నవశకం..

## తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగం సక్సెస్

- స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం
- భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్‌గా రికార్డు సృష్టి
- శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- 'ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం చారిత్రాత్మకం
- ప్రధాని సందేశంతో పాటు పలు పేలోడ్లను కక్ష్యలోకి మోసుకెళ్లిన 'విక్రమ్-1'

శ్రీహరికోట : భారత అంతరిక్ష రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశీయ ప్రైవేట్ స్పేస్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్, పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'విక్రమ్-1' ఆర్బిటాల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో వాణిజ్యపరంగా సొంతంగా ఆర్బిటాల్ రాకెట్లను అభివృద్ధి చేసి, ప్రయోగించిన అతికొన్ని దేశాల సరసన భారత్ నిలిచింది.

2 లో..



## ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద తీవ్ర విషాదం

### చేపలవేటకు వెళ్లిన ఐదుగురు మృతి

ప్రజాభూమి ప్రతినిధి, పోలవరం : ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వారిని ఊకె సుశీల(37), ఊకె లక్ష్మి(37), తుర్రం భారతి(40), భాసుబోయిన బాలరాజు (38), ఊకె రమేశ్ (38)గా పోలీసులు గుర్తించారు. వారంతా గొమ్ము కొత్తగూడెం గ్రామ వాసులుగా వెల్లడించారు. బాధితులంతా చేపలు పట్టేందుకు గోదావరి నదిలోకి వెళ్లారు.

- మిగతా 2లో..

# హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన నారా లోకేశ్

- గతంలో పవన్ భుజానికి గాయం
- ఇటీవల ముంబైలో విజయవంతంగా శస్త్రచికిత్స
- కొన్ని రోజుల కిందటే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి
- హైదరాబాదులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైనం
- పవనన్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన లోకేశ్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శనివారం పరామర్శించారు. ఇటీవల ముంబయిలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కల్యాణ్‌ను లోకేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా "పవనన్న త్వరగా కోలుకోవాలి" అని ఆయన ఆకాంక్షించారు.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. భుజానికి అయిన గాయం, జరిగిన శస్త్రచికిత్స వివరాలను అడిగారు.

వైద్యుల సూచనల మేరకు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. తన పరామర్శ అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారిని పరామర్శించాను. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాను. వైద్యుల సూచనలు పాటిస్తూ వీలైనంత మేర విశ్రాంతి తీసుకోవాలని సూచించాను" అని తెలిపారు. గతంలో భుజానికి గాయం కావడంతో పవన్ కల్యాణ్ కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ముంబయిలోని కోకిలాబెన్

2 పేజీలో..



## గోల్ఫ్ టూరిజం అభివృద్ధిపై కపిల్ దేవ్‌తో మంత్రి కందుల దుర్గేష్ చర్చలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం అభివృద్ధి, తద్వారా పర్యాటక రంగాన్ని బలోపేతం చేసే అంశాలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నోయిడా (ఢిల్లీ)లో సుప్రసిద్ధ క్రికెటర్ గోల్ఫ్ క్రీడాకారుడు, పీజీటీఐ అధ్యక్షుడు కపిల్ దేవ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం విస్తరణకు

- మిగతా 2లో..

# గుంటూరులో మహిళపై దాడి ఘటనలో చర్యలకు

## సీఎం చంద్రబాబు ఆదేశం



### ఈ సంఘటన తనను కలచివేసిందని ఎక్స్ వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: గుంటూరు కృష్ణబాబు కాలనీలో మహిళపై దాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏ మహిళనైనా అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, ఇలాంటి సంఘటనలకు సమాజంలో తావు లేదని స్పష్టం చేశారు. ఘటనపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు సీఎం ఎక్స్ వేదికగా తెలిపారు.

- మిగతా 2లో..



# ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క..

- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- ఉద్యోగాలపై కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్
- 70 వేల ఉద్యోగాలపై బహిరంగ సవాల్
- నోటిఫికేషన్లు కాదు.. లూటిఫికేషన్ జరుగుతోందని విమర్శ
- హామీలు నెరవేర్చకపోతే యువతే తీర్పు చెబుతుందన్న వ్యాఖ్య
- యువ సంగ్రామ సదస్సులో మాట్లాడిన కేటీఆర్


2 లో

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన..

# లచైనాలో భారీ వర్షాలు బీభత్సం..

## ఎనిమిది మంది మృతి

చైనా : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు చైనాలో విషాదాన్ని మిగిల్చాయి. చాంగ్‌కింగ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో పది మందికి పైగా ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందగా, 34 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 10 మందిని సహాయక బృందాలు సురక్షితంగా



రక్షించాయి. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన

- మిగతా 2లో..

# భారత అంతరిక్ష చరిత్రలో నవశకం..

'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ రాకను సూచిస్తుంది. తొలుత ఒక అంతర్గత సాంకేతిక సమస్య కారణంగా కొద్దిసేపు నిలిపివేసినా, ఆ తర్వాత రాకెట్ ప్రణాళిక ప్రకారమే నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లింది. రాకెట్‌కు సంబంధించిన నాలుగు దశలు అనుకున్నట్టుగానే పనిచేయడమే కాకుండా ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టే ప్రక్రియ కూడా తొలి ప్రయత్నంలోనే విజయవంతమైంది. ఈ చారిత్రక విజయం స్కైరూట్ బృందంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**'విక్రమ్-1' ప్రత్యేకతలు :** దాదాపు ఏడు అంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను పూర్తిగా కార్బన్ కాంపోజిట్ మెటీరియల్‌తో నిర్మించారు. ఇది 350 కిలోల బరువున్న పేలోడ్లను భూమికి సమీపంలోని కక్ష్య (లో ఎర్త్ ఆర్బిట్)లోకి మోసుకెళ్లగలదు. ఈ రాకెట్‌లో ఉపయోగించిన ప్రొపల్షన్ సిస్టమ్స్, అధునాతన 3డి-ప్రింటెడ్ ఇంజన్లు, హై-పెర్ఫార్మెన్స్ సాలిడ్ రాకెట్ మోటార్లు వంటి కీలక భాగాలన్నింటినీ స్కైరూట్ సంస్థే స్వయంగా అభివృద్ధి చేసింది. ఈ తొలి ప్రయోగంలో గ్రాహ్ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్ వంటి సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పేలోడ్లతో



పాటు, స్కైరూట్‌కు చెందిన 'స్కోప్' ప్రయోగాన్ని కూడా పంపించారు. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన వస్తువులను కూడా అంతరిక్షంలోకి పంపారు. వాటిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వదస్తూరితో రాసిన 'వందేమాతరం' పోస్ట్‌కార్డ్, ఇస్రో ప్రస్తుత, మాజీ చైర్మన్లు, భారత వ్యోమగాములు, స్కైరూట్ ఉద్యోగులు, పెట్టుబడిదారులు రాసిన సందేశాలు ఉన్నాయి. ఈ విజయం కేవలం రాకెట్ పనితీరును నిర్ధారించడానికే పరిమితం కాదు. అంతరిక్ష రంగంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ సంస్థలకు కూడా తలుపులు తెరుస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ఇది ఒక పెద్ద విజయంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా లభించిన కీలకమైన ఇంజినీరింగ్ డేటా, భవిష్యత్తులో విక్రమ్ సిరీస్ రాకెట్లను మరింత మెరుగుపరచడానికి, క్రమం తప్పకుండా వాణిజ్య ప్రయోగాలు చేపట్టడానికి స్కైరూట్‌కు సహాయపడుతుంది.

ఇస్రో మాజీ శాస్త్రవేత్తలైన పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా 2018లో స్కైరూట్ ఏరోస్పేస్‌ను స్థాపించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న చిన్న ఉపగ్రహాల మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, నమ్మకమైన సేవలు అందించడమే లక్ష్యంగా వారు ఈ సంస్థను ప్రారంభించారు. 2022లో 'విక్రమ్-ఎస్' అనే సబ్-ఆర్బిటాల్ రాకెట్‌ను ప్రయోగించి, అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపిన తొలి భారతీయ ప్రైవేట్ సంస్థగా స్కైరూట్ ఇప్పటికే చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. తాజా విజయంతో భారత అంతరిక్ష యానంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ రంగం కూడా ఒక కీలక శక్తిగా నిలిచింది.

## సంపాదకీయం

### కాళేశ్వరం...ఆత్మరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం !

దొంగలుపడ్డ ఆరు నెలలకు ...అన్న చందంగా ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్న తరుణంలో ఇప్పుడు ధరణిపై విచారణకు ఓ కమిటీని వేయాలని రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం నవ్వులు తెప్పించేదిగా ఉంది. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతిపై పెద్దపెద్ద మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటి వరకు పైసా అవినీతిని నిరూపించ లేకపోయారు. కాళేశ్వరం, ధరణి, ఈ కార్ రేస్, పవర్ ప్లాంట్లు, విద్యుత్ ఒప్పందాలు తదితర అంశాలన్నీ ఇప్పుడు ప్రచార వస్తువుగా మారాయి. కేవలం బిఆర్ఎస్‌పై రాజకీయంగా పైచేయి సాధించేందుకు మాత్రమే విమర్శలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం కూలేశ్వరం అంటూ చేసిన ఆరోపణల్లో ఇంచు కూడా ముందుకు కదలలేదు. లక్షకోట్లు పెట్టిన ప్రాజెక్ట్ పడావు పడ్డది. దానిని ఎలాగైనా వినియోగంలోకి తేవడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలన్న ముందుచూపు లేకుండా పోయింది. ఎంతసేపు రాజకీయంగా విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేసిన అవినీతిపై ఎలాంటి పురోగతి సాధించలేదు. రేవంత్ రెడ్డి దీనిని కేవలం రాజకీయంగా ఉపయోగించు కుని బిఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించే యోచనలో ఉన్నారా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే కాళేశ్వరాన్ని పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ ప్రాణహిత అంటూ పల్లవి అందుకున్నారు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, వినిగింలోకి ఎలా తేవడం అన్న ఆలోచన పక్కన పెట్టారు. అందుకే నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం కొనసాగుతూనే ఉంది. రాజకీయ విమర్శలకు కాళేశ్వరం వేదికగా మారుతోంది. పరస్పర విమర్శలు తప్ప గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచించడం లేదు. కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల వ్యవహారం కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, పరస్పర ప్రజెంటేషన్లకు కేంద్రంగా మారింది. ఎల్‌నినో ప్రభావంతో వానలు వెనక్కి పోయాయి. మరో వైపు కాళేశ్వరం నుంచి గోదావరి జలాలు తరలింపు అసాధ్యమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసినప్పటికీ మెడిగడ్డ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో ఇక అది పనికిరాదన్న రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మోటర్లు, కాలువలు అంతా వృధా అవుతున్నాయి. ఇదే విషయాన్ని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ప్రస్తావిస్తే.. ఆయనను బిఆర్ఎస్ ఏజెంట్‌గా అభివర్ణించి విమర్శలతో దాడి చేశారు. నిజానికి గత 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమిలో కాళేశ్వరం, ధరణి అక్రమాలు ప్రధాన భూమిక పోషించాయి. అధికారంలోకి రావడానికి అనేకానేక హామీలు, వాగ్దానాలు గుప్పించిన రేవంత్ సర్కార్ ఇప్పుడు గుడ్డెద్దు చేలో పడ్డదన్నట్లుగా సాగుతున్నారు. పదికాలాల పాటు పనికి వచ్చే పనులు చేయడం లేదు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి విధానం అనుసరిం చాలన్న దానిమీద సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు. కాళేశ్వరం పిల్లర్లను పునరుద్ధరించే ప్రయత్నాలు చేసి, నీటిని వినియోగంలోకి తీసుకుని వచ్చివుంటే, ఈయేడు మంచి ఫలితాలు వచ్చేవి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టను ఉపయోగించరాదన్న మొండి వైఖరితో రేవంత్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఆ ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని నేషనల్ డామ్ సేఫ్టి అథారిటి చెప్పిందని, అందువల్ల అక్కడ నీటిని వినియోగంలోకి తసీఉకుని రావడం అసాధ్యమని చెబుతున్నారు. కాళేశ్వరం ఎటిఎంగా మారిందని గతంలో బిజెపి కూడా ఆరోపించింది. రేవంత్ రెడ్డి కూడా ఇదే ప ÷-రచారం చేశారు. పోనీ అలాగని ఇందులో జరిగిన అవినీతిని వెలికితీసి కెసిఆర్ తదితరులను దోషులుగా నిలబెట్టి ఉంటే రేవంత్ ఇమేజ్ పెరిగేది. కానీ ఆరోపణలతోనే రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ రిపోర్టుపై హైకోర్టు స్టే విధించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి

ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులను అరెస్టు చేస్తారేమో అన్నంతగా ప్రచారం జరిగింది. అంతా తుస్సుమంది.

ఇప్పుడు కమిషన్ రిపోర్టుకు కూడా పెద్ద విలువ లేకుండా పోయిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు బారేజీలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నీరు నిల్వచేసి పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తోడి ఆయా ప్రాంతాలలో ఉన్న రిజర్వాయిర్‌లను నింపాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇందుకు రేవంత్ ససేమిరా అనడంతో చంద్రబాబు కోసం గోదావరి జలాలలను కిందికి జారవిడుస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల వర్షాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు నీరు ఎలా ఇవ్వవచ్చా అన్నదానిపై ఆలోచన చేసి ఉండాల్సింది. కేసీఆర్ కట్టించినంత మాత్రాన ఆ ప్రాజెక్టు కెసిఆర్‌ది అయిపోదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇప్పుడు రాజకీయంగా రేవంత్‌ను ఏకిపారేయడంలో బిఆరెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. మంత్రులు అవినీతిలో కూరుకు పోయారని కెటిఆర్, హరీష్ రావులు రోజూ విమర్శలు చేస్తున్నారు. కమిషన్లు లేనిదే మంత్రులు కాలు బయటపెట్టడం లేదని అంటున్నారు. ఈ ఎదురుదాడితో

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రకంగా ఆత్మరక్షణలో పడిపోయింది. సింగరేణి తదితర విషయాల్లో గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. ఈ క్రమంలోనే వాదోపవాదాలు, విమర్శ, ప్రతి విమర్శలతో రాజకీయ వేడెక్కింది. అవినీతి అంటూ ఆరోపించిన రేవంత్ నిరూపించలేదు. దీనికి బదులుగా కేటీఆర్, హరీష్‌రావులే గట్టిగా బదులు ఇస్తున్నారు. దీనివల్ల కూడా రేవంత్ అసహనానికి గురి అవుతున్నారనిపిస్తోంది. ఒక వేళ నిజంగానే గోదావరి నీటిని లిఫ్ట్ చేయడంలో ఇబ్బంది ఉంటే, ఎన్‌డిఎస్‌ఎ నివేదికపై అఖిలపక్షం నిర్వహించి చర్చ చేయాలి. బారేజీల వద్దకు, పంప్ హౌస్‌ల వద్దకు రిటైర్డ్ ఇంజనీర్లను తీసుకునివెళ్లి ఇరిగేషన్ అధికారుల ద్వారా పరిస్థితిని వివరించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంతో ఇప్పుడు కాళేశ్వరమే బిఆర్ఎస్‌కు ఆక్సిజన్ నింపుతోంది.

## కరెన్సీలో కొత్త అధ్యాయం..

మొదటి పేజీ తరువాయి

రెండు రకాల డినామినేషన్లకు కలిపి 68 వేల రీముల మెటీరియల్ అవసరమని పేర్కొంది. బిడ్ల దాఖలుకు ఆగస్టు 18ను గడువుగా నిర్ణయించింది.

**మొదట రూ.10, రూ.20 నోట్లపై ప్రయోగం :** విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం .... ఎక్కువగా చలామణిలో ఉండే రూ.10, రూ.20 నోట్లతోనే పైలట్ ప్రాజెక్టును ప్రారంభించే అవకాశముంది. ఈ నోట్లు త్వరగా చిరిగిపోవడం, వినియోగంతో నాణ్యత కోల్పోవడం వల్ల వీటినే ముందుగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఫీల్డ్ ట్రయల్స్ నిర్వహించి, అవి విజయవంతమైతే 2027 నుంచి దశలవారీగా ప్లాస్టిక్ నోట్లను విస్తృతంగా చలామణిలోకి తీసుకురావాలని ఆర్బీఐ భావిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.

**ముద్రణ వ్యయం తగ్గించడమే లక్ష్యం..**ప్రస్తుతం దేశంలో వాడుతున్న కరెన్సీ నోట్లు 100 శాతం పత్తి ఆధారిత కాగితంతో ముద్రిస్తున్నారు. రోజువారీ వినియోగంలో ఇవి త్వరగా చిరిగిపోవడం, మురికిగా మారడం వల్ల భారీ సంఖ్యలో పాత నోట్లను ఉపసంహరించి కొత్త నోట్లు ముద్రించాల్సి వస్తోంది. దీంతో కరెన్సీ ముద్రణ వ్యయం ఏటా పెరుగుతోంది. 2024--25 ఆర్థిక సంవత్సరంలో కరెన్సీ ముద్రణపై రూ.6,372.8 కోట్లు ఖర్చు కాగా, అంతకుముందు ఏడాది ఇది రూ.5,101.4 కోట్లుగా నమోదైంది.

**పాలిమర్ నోట్ల ప్రయోజనాలు...**పాలిమర్ నోట్లు సాధారణ కాగితం నోట్లతో పోలిస్తే రెండు నుంచి ఐదు రెట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. దీంతో ముద్రణ, పంపిణీ ఖర్చులు దీర్ఘకాలంలో తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా ఇవి నీరు, మురికికి తట్టుకునే లక్షణం కలిగి ఉండటంతో పాటు, క్లియర్ విండో వంటి ఆధునిక భద్రతా ఫీచర్ల కారణంగా నకిలీ చేయడం కూడా కష్టతరమవుతుంది. ఇప్పటికే ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా సహా 50కిపైగా దేశాలు పాలిమర్ కరెన్సీని విజయవంతంగా వినియోగిస్తున్నాయి.

**గతంలోనూ ప్రయత్నం..**భారత్‌లో ప్లాస్టిక్ నోట్ల ప్రయోగం కొత్తది కాదు. 2012లో రూ.10 ప్లాస్టిక్ నోట్లను కొచ్చి, మైసూరు, జైపూర్ తదితర నగరాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని ప్రతిపాదించినప్పటికీ సాంకేతిక కారణాలతో ఆ ప్రణాళిక అమలుకాలేదు.

**కఠిన నిబంధనలు..** తాజా టెండర్‌లో ఆర్బీఐ పలు కఠిన నిబంధనలు విధించింది. చైనా, పాకిస్థాన్‌లలో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు టెండర్‌లో పాల్గొనే అర్హత ఉండదని స్పష్టం చేసింది. అలాగే ఆయా దేశాల నుంచి ముడిసరుకును సేకరించకూడదని పేర్కొంది. సరఫరా చేసే పాలిమర్ మెటీరియల్‌లో జంతువుల కొవ్వు ఉండకూడదనే షరతును కూడా విధించింది.

## 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

ప్రారంభించారు. ఉయ్యూరు, కుప్పం, నిడుదవోలు, బాపిరాజు, మదనపల్లి, విజయనగరం, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, గ్రేటర్ విశాఖ, నెల్లూరు కార్పొరేషన్లకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ అవార్డులు అందించిన సీఎం...ఆపరేషన్ క్లీన్ స్వీప్‌పై కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు.

**స్వచ్ఛ రాజకీయ లక్ష్యంతో ఎన్టీఆర్ పార్టీ స్థాపన :** రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో పాల్గొంటున్నానని, ఈసారి 18వ కార్యక్రమాన్ని గుడివాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గుడివాడ దివంగత ఎన్టీఆర్ తొలిసారి ప్రజాక్షేత్రంలో నిలబడిన ప్రాంతమని గుర్తు చేశారు. స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన ప్రజాప్రతినిధులు, స్వాభిమానం అనే లక్ష్యాలతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని చెప్పారు. గతంలో స్వార్థ రాజకీయాలే ఉన్న పరిస్థితిని మార్చి అభివృద్ధి, సంక్షేమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టే లక్ష్యంగా పాలన అందిస్తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా శాంతిభద్రతలు, సంక్షేమం, ఆదాయ వృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

**పరిశుభ్రమంటే ప్రజారోగ్యం మెరుగుపడటం :** 'పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు ఊడ్చడం మాత్రమే కాదని, పర్యావరణం, ప్రజారోగ్యం మెరుగు పడటమే అసలు లక్ష్యం. గత పాలనలో చెత్తతో నిండిపోయిన ప్రాంతాలను ఇప్పుడు పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నాం. ప్రతి ఒక్కరూ తమ జన్మస్థలాన్ని చెత్త రహితంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిస్తున్నా. ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛత లక్ష్యం సాధ్యం. పచ్చదనం, పరిశుభ్రతతోనే స్వర్ణాంధ్ర నిర్మాణం పూర్తి అవుతంది. తెలుగు జాతి భవిష్యత్తును రక్షించే బాధ్యత తాను తీసుకున్నానని, పూర్తి పారదర్శకంగా సుపరిపాలన అందిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతిని సహించబోం. ప్రజా రాజధాని అమరావతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. గతంలో జన్మభూమి కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు స్పందించిన స్ఫూర్తి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, చెరువుల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి ద్వారా సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్య వ్యవస్థను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం అన్నారు.

**అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దతాం :** ఇంటింటికీ చెత్త సేకరణ కోసం 126 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించామని, త్వరలో మరో 1104 ఇ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రూ.528 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం రాష్ట్రంలో 8 ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఇంట్లో వ్యర్థాల వర్గీకరణ ప్రారంభించాలని ప్రజలను కోరిన సీఎం, స్వచ్ఛ రథం ద్వారా వ్యర్థాల సేకరణ చేస్తూ రూ.16 కోట్ల విలువైన నిత్యావసర సరుకులు అందించామని తెలిపారు. గత పాలకులు రోడ్లపై పేరుకుపోయేలా వదిలేసిన చెత్త కారణంగా భూగర్భజలాలు కలుషితమయ్యాయని, వారు వదిలేసిన 140 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని చెప్పారు. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని చెత్త రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ పథం, ఆపరేషన్ క్లీన్ స్వీప్ వంటి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.

**పట్టి సీమను అడ్డుకునేందుకు ప్రయత్నించారు :** '12 ఏళ్ల క్రితం కృష్ణా డెల్టాకు నీటి ప్రవాహాలు తగ్గిపోవడంతో దేశానికి అన్నపూర్ణగా పేరొందిన ఈ ప్రాంతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. అందుకే 12 నెలల్లో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించాం. ఈసారి 48 శాతం వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీకి నీరు రాకున్నా పట్టిసీమ ద్వారా డెల్టాకు నీరు అందిస్తున్నాం. ఇప్పటివరకు 450 టీఎంసీల నీటిని తరలించి దాదాపు రూ.50 వేల కోట్ల సంపదను సృష్టించాము. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చాలామంది ప్రయత్నించినా వెనక్కి తగ్గలేదు. పోలవరం పూర్తయిన తర్వాత గ్రావిటీ ద్వారా డెల్టాకు నీరు అందిస్తాం. వంశధార నుంచి పెన్నా వరకు నదుల అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అక్వా, వ్యవసాయ రంగాలకు పూర్తి మద్దతు :** నీరు లేకుంటే అక్వా పరిశ్రమ ఉండదని, ప్రస్తుతం రొయ్యల ధరలు, మేత ధరల పెరుగుదల వంటి సమస్యలపై ఇప్పటికే కేంద్రంతో చర్చించామని సీఎం అన్నారు. ఈ ప్రాంత అక్వా పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడతామని, రూ.1.50 యూనిట్ చొప్పున విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణతోనే దిగుబడి, నాణ్యత పెరుగుతుందని, ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు కఠినమవుతున్న నేపథ్యంలో ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఏటా రూ.20 వేల వరకు జమ అవుతున్నాయని, పొగాకు రైతులను కూడా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఈ నెల 22 నుంచి తల్లికి వందనం :** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 తేదీల మధ్య "తల్లికి వందనం" పథకం కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా పేదల పక్షాన నిలిచే మనసుంది అని ఆయన అన్నారు. అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పనిచేసే వారికి కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. తల్లికి వందనం కింద 67,47,197 మంది విద్యార్థులకు సంబంధించి రూ.10,122 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు.

**తప్పు ఎవరు చేసినా వదిలిపెట్టం :** గత పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, ప్రజలు సంతోషంగా జీవించే పరిస్థితి లేదని సీఎం విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు రాజకీయ చెత్తను శుభ్రం చేశారని, బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగేశారని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో క్రిమినల్ ధోరణులు కొనసాగుతున్నాయని, కుట్రలు, కుతంత్రాలు, సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులతో ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై చేసిన పోస్టులను ప్రశ్నిస్తే భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సమర్థించుకోవడం సరికాదన్నారు. ప్రజల జీవితాలకు ఆటంకం కలిగించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. శ్రీకాకుళంలో గొర్రెల కాపరిని బైక్‌తో ఢీకొట్టి చంపిన ఘటనలో బాధిత కుటుంబాన్ని ఆదుకోకుండా సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నాలు జరిగాయని విమర్శించారు. గుంటూరులో ఇద్దరి మధ్య జరిగిన తగాదాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఒక మహిళ పట్ల దుర్మార్గంగా ప్రవర్తించిన ఘటనపై వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి, అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులను కూడా బదిలీ చేసినట్టు తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకునేందుకు వీల్లేదని, తప్పు చేసిన వ్యక్తి ఏ పార్టీకి చెందిన వారైనా ప్రభుత్వం ఒకే విధంగా వ్యవహరిస్తుందని, తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## 'భారత్‌ను గర్వపడేలా చేశారు'...

న్యూఢిల్లీ : భారత తొలి ప్రైవేట్ రాకెట్ విక్రమ్-1 ప్రయోగం విజయవంతమైన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ స్కైరూట్ బృందానికి ఫోన్ చేసి అభినందించారు. సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో సంబరాలు జరుగుతున్న సమయంలో వచ్చిన ఈ కాల్‌లో యువ శాస్త్రవేత్తల కృషిని ప్రధాని ప్రశంసించారు. స్కైరూట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్‌తో మాట్లాడిన మోదీ.. "మీరు భారత్‌ను గర్వపడేలా చేశారు. భారత ఆశయాలను అంతరిక్షంలో నిలబెట్టారు. యువత కలలకు బలమైన పునాది వేశారు" అని అన్నారు. భారత యువతపై తనకున్న నమ్మకాన్ని ఈ బృందం నిజం చేసిందని కొనియాడారు. దీనికి పవన్ స్పందిస్తూ.. తమ బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లు మాత్రమేనని చెప్పారు. దీనిపై మోదీ మాట్లాడుతూ.. భారత యువతను నమ్మితే అద్భుతాలు చేయగలరని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు. ఈ చారిత్రక క్షణంలో తాను కూడా భాగం కావాలనే ఉద్దేశంతోనే ఫోన్ చేసినట్లు చెప్పారు. 'ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ మిషన్ స్కైరూట్ ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని, ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మోదీ ఆకాంక్షించారు. ఈ తొమ్మిది నిమిషాల సంభాషణలో భారత అంతరిక్ష రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లినందుకు బృందాన్ని అభినందించారు. ప్రయోగానికి ముందు ప్రధాని చేతిరాతలో పంపిన 'వందేమాతరం' సందేశాన్ని విక్రమ్-1తో పాటు అంతరిక్షంలోకి తీసుకెళ్లినట్లు పవన్ తెలిపారు. దీనిపై స్పందించిన మోదీ.. జాతీయ గీతానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలిచే సందేశం కావడంతోనే ఆ పదాలను రాశానన్నారు. చివరగా "ముందుకు సాగండి... మరింత ఎత్తుకు ఎగరండి... నేను మీ వెంటే ఉంటాను" అంటూ స్కైరూట్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద తీవ్ర విషాదం

అయితే, ప్రమాదవశాత్తూ వారంతా గల్లంతయ్యారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. స్థానికుల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి వారిని విగతజీవులుగా బయటకు తీశారు. ఈ ఘటనతో గొమ్ము కొత్తగూడెంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాల సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## లచైనాలో భారీ వర్షాలు బీభత్సం..

వివరాల ప్రకారం, వుజియాంగ్ నది సమీపంలోని పెంగ్‌షుయ్ కౌంటీలో ఈ ప్రమాదం సంభవించింది. కుండపోత వర్షాల ధాటికి కొండపై నుంచి భారీగా మట్టి, రాళ్లు జారిపడటంతో 10కి పైగా నివాస భవనాలు శిథిలాల కింద కూరుకుపోయాయి. దీంతో ఇళ్లలో ఉన్న ప్రజలు ఆ శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. చైనా అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ 'లెవెల్-జాతీయ అత్యవసర ప్రతిస్పందనను ప్రకటించింది. విపత్తు నివారణ కమిషన్ కూడా సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాన్ని పంపింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సుమారు 1,100 మందికి పైగా స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## మరో చారిత్రక మైలురాయికి ఇస్రో

స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్-స్పేస్, ఎన్ఎస్ఐఎల్‌లకు ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు. విక్రమ్-1 తొలి ప్రయోగంలోనే విజయవంతంగా కక్ష్యలోకి చేరడంతో భారత్ మరో చారిత్రక మైలురాయిని అధిగమించిందన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ దేశాలతో పోటీపడే స్థాయికి భారత ప్రైవేటు అంతరిక్ష రంగం ఎదిగిందని ఈ విజయం నిరూపించిందని వెల్లడించారు. ఇది భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన యుగానికి నాంది అని పేర్కొన్నారు. శాస్త్రీయ సంస్థల సామర్థ్యం, భారతీయ పారిశ్రామికవేత్తల సృజనాత్మకత కలిసినప్పుడు ఆవిష్కరణలకు కొత్త హద్దులు ఏర్పడతాయని ఈ ఘన విజయం చాటిచెప్పిందని సీఎం తెలిపారు. స్కైరూట్ ఏరోస్పేస్, ఇస్రో, ఇన్-స్పేస్, ఎన్ఎస్ఐఎల్ సహా ఈ విజయాన్ని సాకారం చేసిన వేలాదిమంది శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, భాగస్వాములందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ విజయం ప్రతి భారతీయుడు గర్వపడే క్షణమన్నారు. భావితరాల యువ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. నక్షత్రాల వైపుగా భారత్ సాగిస్తున్న ప్రస్థానం మరిన్ని విజయాలతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## గోల్ఫ్ టూరిజం అభివృద్ధిపై కపిల్ దేవ్‌తో మంత్రి కందుల దుర్గేష్ చర్చలు

ఉన్న అవకాశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అమరావతి ప్రాంతాలలో గోల్ఫ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు గల సాధ్యాసాధ్యాలను మంత్రి దుర్గేష్ .. కపిల్ దేవ్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాల్సిందిగా కపిల్ దేవ్‌ను మంత్రి దుర్గేష్ అధికారికంగా ఆహ్వానించారు.

## గుంటూరులో మహిళపై దాడి ఘటనలో చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం


నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని, ఘటనకు సంబంధం ఉన్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, రాజకీయ పార్టీల పేరు చెప్పుకుని తప్పులు చేయాలనుకునే వారికి ఎలాంటి రక్షణ ఉండదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మహిళకు గౌరవం, భద్రత కల్పించే విషయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## 'ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క'..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు. "ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన 'మహాద్రోహాన్ని' యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక లూటీ జరుగుతోందని, ప్రజలు హామీల గురించి ప్రశ్నిస్తే వారిని అవమానిస్తున్నారని విమర్శించారు.

## హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన నారా లోకేశ్.

ఆసుపత్రిలో ఆయన కుడి భుజానికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత ఆయన హైదరాబాద్‌లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. పలువురు ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి పరామర్శిస్తున్నారు.



# చిలకల్లులో వారాంతపు పశువుల సంతను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



## సంతలో మౌలిక సదుపాయాల కల్పనకు యార్డు ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, అధికారులకు ఆదేశాలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి

చిల్లకల్లోని మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువుల సంతలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు తక్షణ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ఆదేశించారు. శనివారం చిల్లక ల్లులో వారాంతపు పశువు ల సంతను యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండ య్య తో కలిసి ,ఎమ్మెల్యే రాజగోపాల్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. యార్డ్ ఛైర్మన్ మల్లెల సీత మ్మ కొండయ్య, యార్డుడైరెక్టర్లు, యార్డ్ సెక్రటరీ నరసింహారావు ,లతో ఆయన సంత లో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. గొర్రెలను పశువులను అమ్ముకునేందుకు సంతకు వచ్చే రైతులతో ఎమ్మెల్యే రాజగోపాల్ ముఖాముఖి మాట్లాడి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ఎమ్మె ల్యే రాజగోపాల్ దృష్టికి తీసుకొని వచ్చారు. యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండ య్య, యార్డ్ కార్యదర్శి నరసింహారావు లతో తక్షణ సమస్యల పరిష్కారం పై ఎమ్మెల్యే రాజగోపాల్ స్పష్టమైన ఆదేశాలను అందించారు. ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉంచుతున్న వాటర్ క్యాన్ల స్థానంలో, మండల పరిషత్ సి ఎస్ ఆర్ నిధులతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలానే గొర్రెల మేకల అమ్మకం దారులకు పార్కింగ్ సమస్యపై వాహనాలను ఒకపక్కగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంత ప్రాంగణంలో ఉన్న పోలీ సు వారు స్వాధీనం చేసుకున్న వాహనాలను ఉంచటంతో సంత ప్రాంతం ఇరుకుగా ఉం టుందని పలువురు సమస్యను ఎమ్మెల్యే రాజగో పాల్ దృష్టికి తీసుకురాగా పోలీసు వారు స్వాధీ నం చేసుకున్న వాహనాలను సంత ప్రాంతం నుంచి తరలించాలని పోలీస్ కమిషనర్ కు లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. సంత లో టి మరియు టిఫిన్లు అమ్ముకునే వారి తోపుడుబండ్లను ఓపక్కగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, యార్డ్ కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి భాస్కరరావు, సూపర్వైజర్ వెంకటప్పయ్య, యార్డ్ డైరెక్టర్లు గుత్తికొండ శ్రీనివాసరావు, గుంజా నరసయ్య తదితరులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌లో గోల్ఫ్ టూరిజం అభివృద్ధిపై కపిల్ దేవ్‌తో మంత్రి కందుల దుర్గేష్ చర్చలు

న్యూఢిల్లీ/అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం అభివృద్ధి, తద్వారా పర్యాటక రంగాన్ని బలోపేతం చేసే అంశాలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నోయిడా (ఢిల్లీ)లో సుప్రసిద్ధ క్రికెట్ మరియు గోల్ఫ్ క్రీడాకారుడు, పీజీటీఐ (PGTI) అధ్యక్షుడు కపిల్ దేవ్ తో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం విస్తరణకు ఉన్న అవకాశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చిం చారు. ముఖ్యంగా విశాఖపట్నం, అమరావతి ప్రాంతాలలో గోల్ఫ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందు కు గల సాధ్యాసాధ్యాలను మంత్రి దుర్గేష్ .. కపిల్ దేవ్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబం ధించిన క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాల్సిందిగా కపిల్ దేవ్‌ను మంత్రి దుర్గేష్ అధికారికంగా ఆహ్వానించారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అమలలో సీఎం చంద్రబాబు నుండి అవార్డు పొందిన

## నగర కమిషనర్ కు అభినందనలు: లంకి శెట్టి

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్ బాపిరా జుకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అమలలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి అవార్డు పొందిన సందర్భంగా మచిలీపట్నం ప్రజల తరఫున మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యాయవాది లంబిశెట్టి బాలాజీ శనివారం అభినందనలు తెలియజే శారు. మచిలీపట్నం కమిషనర్ గా పవి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నిజాయితీ నిబద్ధతతో పదవికే వన్నె తెచ్చే విధంగా విధి నిర్వ హణ చేస్తున్న బాపిరాజు కు గుర్తింపు ఇవ్వటం సమం జసమని బాలాజీ అన్నారు.. నగరం మరింత అభివృద్ధి చెందడానికి పెద్ద స్థాయిలో మొక్కలు నాటి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులను కూడా మచిలీపట్నం కార్పొరేషన్ కు కేటాయించాలని బాలాజీ కోరారు.

## స్వచ్ఛాంధ్రకు శ్రీకారం – విద్యార్థులతో హరిత యజ్ఞం నిర్వహించిన మైత్రి ఫౌండేషన్



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర" కార్యక్ర మంలో భాగంగా మైత్రి ఫౌండే షన్ ఆధ్వర్యంలో బందరు మండలం కరహాగ్రహారం – క్యాంప్‌బెల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి, అనంతరం 20 నీడనిచ్చే మొక్కలను నాటించారు.జిల్లా అటవీశాఖ అధికారుల సహకారంతో నందమూరు నర్సరీ నుండి సేకరించిన మొక్కలను విద్యార్థుల చేతుల మీదుగా నాటించి, వాటి సంరక్షణ బాధ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. గాయత్రి మరియు ఉపాధ్యాయ బృందానికి అప్పగించారు.ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి. గాయత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పి స్తూ మైత్రి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని" అన్నారు. క్యాంప్ బెల్‌పేట మాజీ ప్రెసిడెంట్ శ్రీ వి. నాగుల్ మీరా మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షిస్తేనే పచ్చని సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని" పేర్కొన్నారు. మైత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేడు నాటిన మొక్కలను భావి తరాల కోసం విద్యార్థులు ప్రేమగా సంరక్షించాలని" పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వరప్రసాద్, కోశాధికారి అనిల్, ఉపాధ్యక్షురాలు రమాదేవి, సభ్యులు సుధీంద్ర కుమార్, మాజీ ప్రెసిడెంట్ వి. నాగుల్ మీరా, ఫౌండేషన్ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు."ఈనాటి మొక్క... రేపటి తరాలకు చల్లని నీడ" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి

యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య జన్మదిన వేడుకలు మార్కెట్ యార్డ్ సంత ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మార్కెటింగ్ యార్డు ఆధ్వర్యంలోనిర్వహించే సంతను తనిఖీ చేసేందుకు విచ్చేసిన సందర్భంగా యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య జన్మదినమని తెలియడంతో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అప్పటికప్పుడు కేకును, మిఠాయిలను తెప్పించి యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోయార్డ్ కార్యదర్శి నరసింహారావు, సహాయ కార్యదర్శి భాస్కరరావు, సూపర్వైజర్ వెంకటప్పయ్య, డైరెక్టర్లు గుత్తికొండ శ్రీనివాసరావు గుంజా నరసయ్య తదితర ప్రముఖులు రైతులు గొర్రెలు మేకల అమ్మకం దారు లు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### అధికారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ హెచ్చరిక మంగొల్లు లో ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

జగ్గయ్యపేట, ప్రజాభూమి

ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని ప్రతి అర్జీకి సత్వర పరిష్కారం అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్ సూచించారు.జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షతన శనివారం వత్సవాయి మండలం, మంగొల్లు గ్రామంలోని స్వర్ణ గ్రామం కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రజల నుంచి వినతులను తీసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య స్వయంగా విని వినతిపత్రాలను స్వీకరించారు. తాగునీరు, పెన్షన్లు, గృహాలు, రహదారులు, విద్యుత్ తదితర సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి, అర్జీలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజాదర్బార్‌లో మొత్తం 150 అర్జీలు స్వీకరించగా, వాటిలో పెన్షన్లు – 50, హౌసింగ్ – 22, రెవెన్యూ – 24, వ్యవసాయం – 18, పంచాయతీరాజ్ – 10, ఇతరాలు – 26 అర్జీలు ఉన్నట్లు అధి కారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రతి అర్జీకి సత్వర పరిష్కారం అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. _ ఎ స్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లా డుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు._ఈ కార్యక్రమంలో వత్సవాయి మండలం ఎంపీడీవో, ఎమ్మార్వో, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాంబాబు , ఎన్ఎస్‌పీ డీసీ కెనాల్ వైస్ ఛైర్మన్ మన్నే నారాయణ , మంగొల్లు సొసైటీ అధ్యక్షులు బొల్లం పురుషోత్తం , వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆళ్లూరుపాడు లో రీ సర్వే పై గ్రామసభవత్సవాయి మండలం ఆలూరుపాడులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు . ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాజగోపాల్ మాట్లాడుతూ ఆలూరుపాడు గ్రామం ఈనాం గ్రామంగా నమోదు చేయబడి ఉన్నందున ప్రస్తుతం చేపడుతున్న రీ సర్వే ప్రక్రియలో భూముల ధ్రువీకరణ పారదర్శకంగా నిర్వహించి రైతులు వాస్తవంగా సాగు చేస్తున్న భూములకు చట్టబద్ధంగా రైతు వారి పేర్ల పై పట్టాలు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అవసరమైన పత్రాలను మరియు ఆధారాలను సమర్పించి తమ భూముల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని కోరారు.



## హైవే బస్టాండ్ ను ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య ఎందుకు వినియోగంలోకి తీసుకొని రావటం లేదు

### ఇది ప్రజాధనం దుర్వినియోగం కాదా.. ప్రశ్నించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు




జగ్గయ్యపేట, ప్రజాభూమి

జగ్గయ్యపేట హైవే బస్టాండు ను ప్రయాణికులకు వినియోగంలోకి తీసుకు రావలసిన బాధ్యత వహించాల్సిన అవసరం అధికార పక్షానికి లేదా అని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూతమ ప్రభు త్వ హయాంలో కోటి 20 లక్షల రూపాయలతో హైవే బస్టాండ్ ని నిర్మిస్తే మీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వినియోగంలోకి తీసుకురావాలని బాధ్యత స్థానిక ఎమ్మెల్యేకి లేదని ఎద్దేవా చేశారు.పలుమార్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తా ము ప్రశ్నించిన ఎక్కడ వినియోగంలోకి తీసుకువస్తే ఆ పేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి వస్తుందని నెపంతో దానిని పక్కకి పడేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా ఈ హైవే బస్టాండ్ వినియోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికుల కష్టాలను తీర్చినవారిగా ఉండాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, నేతలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ముద్రగడ్డ పద్మనాభం

### మచిలీపట్నంలో కీర్తిశేషులు ముద్రగడ్డకు వైఎస్సార్సీపీ ఘన నివాళులు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రజా ఉద్యమాలకు నిలువెత్తు రూపం, కాపు సామాజికవర్గ హక్కుల పోరాట యోధుడు కీర్తిశేషులు ముద్రగడ్డ పద్మ నాభం హఠాన్మరణం పట్ల మచిలీపట్నంలో తీవ్ర ది గ్భ్రాం తి వ్యక్తమైంది. వైఎస్సా ర్సీపీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు.మచిలీప ట్నం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి పేర్ని కిట్టు (కృష్ణమూర్తి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు, కాపు సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముద్రగడ్డ చిత్రపటానికి పూలమాలలు వేసి, అశ్రునయనాలతో అంజలి ఘటించారు.

నాయకులు కొనియాడిన ముద్రగడ్డ మహోన్నత వ్యక్తిత్వం:సంతాప సభలో పాల్గొన్న పలువురు ముఖ్య నాయకులు ముద్రగడ్డ పద్మనాభం జీవితాన్ని, ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. వారి మాటల్లో...రాజీలేని పోరాట యోధుడు: కేవలం ఒక ఉద్యమనేతగానే కాకుండా, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించిన గొప్ప మానవతావాది ముద్రగడ్డ. కాపు సమాజ హక్కుల సాధన కోసం ఆయన జీవితాంతం పాలకులతో రాజీలేని పోరాటం చేశారు. సమసమాజ కాంక్ష: కులం, మతం అనే భేదాలు లేకుండా తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని, వారికి న్యాయం జరిగేలా శ్రమించిన అజాతశత్రువు ఆయన.ప్రజల పక్షపాతి: అధికారంలో ఉన్నా, లేకపోయినా నిరంతరం ప్రజల పక్షాన నిలబడటమే ఆయన జీవిత ధ్యేయం. ఆపదలో ఉన్నవారికి ధైర్యం చెప్పే పెద్ద మనిషిగా, అవసరమైన వారికి కొండంత అండగా నిలిచే నాయకుడిగా ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారు."ముద్రగడ్డ గారి మరణం ప్రజా ఉద్యమాలకు, సమాజానికి తీరని లోటు. ఆయన ఆశయాలు, విలువలు భావితరాలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి."అని పేర్ని కిట్టు, వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నారు.



రెండు నిమిషాల మౌనం – అశ్రుతర్పణంసభ ముగింపులో ముద్రగడ్డ పద్మనాభం గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలు, వైఎస్సార్సీపీ శ్రేణులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా కారుమూరి, చేబ్రోలు

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులుగా కారుమూరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శిగా చేబ్రోలు ఆశీర్వాదం ఎన్నికయ్యారు. శనివారం సంఘ భవనంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఎన్నికలు జరిగాయి. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా సిహెచ్ గంగాజలరావు, కే ఆదినారాయణరావు, ఉపాధ్యక్షులుగా వివి కృష్ణారావు, ఎస్ రాఘవరావు, కే ఫణిభూషణ రావు, వై దుర్గారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎల్ వెంకటేశ్వరరావు, ఎం సత్యనారాయణ, కార్యదర్శులుగా సిహెచ్ ప్రమీల, బికే దుర్గారావు, ఎస్ వెంకటేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఏ శంకరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన రాష్ట్ర కార్యదర్శి జి జయబాబు సహాయ ఎన్నికల అధికారి షహీనుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ నియమించాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని, డి ఆర్ బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, మొవ్వ, పమిడిముక్కల, పామర్రు, పెడన బంటుమిల్లి యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 19, జూలై 2026

# ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు

## జిల్లాలో అన్ని సబ్ డివిజన్లు, పోలీస్ కార్యాలయాల్లో నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో పరిశుభ్రమైన, ఆరోగ్యకంమైన సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్య క్రమాన్ని పురస్కరించుకొని, ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా శ్రమదానం నిర్వహించారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం పరేడ్ గ్రౌండ్స్, పోలీస్ క్వార్టర్స్ పరిసరాలలో ఏఆర్ ఆర్ ఐ పవన్ కుమార్ , యొక్క సిబ్బంది తో కలిసి శ్రమదానం చేపట్టారు. పరిసరాల సమగ్ర పరిశుభ్రత అధికారులు, సిబ్బంది కలిసి పోలీస్ కార్యాల యాలు, క్వార్టర్ల ప్రాంగ ణాల్లో చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి సమగ్రంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ మనం పనిచేసే వాతావరణం పరిశుభ్రంగా ఉంటేనే సిబ్బంది ఆరోగ్యం బాగుంటుంది. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలను అరికట్టడానికి నిరంతర పరిశుభ్రత అవసరం. సమాజంలో మార్పు కోసం పోలీసులు ఎప్పుడూ ఆదర్శంగా నిలవాలి అని పిలుపు నిచ్చారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో గల పోలీస్ స్టేషన్లలో కూడా ఆయా అధికారులు, సిబ్బంది ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్‌లో పాల్గొని తమ స్టేషన్ల ను సుందరంగా తీర్చి దిద్దారు. ఈ కార్య క్రమంలో ఆర్ఎస్ఐలు భాస్కరరావు, వెంకటేష్, అమరేశ్వర రావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో ముందున్న డివిజన్‌కు నెలకు రూ.10 లక్షల ప్రత్యేక గ్రాంట్

## ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి - ఏలూరు

సామాజిక బాధ్యతతోనే స్వచ్ఛతా లక్ష్యం సాకారమవుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు 12వ డివిజన్‌లోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతలో మొదటి స్థానంలో నిలిచిన డివిజన్‌కు ప్రతి నెలా ప్రత్యేక గ్రాంట్‌గా రూ.10 లక్షలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ నిధులు ఆయా డివిజన్‌ల అభివృద్ధికి ఉపయోగపడతాయని తెలిపారు. పెద్ద మొత్తంలో చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేస్తున్న వారిని గుర్తించి అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి మొదట హెచ్చరిక, తర్వాత జరిమానా, మళ్లీ ఉల్లంఘిస్తే రెండింతల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అనంతరం మొక్కలు నాటి, శ్రీ మార్కండేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ, జనసేన నాయకులు, కూటమి పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీ నమోదు ఉద్యోగి నిర్లక్ష్యం

## రోగులకు సరైన ఆదేశాలు ఇవ్వడంలో బాధ్యతారాహిత్యం



ప్రజా భూమి ప్రతినిధి - చింతలపూడి

ఏలూరు జిల్లా చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీ నమోదు చేసే ఉద్యోగి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మధ్యాహ్నం 12:45 గంటల సమయంలో వైద్యులు భోజన విరామానికి వెళ్లేలోపు వైద్యులను కలవాలనే ఉద్దేశంతో రోగులు క్యూ లైన్‌లో వేచి ఉండగా, ఓపీ నమోదు చేయాల్సిన ఉద్యోగి విధులు నిర్వహించకుండా ఫోన్‌లో వ్యక్తిగతంగా మాట్లాడుకుంటూ రోగులను వేచి ఉండేలా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, త్వరగా ఓపీ నమోదు చేయాలని కోరిన రోగులపై సదరు ఉద్యోగి దురుసుగా ప్రవర్తించిన ఘటన మీడియా దృష్టికి వచ్చింది. దీంతో ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన పలువురు రోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు వేగవంతమైన, మర్యాదపూర్వక సేవలు అందించాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ, ఇలాంటి ఘటనలు రోగులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి, పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని రోగులు, ప్రజలు కోరుతున్నారు.

# చింతలపూడిలో అమృత్ పథకం ద్వారా తాగునీటికి శాశ్వత పరిష్కారం

## ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమీక్ష

## 56 కోట్లతో త్రాగు నీటి సరఫరా పథకానికి ఎమ్మెల్యే భూమి పూజ

ప్రజాభూమి ప్రతినిధి - చింతలపూడి



5 రక్షిత నీటి పథకాలు( ట్యాంక్) ఏర్పాటు చేయడం ద్వారా పట్టణంలో అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా చేయనున్నట్లు చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి పట్టణంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీటిని అందించేందుకు 56 కోట్ల వ్యయంతో అమృత్ కింద త్రాగు నీటి పథకానికి భూమి పూజ నిర్వహించారు. ముఖ్యమంత్రి ముందు చూపుతోరాబోయే 15 సంవత్సరాల వరకు సరిపోయే విధంగా నీటి పథకాలు ఏర్పాటుకు ప్రణాళికలు రచించామన్నారు. నియోజవర్గ అభివృద్ధికి తాను అంకితం ప్రజల సహకారం కృషి చేస్తున్నట్లు రోషన్ కుమార్ పేర్కొన్నారు. చింతలపూడిలో త్వరలో వంద పడకల ఆసుపత్రి భవన ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు. అదేవిధముగా చింతలపూడిలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ప్రతిపాదనలు పంపానన్నారు. చింతలపూడి నియోజకవర్గ ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు రోషన్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అమృత్ డైరెక్టర్ పాండురంగారావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోదసిలో స్కైరూట్ చరిత్ర.. 'విక్రమ్-1' విజయవంతం

ప్రజాభూమి - ఏలూరు

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. ప్రముఖ స్పేస్ టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ 'విక్రమ్-1 ' శనివారం నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్)లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి మధ్యాహ్నం 12.05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. ఇందులోని ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా.. సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని తాత్కాలికంగా నిలిపివేసి.. శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టారు. ఇంధన ప్రక్రియలో సమస్య ఉన్నట్లు గుర్తించి దాన్ని సరిచేశారు. 35 నిమిషాల తర్వాత రాకెట్ను ప్రయోగించారు. దాదాపు 20 నిమిషాల తర్వాత ఈ రాకెట్ నిర్ణీత కక్ష్యను చేరుకుంది. 'హలో స్పేస్.. విక్రమ్-1 వచ్చేసింది' అంటూ ప్రయోగం విజయంపై స్కైరూట్ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్లతో పాటు ప్రధాని మోదీ తన చేతిరాతతో 'వందే మాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్ని కూడా నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాంల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేగాక, ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ స్కైరూట్ బృంద సభ్యులు, ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్కార్డులను సైతం ప్రత్యేక పేలోడ్ బాక్స్లో భద్రపరిచారు.

**'మిషన్ ఆగమన్'..**

'మిషన్ ఆగమన్' పేరుతో స్కైరూట్ ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ మిషన్కు ఆ పేరు పెట్టారు. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మో సెర్వ్, డీక్యూబ్డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్ స్ట్రేషన్ పేలోడ్లతో పాటు స్కైరూట్కు చెందిన 'స్కోప్'ను రోదసిలోకి పంపించారు. ప్రయోగం ద్వారా రాకెట్లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి కీలక సమాచారం సేకరించనున్నారు. ఈ సమాచారంతో భవిష్యత్తు వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. సుమారు ఏడు అంతస్తుల భవనం ఎత్తుతో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లో ఎర్త్ ఆర్బిట్(ఎల్ ఓ)లో ప్రవేశపెట్టే సామర్థ్యం కలిగి ఉంది. 2022లో విక్రమ్- ఎస్ ద్వారా భారత తొలి ప్రైవేట్ రాకెట్ను విజయవంతంగా అంతరిక్షంలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టడం విశేషం.

**కుమారుడితో కలిసి వీక్షించిన లోకేశ్**

ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాంశ్తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

ప్రజాభూమిప్రతినిధి - పెదపాడు

వాయవ్య బంగాళాఖాతం, ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో పాటు కోస్తాంధ్ర, తెలంగాణ నుండి మహారాష్ట్ర వరకు ద్రోణి విస్తరించడంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి) తెలిపింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనించి ఉత్తర ఒడిశా, జార్ఖండ్ వైపు కదులుతోంది. దీనివల్ల ఏపీ , తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. వర్షాల సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ప్రజలు చెట్ల కింద, హోర్డింగ్స్ , విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# రసాయన శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన పావని



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్‌వీఆర్ అండ్ ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ యడ్ల పావని రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆచార్యుడు మన్యం సుబ్బారావు పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పరిశోధన కాలంలో ఒక స్కోపస్, రెండు పీర్ రివ్యూడ్ జర్నల్స్‌లో పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ ఆర్. వెంకట్రావు, వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు, ప్రో వైస్ ఛాన్సలర్లు, సీఈఓ, అధ్యాపకులు, సిబ్బంది పావనిని అభినందించారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి

## జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని "బల్క్ వేస్ట్ జనరేటర్స్ నమోదు, ఘనవ్యర్థాలు నిర్వహణ నియమాలు మరియు పరిశుభ్రత పట్ల అవగాహన" అనే థీమ్ తో ఆవరణలో మొక్కలు నాటి, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ అందరిచేత స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వాడవాడలా విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఇందులో ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు, ప్రజలు భాగస్వామ్యమై పర్యావరణాన్ని కాపాడు కోవడం, వ్యర్థాలు నిర్వహణ ద్వారా సంపద సృష్టించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మన ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దూరం అవుతాయని అన్నారు. పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో పర్యావరణం పట్ల అవగాహన పెంచి, పరిశుభ్రతను ఒక జీవన విధానంగా అవగాహన కల్పించాలని అన్నారు. వ్యర్థాలు నుండి సంపద సృష్టించడం, ఈ-వ్యర్థాలు సేకరణ, సురక్షితమైన రీసైక్లింగు పద్ధతులపై అవగాహన కల్పించడం, చెత్తను తడి,పొడి, హానికర వ్యర్థాలుగా వేరుచేసే విధానాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, చెట్లు సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వాడకాన్ని తగ్గించడం, నీటి సంరక్షణపై దృష్టి సారించడం దృష్టిపెట్టామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ప్రజలు విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. శ్రీదేవి, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యన్.వి. నాంచారయ్య, సూపరెండెంట్లు, రెవెన్యూ వివిధ విభాగాలు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా.



ఏలూరు, స్థానిక జిల్లా పౌరసంబంధాధికారి కార్యాలయం శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా "బల్క్ వేస్ట్ జనరేటర్స్ నమోదు, ఘనవ్యర్థాలు నిర్వహణ నియమాలు మరియు పరిశుభ్రత పట్ల అవగాహన" థీమ్‌తో జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు. సురేంద్రనాథ్, డిపిఆర్వో సి.హెచ్.కనకదుర్గ ప్రసాదు లింగం, సిబ్బంది చీపుర్లు చేతబట్టి కార్యాలయ ప్రాంగణంలో శుభ్రంచేసి, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను వేరివేసి డస్ట్ బిన్లో వేశారు. దఈ సందర్భంగా జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలు నిర్మాణమే స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్, క్యారీ బ్యాగులను వినియోగాన్ని తగ్గించడం, చెత్తను తడి--పొడి వ్యర్థాలుగా వేసి ఇవ్వడమే ఒక మంచి అలవాటుగా చేసుకోవాలని కోరారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం వంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని కోరారు. డిపిఆర్వో సి.హెచ్. కనకదుర్గ ప్రసాదు లింగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలు సహకారం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని, స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవియస్ సి.హెచ్. శ్రీనివాస నెహ్రూ, సిబ్బంది యస్.గంగాధర్, పి.సాగర్, వి.సధ్య కమల, పి.శారద, జి.వి.వి. రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# దెందులూరు నియోజకవర్గంలో సాగునీరు అందక రైతన్నలు విలవిల

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా



48 గంటల సమయం ఇస్తున్నా! రైతులకు సాగునీరు అందించకుంటే చలో దెందులూరుకు పిలుపునిస్తాం – మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి. దెందులూరు నియోజకవర్గంలో సాగు నీరు అందక రైతన్నలు వివలవిల్లా డుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే చింతమనేని, చంద్రబాబు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పరిస్థితి తీవ్రంగా దిగజారుతోందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ నియోజక వర్గ సమన్వయకర్త కొఠారు అబ్బయ్య చౌదరి మండిపడ్డారు. దెందులూరు మండలంలోని కొవ్వలి, దోసపాడు, పోతునూరు ఏలూరు రూరల్ మండలం మల్కాపురం గ్రామాల్లో పర్యటించి, సాగునీరు అందక ఎండిన వరి పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఇలా వందల ఎకరాలు ఎండిపోయి, అన్నదాతలకు జరిగిన లక్షల రూపాయాల నష్టాలకు, పంట పండించడం కోసం చేసిన అప్పులకు ప్రభుత్వమే భాధ్యత వహించాలని నిలదీశారు. జగనన్న పాలనలో తాను దెందులూరుకి సాగునీరు సమస్య లేకుండా, పోలవరం రైట్ మెయిన్ కెనాల్ నుంచి నీటిని మళ్లించి కొప్పుల వారి గూడెం లాకుల ద్వారా సాగు నీరు అందించి వేల ఎకరాలకు నీటిని అందించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, 3 సార్లు ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తి రివ్యూ మీటింగులు పెట్టడంతో సరిపెట్టుకొని. నీళ్ళు అందించలే మని చెప్ప డం కంటే సిగ్గుచేటు ఇంకేమైనా ఉందా అని ప్రశ్నించారు. గతంలో తాను మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ని ప్రత్యేకం గా పలుమార్లు కలిసి దెందులవరులో రెండవ పంటకు కూడా నీళ్ళు తెప్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆకు మడికి కూడా నీరు అందించ లేని దుస్థితిలో ఉందని కూటమి పాలనలో ఇదేనా రైతులకు జరిగే న్యాయం అని కొఠారు అబ్బయ్య చౌదరి ధ్వజమెత్తారు. రైతన్న బావుం టేనే రాష్ట్రం, దేశం బావుంటుందని నమ్మి వారికి అండగా ఉన్న పార్టీ తమదనిచెబుతూ, తాము రైతుల పక్షాన నిలబడి48 గంటల సమయం ఇస్తున్నామనీ, రైతులకు సాగు నీరు అందించకుంటే చలో దెందులూరుకు పిలుపునిస్తాం అని అబ్బయ్యచౌదరి ప్రకటించారు.

# ఆగిరిపల్లి గౌడ సంఘానికి నూతన కమిటీ



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన నూజివీడు నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమావేశంలో ఆగిరిపల్లి మండల గౌడ సంఘం నూతన కమిటీని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శివరామకృష్ణ సమక్షంలో మండల అధ్యక్షుడిగా మల్లవెల్లి కన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా మాది బాబురా వును నియమించారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె. రెడ్డమ్మ, వీరంకి రామచంద్రరావు, మాది శివయ్య, కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఉయ్యూరు మురళి, ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు మాదాసు చంద్రకళ, రాష్ట్ర యువత అధ్యక్షుడు చింత అనిల్ పాల్గొన్నారు.

# విద్యా, వైద్యానికి తొలి ప్రాధాన్యం.. మధ్యాహ్న భోజనంలో నాణ్యత తప్పనిసరి

**అడివినెక్కలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీ చేసిన మంత్రి కొలుసు పార్థసారథి**



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం అడివినెక్కలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యా, వైద్య రంగాలకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి చేరేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచిస్తూ, పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఎంఆర్వోపిఎన్ వి ప్రసాద్ ఎంపీడీవో అబ్దుల్ సలాం మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం

- చట్టాలను,హెల్ప్ లైన్ నెంబర్లను గ్రామాల్లోని మహిళలకు చేరవేయాలి
- మిషన్ కోఆర్డినేటర్ ఈ తులసి




**ప్రజా భూమి ప్రతినిధి – వేలేరుపాడు**

మహిళా సంరక్షణ చట్టాలు అంశంపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మిషన్ కోఆర్డినేటర్, నోడల్ అధికారి తులసి మాట్లాడుతూ, ఆత్మహత్యలు నివారణ, మానసక ఆరోగ్య పరిరక్షణ, వన్ స్టాప్ సెంటర్ సేవలు, ఫ్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్ సేవలు, తదితర అంశాలపై విపులీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మహిళలు, స్వయంసేవక సంఘాల సభ్యులు తదితరులంతా పాల్గొన్నారు.

## మన సంరక్షణ సమితి కమిటీలను పునరుద్ధరించాలి

**సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**



**ప్రజాభూమి – బుట్టాయిగూడెం**

జిల్లాలో ఉన్న వన సంరక్షణ సమితుల (విఎస్ఎస్) అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కోరారు. మండలంలోని బుట్టాయగూడెంలో శనివారం విఎస్ఎస్ సమస్యలపై ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ విఎస్ఎస్‌లలో అర్హులకు న్యాయం దక్కలేదని విచారం వ్యక్తం చేశారు . స్థానిక గ్రామస్థుల భాగస్వామ్యంతో అడవుల సంరక్షణ, గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన సంరక్షణ సమితి కమిటీలు జిల్లాలో అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. వన సంరక్షణ సమితి పై అటవీ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడంతో, పూర్తి స్థాయి సభ్యులు లేక, విఎస్ఎస్ కమిటీలు పునరుద్దింపబడలేదన్నారు. అటవీ శాఖ నుండి విఎస్ఎస్ లకు సరైన ప్రోత్సాహం లేక కుంటుపడ్డాయని ధ్వజమెత్తారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు పోడు భూములకు పట్టాలివ్వాలని ఉద్యమాలు చేస్తే వారిపై కేసులు బనాయించారని, పోడు భూముల వ్యవహారంలో గిరిజనుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి పోడు భూములకు పట్టాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు విష జ్వరాలతో మంచాన పడుతున్నాయని, ఆరోగ్యశాఖ స్పందించి ముందస్తు చర్యలతో గ్రామ గ్రామాన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రానున్న ఎలక్షన్‌లో తమ ఓటు పోకుండా కాపాడుకోవాలని కృష్ణ చైతన్య సూచించారు. అనేక రకాల కారణాలు చూపుతూ ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతుందని ఓటు హక్కును కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావాస ప్యాకేజీ కోసం సేకరిస్తున్న భూముల్లో ఎలాంటి వివాదాలు లేని భూములను మాత్రమే తీసుకోవాలని అన్నారు. దళారీ వ్యవస్థను నశింపజేసి పునరావాస ప్యాకేజీ విషయంలో చిత్తశుద్ధితో న్యాయంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు మడకం దుర్గారావు, కారం లక్ష్మణుడు, కొమరం మల్లేష్, కురసం సూర్యచంద్రం, తెల్లం మునేశ్వరరావు, ఉడత మంగమ్మ, కోర్స వెంకటేశ్వరరావు, కుంజా గంగాదేవి, కణితి బ్రహ్మమ, కుంజా సీత, కుంజా గంగులు, మిడియం మహాలక్ష్మి, సరియం సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## అబ్బిరాజుపాలెం ఫెర్రీ వేలంపాట ఆదాయం రూ. 10,14,500



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అబ్బిరాజుపాలెం గోదావరి రేవు ఫెర్రీ వేలంపాట రూ. 10,14,500/– లకు సిరిగినీడి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి పాడుకున్నారు. వేలంపాటను ఇన్చార్జ్ ఎంపీడీవో జెడివి ప్రసాద్, ఇంచార్జ్ గ్రామ కార్యదర్శి కె శ్రీరామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. 3 సార్లు వాయిదా పడినప్పటికి 4వ సారి పోలీసులు ప్రొటెక్షన్ మధ్య వేలం పాట ఫైనల్ అయ్యింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపిడిఓ జెడివి ప్రసాద్ మాట్లాడుతూ పాట దారుడు ఈనెల 20వ తేదీ నుంచి వచ్చే సంవత్సరం 2027 జూన్ నెలాఖరు వరకు పంటిని తిప్పుకుని ఆదాయం పొందవచ్చని తెలిపారు. మాజీ సర్పంచ్ కామిశెట్టి సాయిబాబా, టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## ఏలూరు జిల్లా రెవెన్యూ అధికారిగా శ్రీదేవి బాధ్యతలు స్వీకరణ



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారిగా శ్రీదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు జిల్లాలో కృష్ణపట్నం–హైదరాబాద్ పైప్ లైన్ ప్రాజెక్ట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పని చేస్తున్న శ్రీదేవిని పదోన్నతిపై ఏలూరు డిఆర్ఓ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డిఆర్ఓ శ్రీదేవి ని కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం



**ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

స్వచ్ఛ ఆంధ్ర––స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యులు టీనా, మహిత, నరేంద్ర కృష్ణ, జ్ఞానసందీప్, మంజులాదేవి, సంధ్యాప్రియ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలోని ఉద్యానవనాన్ని శుభ్రపరిచి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టారు. పరిశుభ్రమైన వాతావరణం ప్రజారోగ్యానికి ఎంతో అవసరమని వైద్యులు పేర్కొంటూ, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఇమ్యూనైజేషన్ టీకాలు వేయడంతో పాటు, తల్లిదండ్రులకు టీకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ పుట్ట మహేసూను పరామర్శించిన గడ్డమడుగుల రవికుమార్



**ప్రజా భూమి ప్రతినిధి – జీలుగుమిల్లి**

ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ నానమ్మ స్వర్గస్తులు అయిన సందర్భంలో వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్ ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు నంబర్ వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. హైదరాబాదులో వారి స్వగృహమునందు కలవడం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచినారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి – ఏలూరు.జిల్లా**

చింతలపూడి–పోలవరం నియోజకవర్గంలోని టీ.నర్సాపురం మండలం కె.జగ్గవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేగుంట నాగేశ్వరరావు సోదరుడు లక్ష్మణరావు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం టీ.నర్సాపురం మండల పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణ తల్లి నాంచారమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఈయూడీఏ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, జిల్లా టీడీపీ కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, సీనియర్ నాయకులు శీలం శ్రీరామ్మూర్తి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పారేపల్లి రామారావు, టీ.నర్సాపురం మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందుబాటులో ఆక్సిజన్ సిలిండర్లు



**ప్రజా భూమి ప్రతినిధి – కామవరపుకోట**

కరోనా వ్యాప్తి చెందుతున్నదని వస్తున్న వార్తల నేపథ్యంలో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తిన వారికి సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉన్నట్లు ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు తెలిపారు. ఇబ్బందులు ఉన్న రోగుల కొరకు ఆక్సిజన్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటం జరుగుతుందని మధు తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితులలో కరోనా సోకిన వారి వద్దకు వెళ్లే వారికి పీపీఈ కిట్లు కూడా అందించడం జరుగుతుందన్నారు. కరోనా వ్యాధి ప్రాణాంతకం కాదని గుండె ధైర్యంతో ఉండటం ద్వారా కరోనా వ్యాధిని తరిమికొట్టవచ్చనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని కోరారు. కరోనా సోకిన వారు ప్రత్యేక గదులలో ఉండటం, భౌతిక దూరం పాటించటం, ఒంటరిగా ఉండటం ద్వారా వేరొకరికి ఈ వ్యాధి సంక్రమించకుండా నియంత్రించవచ్చనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఆక్సిజన్ సిలిండర్లు కావలసినవారు సహాయ పౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ మధు 9441043936, అధ్యక్ష, కార్యదర్శులు మున్నంగి శ్రీనివాస్ (కరివేపాకు) 98488 98712, నీజాపరపు దుర్గాప్రసాద్ 99590 41260 లను సంప్రదించవలసినదిగా కోరారు.

## కోవిడ్ నిర్ధారణ నేపథ్యంలో ఇంటింటి జ్వర సర్వే



**ప్రజాభూమి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామంలో ఒక వృద్ధ మహిళకు కోవిడ్ నిర్ధారణ అయిన నేపథ్యంలో శనివారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్ద కొఠాయి సెంటర్ నుంచి పొగడ చెట్ల మండపం వరకు ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, జ్వరం, దగ్గు, జలుబు, శ్వాస సంబంధిత లక్షణాలపై వివరాలు సేకరించారు. సర్వేలో ఆందోళన కలిగించే విధంగా జ్వర లక్షణాలు ఉన్నవారు ఎవరూ గుర్తించబడలేదని డాక్టర్ టీన తెలిపారు. ప్రజలు అనవసరంగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే జ్వరం, దగ్గు లేదా శ్వాస సంబంధిత లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులు తరచూ శుభ్రం చేసుకోవడం, అవసరమైన సందర్భాల్లో మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## గుండెపోటుతో ఆదివాసీ నేత రవ్వ బసవరాజు మృతి



**ప్రజాభూమి – బుట్టాయగూడెం**

ఆదివాసీ సంక్షేమ పరిషత్ సీనియర్ నాయకుడు రవ్వ బసవరాజు (52) గుండెపోటుతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా బసవరాజు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ, రాజమండ్రి, జీఎస్ఎల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. మండలంలోని రావిగూడెంలో బసవరాజు భౌతికకాయాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, తదితరులు సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసవరాజు మరణం వారి కుటుంబానికే కాకుండా, ఆదివాసీ సంక్షేమ పరిషత్‌కు, ఆదివాసీ సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. బసవరాజు అంత్యక్రియల్లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కొమరం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు, పోలవరం జిల్లా నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, పీత ప్రసాద్, తెల్లం లక్ష్మణ్ రావు, రవ్వ నాగు, మడకం వెంకన్న, తెల్లం శ్రీను, కుంజం గంగులు, పూసం శ్రీను, పోడియం కొవ్వాడయ్య, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు**

నిరుపేదల ఆరోగ్య సేవలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శనివారం భూదేవి పేటలో మేచినేని సంజయ్ స్వగృహం వద్ద లబ్ధిదారులకు కూటమి నాయకులు అందజేశారు. లబ్ధిదారులు ఐన బొడ్డు శివ సాయి, లాడే వెంకటేశ్వర్లు అనేవారికి మంజూరైన చెక్కులను టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్, జనసేన మండల కార్యదర్శి మేచినేని సంజయ్, బిజెపి మండల అధ్యక్షుడు వలే టి బాలకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పసుపులేటి లక్ష్మయ్య, కోటిపల్లి ముత్యాలు, లాయర్ గంగారావు, బొద్దుల శివరాం, వంశీ, భాను,అనిల్, పసుపులేటి చిన్ని, కుకునూరు సత్తిపండు తదితరులంతా ఉన్నారు.

## కేక్స్ హెవెన్ బేకరీ ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి – ఏలూరు**

నగరంలోని ఉండవల్లి అపార్ట్‌మెంట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేక్స్ హెవెన్ బేకరీను శనివారం ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక టిడిపి నాయకులు నాయుడు సోము హాజరై, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు, మెరుగైన సేవలు అందించే సంస్థలు నగర అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. యువ పారిశ్రామికవేత్తలు కొత్త వ్యాపారాలతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. బేకరీ యజమాని వెంకీ మాట్లాడుతూ, కేక్స్, బేకరీ ఉత్పత్తులతో పాటు అన్ని రకాల నాణ్యమైన ఆహార వస్తువులను ప్రజలకు సరసమైన ధరల్లో అందుబాటులో ఉంచి ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు. వినియోగదారుల విశ్వాసమే తమ విజయానికి మూలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిపోయిన శివప్రసాద్, స్థానికులు పాల్గొని నూతన బేకరీ ప్రారంభోత్సవాన్ని అభినందించారు.

## నీట్‌లో దొడగట్ట యువతి సత్తా జాతీయ స్థాయిలో మెరిసిన గొల్ల భవిత



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

కష్టపడి చదివితే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటగలరని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం దొడగట్ట గ్రామానికి చెందిన గొల్ల భవిత మరోసారి నిరూపించింది. నీట్ (రీ-నీట్)--2026 పరీక్షలో 591 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ 13,058, ఓబీసీ ర్యాంక్ 6,008ను కైవసం చేసుకుని కుటుంబ సభ్యులతో పాటు జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. భవిత తన ఇంటర్మీడియట్ విద్యను విజయవాడలోని గోశాల జూనియర్ కళాశాలలో పూర్తి చేసింది. ఆమె తల్లి దొడగట్ట గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తగా, తండ్రి వాటర్‌షెడ్ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. విద్యకు ప్రాధాన్యతనిచ్చే కుటుంబంలో పెరిగిన భవిత సోదరి గొల్ల సాహితి ప్రస్తుతం ఐఐటీ రూర్కీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఉన్నత విద్యను అభ్యసిస్తోంది. ఈ సందర్భంగా భవిత మాట్లాడుతూ, "తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, నిరంతర కృషి, ఆత్మవిశ్వాసమే ఈ విజయానికి కారణం" అని అన్నారు. భవిష్యత్తులో ప్రతిష్ఠాత్మక వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి పేద ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. భవిత సాధించిన విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు భవిత విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

## ఉండవల్లి సీఎం కార్యాలయంలో రాజ్యసభ, లోక్ సభ సభ్యులకు దిశనిర్దేశం చేస్తున్న: చంద్రబాబు



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి, టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కలిసి పాల్గొన్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో సమర్థవంతంగా ప్రస్తావించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్లమెంట్ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.

## ఎట్టకేలకు న్యాయస్థానం భవన సముదాయం కూల్చివేత పనులు ప్రారంభం

### -ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన ఏడిజె



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న న్యాయస్థానం భవన సముదాయం కూల్చివేత పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. శనివారం స్థానిక అదనపు జిల్లా జడ్జి వి. వెంకటేశ్వరరావు ప్రత్యేకఖ పూజలు నిర్వహించి భవన కూల్చివేత పనులు ప్రారంభించారు. గతంలో సంబంధిత భవన సముదాయంలో జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం నిర్వహిస్తుండగా భవన సముదాయం పూర్తిగాఖ శిథిలావస్థకు చేరుకోవడంతో ఉన్నత న్యాయస్థానం ఆ భవనాన్ని ఖాళీ చేయించగా ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా పశుసంవర్ధక శాఖ ఆధీనంలో ఉన్న భవన సముదాయనంలో న్యాయస్థానాల నిర్వహణ జరుగుతోంది. ఆయా బార్ అసోసియేషన్ నేతృత్వంలో పలుమార్లు శిథిలావస్థలో ఉన్న న్యాయస్థానం భవన సముదాయం కూల్చివేత విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో భవన సముదాయం కూల్చివేతకు ఉత్తర్వులు రావడంతో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, కృష్ణమూర్తి నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటి శిథిలావస్థకు చేరుకున్న భవన సముదాయ కూల్చివేత పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ అనంత గోపాలకృష్ణ, న్యాయవాదులు నాగరాజు రెడ్డి, నాగరాజు, శివశంకర్, శ్రీనివాస్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సంతోషి కుమారి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ఉపకారాగారాన్ని అదనపు జిల్లా జడ్జి వి. వెంకటేశ్వ రరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కారాగా రంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం రిమాండ్ ఖైదీలతో ఏఏ తప్పులు చేసి కారాగారాలకు వచ్చారు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. తప్పులు చేసి జైలుకు రావడం వల్ల కుటుంబ గౌరవ, మర్యాదలు దెబ్బతింటాయని న్యాయమూర్తి సూచించారు. సత్ప్రవర్తన తో మెలిగి కారాగారం నుండి మార్పు మొదలు కావాలన్నారు. అనంతరం ఉప కారాగారంలో సదుపాయాలు, భోజనం, వసతి తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వపరంగా ఉచిత న్యాయం సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంత గోపాలకృష్ణ, న్యాయవాది నవేర, లోక్ అదాలత్ సిబ్బంది నాయక్, రాజా, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

### -ఆరు చెక్ బౌన్స్ కేసులు పరిష్కారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

లోక్ అదాలత్ ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందని అదనపు జిల్లా జడ్జి వి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక జూనియర్ సివిల్ న్యాయస్థానం ఆవరణలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు చెక్ బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ దాలత నిర్వహించారు. ఈ సందర్భంగా కేసులు రాజీ పడిన కక్షిదారులకు జిల్లా జడ్జితో పాటు జూనియర్ సివిల్ న్యాయమూర్తులు నిఖిల్ రెడ్డి, లలిత లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలతో కలిసి అవార్డు ప్రతులను అందజేశారు. అనంతరం అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా ఉండడంతో పాటు మానసికంగా కూడా ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఇరువర్గాలు సామరస్యం పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ విషయంలో న్యాయవాదులు కక్షి దారులకు కేసులు పరిష్కరించుకోవడంలో సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలపై చెత్త పన్ను వేసి.. 85లక్షల టన్నులు చెత్త పెట్టిపోయారు

- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బల్క్ వ్యర్థాలపై అవగాహన
- ఆసుపత్రుల వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తే చర్యలు తప్పవు
- త్వరలోనే డంపింగ్ యార్డ్ లో వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, పార్కు ఏర్పాటు చేస్తాం
- 30ఏళ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలపై చెత్త పన్ను వేసి.. 85 లక్షల టన్నుల చెత్తను పెట్టి పోయారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వారం ప్రభుత్వ ఆదేశాల మేరకు బల్క్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, కళ్యాణమండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి.. చెత్త నిర్వహణకు సంబంధించి కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జస్వంత్ కుమార్, ఎంహెచ్ఓ రాజా రవీంద్ర, పొల్యూషన్ బోర్డు అధికారి శశికళతో పాటు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు. హోటళ్లు, అపార్ట్మెంట్లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాలు, షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్వాహకులు వ్యర్థ పదార్థాల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేరువేరుగా ఉంచాలన్నారు. తడి వ్యర్థాలను వీలైతే తమ ప్రాంగణంలోనే కంపోస్టింగ్ లేదా బయోగ్యాస్ ద్వారా శుద్ధి చేయాలని చెప్పారు. ఇలా చేయడం వలన మున్సిపాలిటీ పై భారం తగ్గి.. పర్యావరణ పరిరక్షణకు దోహదపడినట్లు అవుతుందన్నారు. పొడి వ్యర్థాలను మాత్రమే అందించాలని తడి, పొడి చెత్తను కలిపి మున్సిపల్ వాహనాలకు ఇస్తే అది పెద్ద భారంగా మారుతుందన్నారు. చెత్తను సక్రమంగా వేరు చేస్తే నగర పరిశుభ్రతకు ఎంతో ఉపయోగపడిన వారవుతారని సూచించారు. మరోవైపు ఆస్పత్రుల నిర్వాహకులు వ్యర్థాలను మున్సిపల్ వాహనాలకు అందిస్తున్నారని.. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఆసుపత్రిలో వ్యర్థాలను కొన్ని ప్రమాణాల ప్రకారం వేరు చేయాల్సి ఉంటుందని చెప్పారు. వీటి విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినిత్యం ఆసుపత్రులను తనిఖీ చేసి వారు చెత్తను ఏ విధంగా చేస్తున్నారన్నది పరిశీలించాలని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు గత ప్రభుత్వంలో ఎప్పుడు చెత్త నిర్వహణపై దృష్టి సారించలేదని.. కేవలం ప్రజలపై చెత్త పన్ను భారం వేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు చేశారు. 85 లక్షల టన్నులు చేత పెట్టిపోతే.. 2024 అక్టోబర్-2 తేదీ నుంచి ఈ చెత్తను క్లియర్ చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. ఇప్పటికే 70 లక్షల టన్నుల చేతను తీసివేశారన్నారు. అనంతపురం నగరంలోని డంపింగ్ యార్డులో కూడా మూడున్నర లక్షల చెత్త ఉంటే అందులో ఇప్పటికే రెండున్నర లక్షల టన్నుల చెత్త తీసి వేశామని.. మిగిలిన చెత్తను తొలగించి త్వరలోనే ఇక్కడ ఒక వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్లాంట్ ఒకటిన్నర ఎకరాల్లో ఉంటుందని... మిగిలిన మొత్తం 10 ఎకరాల్లో ఒక పార్కును కూడా నిర్మించబోతున్నట్లు చెప్పారు. ఇందుకోసం త్వరలోనే టెండర్లు పిలుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. గత వైసిపి పాలకవర్గం పోయినప్పటి నుంచి జిల్లా కలెక్టర్, కమిషనర్ అనునిత్యం నగరంలో పరిశుభ్రత కోసం, ప్రజా సమస్యల మీద దృష్టి సారించాలన్నారు. అందుకే ఈ నాలుగైదు నెలల్లో పెద్ద ఎత్తున మార్పులు కనిపిస్తున్నాయన్నారు. వర్షాకాలం వస్తే కొన్ని కాలనీల్లో నీరు చేరుతోందని.. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల నుంచి ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు సహకరిస్తేనే అనంతపురం నగరం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. మరోవైపు కమిషనర్ జస్వంత్ కుమార్ మాట్లాడుతూ.. నగరంలో ప్లాస్టిక్ నిర్మూలన కోసం ఎప్పటికప్పుడు రైడ్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అయితే కొన్నిచోట్ల సిబ్బందితో దుకాణదారులు గొడవలు దిగుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో ఆక్రమణల విషయంలో కూడా కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, పెద్ద పెద్ద దుకాణాలు, అపార్మెంట్ల వారు రోడ్లమీదకు వచ్చి ఆక్రమణలు చేస్తే వాటిని తొలగించడంలో రాజీపడమన్నారు. సంబంధిత వ్యాపారులను నష్టపరచాలన్న ఉద్దేశ్యం మున్సిపల్ అధికారులకు కానీ, ప్రజా ప్రతినిధులకు కానీ ఉండదని జస్వంత్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజలంతా సహకరించినప్పుడే నగరం బాగుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, క్లస్టర్ ఇంచార్జ్ లు సాకే లక్ష్మీనరసింహ, పొట్లూరి కేశవ నాయుడు, టిడిపి నాయకుడు నారాయణస్వామి యాదవ్, అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యల్లనూరులో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"

- ప్లాస్టిక్ వాడకాన్ని వీలయినంతవరకు తగ్గించాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

- : ప్లాస్టిక్ నిర్మూలన ప్రభుత్వంతోపాటు ప్రతి పౌరుడి బాధ్యత.. : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ..






ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

యల్లనూరు మండల కేంద్రంలో శనివారం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు. ముందుగా యల్లనూరు పట్టణంలోని గ్రంథాలయం వద్ద ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం "వరదలు - సిద్ధంగా ఉన్న ఆంధ్ర" థీమ్ తో నిర్వహించారు. ఇందులో గ్రంథాలయం వద్ద మానవహారం నిర్వహించగా, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి.. పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో అరిఫ్ కు చెందిన దుకాణం వద్ద గ్రీన్ షాప్ ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడ ధరలను తెలుసుకున్నారు, ప్లాస్టిక్ గుజురి షాపునకు వేస్తున్నామని షాపు యజమాని తెలిపారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ గురించి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత మండల పరిషత్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని వీలయినంతవరకు తగ్గించాలని పిలుపునిచ్చారు. మనం తాగే నీరు, పీల్చే గాలి, తినే అన్నంలో నాణ్యత తగ్గిపోయిందని, అది నాణ్యతగా ఉండాలన్నారు. ఇళ్లను మనం బాగా శుభ్రం చేసుకుంటామని, ఇంటి బయట అపరిశుభ్రంగా ఉన్నా పట్టించుకోమని, అలా కాదని.. ఇళ్లతోపాటు ఇంటి బయట కూడా శుభ్రం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ తో పాటు పెస్టిసైడ్స్ తగ్గించాలని, మనం వాడే ప్లాస్టిక్ వల్ల వచ్చే పదేళ్లలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి క్యాన్సర్ వ్యాధి రావడానికి అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతిరోజు ప్లాస్టిక్ గురించి అవగాహన వస్తే తప్ప దాని వాడకం తగ్గించడానికి వీలుండదని, స్వయం సహాయక పొదుపు సంఘాలు, రైతులు, ప్రజలు ప్రతిరోజు ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడడం పరిష్కరించలేని సమస్య కాదని, దానిని అధిగమించవచ్చని, ప్రభుత్వంతో పాటు, ప్రజలు కూడా కలిసి ఇందుకోసం పనిచేయాలన్నారు. ప్రతి మండలంలో స్వచ్ఛ రథం ఏర్పాటు చేశామని, దాని నుంచి చెత్త సేకరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఇక్కడ గ్రీన్ షాపును ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి ఇంట్లోని పిల్లలు వారి తల్లిదండ్రులకు ప్లాస్టిక్ ఉపయోగించరాదని తెలియజేయాలన్నారు. చెత్త తీసుకుని వెళ్లే సిబ్బందికి సంబంధించి ఏ రోజు ఎవరు ఎక్కడికి వెళ్తారు అనేదానిపై మైక్రో ప్లాన్ తయారు చేయడం జరిగిందని, చెత్తను సిబ్బందికి ఇచ్చేలా చూడాలని, ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేసినట్లయితే ప్లాస్టిక్ వాడకం తగ్గించవచ్చున్నారు. రైతులు వీలైనంతవరకు పిఎండిఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) మరియు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేసేలా చూడాలని, కొంత భూమిలో వీటిని మొదలుపెట్టడం ద్వారా రాబోయే కాలంలో మేలు జరుగుతుందన్నారు. పిఎండిఎస్, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నెల మూడవ శనివారం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ న్నారు. ప్లాస్టిక్‌ని అన్ని చోట్ల నిషేధించాలని, వేస్ట్ మేనేజ్మెంట్ పాటించాలని, మన ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో బాధ్యతతో రాష్ట్ర ప్రజలు బాగుండాలని అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, అందులో భాగంగా ప్రతినెలా ఒక థీమ్ ప్రకారం ఈ కార్యక్రమాన్ని చేపడుతుండగా, ఈనెల "వరదలు - సిద్ధంగా ఉన్న ఆంధ్ర" థీమ్ తో ఈ కార్యక్రమం చేపట్టామని, ఇళ్లను శుభ్రంగా పెట్టుకోవడంతో పాటు ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారుతున్నాయని, వాటికనుగుణంగా మనం కూడా మారాలని, పర్యావరణాన్ని మనం కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడు బాధ్యతగా ప్లాస్టిక్ వాడకం నిషేధించడంలో పాల్గొనాలని, ఇందులో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. చిన్నపిల్లల స్థాయి నుంచి ప్లాస్టిక్ వాడకూడదనే దానిపై అవగాహన కల్పించాలని, పిల్లలు ప్లాస్టిక్ బాటిల్స్ వాడరాదని, స్టీల్ బాటిల్స్ వాడాలన్నారు. యల్లనూరు మండలంలో ఒక గ్రీన్ షాప్ ను గుర్తించామని, అక్కడ ప్లాస్టిక్ ను అందజేస్తే దానికి బదులుగా కూరగాయలు, సోపులు, అవసరమైన వస్తువులు తీసుకునే అవకాశం ఉంటుందని, ఆ కార్యక్రమాన్ని ఈరోజు మొదలు పెట్టామన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ బయట వేయరాదని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త తరలించే సిబ్బందికి ఇవ్వాలని, దీనిపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మీ ఇల్లు ఎలా బాగుండాలో, అలాగే మీ పంచాయతీ బాగుండాలని, మండలం, నియోజకవర్గం బాగుండాలన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారి చేసే పనుల్లో పరిశుభ్రతను బాధ్యతగా చేపట్టాలన్నారు. తదనంతరం క్లాప్ మిత్రలకు ఒక నెల సరుకులు అందజేసి వారిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సన్మానించారు. అక్కడే స్టీల్ బాక్స్ కి పరిశీలించగా, చెత్త సెగ్రిగేషన్ పై నిర్వహించిన అవగాహనలో వారు పాల్గొన్నారు. ఆ తరువాత అక్కడే ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను కూలంకషంగా తెలుసుకుని, అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో విజయ లక్ష్మి, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డిడిఓ) శకుంతల, ఎంపిపి గంగాదేవి, ఎంపిటిసి ప్రభాకర్, తహసీల్దార్ సింధు, ఎంపీడీవో మనోహర్ బాబు, ఎంఈఓలు చంద్రశే ఖర్, పరమేశ్వర్, లైబ్రరియన్ జయరాములు, మండలస్థాయి అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి కాలువల ఆధునికీకరణను చేపట్టాలి

**హంద్రీనీవాకు ఆదినారాయణరెడ్డి పేరు పెట్టాలి- సామాజిక వేత్త, రాజకీయ విశ్లేషకులు పి లక్ష్మీనారాయణ**






ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని సామాజిక వేత్త, రాజకీయ విశ్లేషకులు వి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. త్వరితగతిన కాలువల ఆధునికీకరణ పనులు చేపట్టాలని, హంద్రీనీవా కాలువకు కామ్రేడ్ వి.కె. ఆదినారాయణరెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం అనంతపురం నగరంలోని వికె భవన్‌లో వి.కె.ఆదినారాయణరెడ్డి 29వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కరువు పరిస్థితులు, సాగునీటి ప్రాజెక్టుల ఆశ్యకత అంశం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ ముందుగా ఆదినారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నీళ్లు లేకుంటే జీవమే లేదన్నారు. కరువు జిల్లా అయిన అనంతలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధితో పాటు కాలువల ఆధునీకరణ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని అన్నారు. జిల్లాలో 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చునని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 1.50 లక్షల ఎకరాలకు కూడా సాగునీరు అందడం లేదన్నారు. తుంగభద్ర డ్యామ్, హంద్రీనీవా ద్వారా వస్తున్న నీటిని సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. జిల్లా నీటి వాటాను మరింత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. హంద్రీనీవా కాలువ 3 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉందని, దీన్ని 6 వేల నుంచి 8 వేల క్యూసెక్కుల సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆదినారాణ రెడ్డి జీవితం ఆదర్శనీయం సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ అన్నారు. నేటి కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ ఆదినారాయణరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ అన్నారు. వ్యవసాయం లాభసాటిగా మార్చాలని ఆయన ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేసిన ఆయన ఎన్నో ప్రణాళికలు రూపొందించారని అన్నారు. కృష్ణాజలాలను రాయలసీమకు తరలిస్తే కరువు నుంచి రైతులను కాపాడవచ్చునని, భూగర్భజలాలను పెపొందించవచ్చునని చెప్పిన మహానుభావుడు అయన అని కొనియాడారు. ఆయన ఆచరణ, త్యాగాలు, సేవలు నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. ఆయన అందరితో స్నేహశీలిగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే వారని అన్నారు. నాయకులను తయారు చేసే కర్మాగారం లాంటి మనిషి ఆదినారాయణరెడ్డి అని ప్రశంసించారు. మతతత్వ రాజకీయాలను తిప్పికొట్టాలి సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జాఫర్ అన్నారు. ఫ్యాక్షన్‌కు, భూస్వామ విధానాలను వ్యతిరేకించిన వ్యక్తి ఆయన అని సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జాఫర్ పేర్కొన్నారు. పిరికివానిగా వంద రోజులు బతకడం కన్నా... ధైర్యవంతునిగా ఒక రోజు బతికినా చాలనే సిద్ధాంతాలను నమ్మిన మహానుభావుడు ఆయన అని కొనియాడారు. నేడు కులం, మతం మధ్య బిజెపి నాయకులు, మతతత్వ పార్టీలు విభేదాలు సృష్టిస్తున్నాయని అన్నారు. వాటిని ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆదినారాయణరెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.కె. మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్ వి.కె.రంగారెడ్డి, సీనియర్ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, మానవతా రక్త దాతల సంస్థ కన్వీనరు అమర్‌నాథ్‌రెడ్డి, ఎస్టీయు రాష్ట్ర సీనియర్ నాయకులు అజయ్‌కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్యవర్గం సభ్యులు సంజీవప్ప, కేశవరెడ్డి, పి.రామకృష్ణ, నగర కార్యదర్శి శ్రీరాములు, నాయకులు గోపాల్, పద్మావతి, పి.నారాయణస్వామి, సూర్యనారాయణరెడ్డి, రమణయ్య, రమేష్, నాగరాజు, రామాంజినేయులు, చెన్నప్పయాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లింగమయ్య, వీరభద్రస్వామి, మల్లికార్జున, దుర్గ, ధనుంజయ, అనుసూయ, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మీ ఖాళీ స్థలం.. ఐటీ కంపెనీలకు చిరునామా కావచ్చు..!

**• పారిశ్రామికంగా దూసుకెళ్తున్న కడపకు మరో సువర్ణావకాశం • ఆదాయ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి**

**• జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపు**

ప్రజాభూమి ప్రతినిధి,కడప: రాష్ట్రంలో ఐటీ రంగాన్ని వేగంగా విస్తరించడంతో పాటు జిల్లాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐటీ మౌలిక వసతుల ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. "వైఎస్ఆర్ కడప జిల్లా శరవేగంగా పారిశ్రామికాభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పోర్టల్ జిల్లా ప్రజలకు మరింత ప్రయోజనకరంగా చక్కటి ఉపాధి, ఆదాయ రంగాల పైపు నడిపించే మార్గదర్శి మారనుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాను సమగ్ర పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక పార్కు అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతోందని, భారీ, మధ్యతరహా పరిశ్రమలతో పాటు వేలాది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. సిమెంట్ పరిశ్రమలకు కడప ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని, అదే సమయంలో సౌర విద్యుత్, వస్త్ర పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్, ఇంజినీరింగ్, ఖనిజ ఆధారిత పరిశ్రమలు వంటి అనేక రంగాల్లో కూడా పెట్టుబడులు పెరుగుతున్నాయి. వేలాది ఎకరాల్లో వివిధ పారిశ్రామిక ప్రాజెక్టులు అభివృద్ధి చెందుతుండటంతో జిల్లా పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా రూపుదిద్దుకుంటోంది. అదేవిధంగా రాష్ట్రానికే తలమానికంగా అభివృద్ధి చెందుతున్న కొప్పర్తి ఎలక్ట్రానిక్ తయారీ సముదాయం దశలవారీగా విస్తరిస్తూ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక రంగాల్లో కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో కొప్పర్తి కేంద్రంగా మరిన్ని జాతీయ, అంతర్జాతీయ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సంస్థలు జిల్లాకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇండస్ట్రీయల్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ ను అధిగమించి సరిపడా స్థలాలు, భవనాలు అవసరం అవుతుంది. మరోవైపు జిల్లాను అన్ని పెద్ద నగరాలకు అనుసంధానం చేసే జాతీయ రహదారులు విస్తరించాయి. పారిశ్రామిక అవసరాలకు అవసరమైన రవాణా వ్యవస్థ జిల్లాకు ఉంది. జాతీయ స్థాయి కనెక్టివిటీలో రైల్వే, విమానయాన సర్వీసులు జిల్లా ప్రజలకు చక్కటి అవకాశాలుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ మౌలిక వసతుల పోర్టల్ జిల్లా ప్రజలకు అరుదైన అవకాశంగా నిలువనుంది. పెద్ద పెద్ద భవనాల యజమానులే కాకుండా చిన్న వాణిజ్య భవనాలు, కార్యాలయ స్థలాలు, ఖాళీ అంతస్తులు, ఖాళీ భూములు కలిగిన వారంతా తమ ఆస్తులను ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఐటీ సంస్థలు, స్టార్టప్‌లు, గ్లోబల్ సామర్థ్య కేంద్రాలు (జీసీసీలు), ఇతర సాంకేతిక సంస్థలకు లీజుకు ఇవ్వడం లేదా విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పోర్టల్‌లో ఆస్తుల వివరాలను నమోదు చేస్తే అవి నేరుగా పెట్టుబడిదారుల దృష్టికి చేరుతాయని, నమోదు ప్రక్రియ పూర్తిగా ఉచితమని తెలిపారు. ఈ డిజిటల్ వేదిక ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై సమగ్ర సమాచారం పెట్టుబడిదారులకు చేరి కొత్త పరిశ్రమలు, ఐటీ సంస్థలు జిల్లాకు రావడానికి దోహదపడుతుందని" పేర్కొన్నారు. ఐటీ సంస్థల రాకతో స్థానిక యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, రవాణా, గృహవసతి, హోటళ్లు, వ్యాపార సేవలు, విద్య, ఇతర అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ వివరించారు. తద్వారా జిల్లా ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు కడపను రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక, ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యానికి ఈ పోర్టల్ దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందువల్ల చిన్న, పెద్ద వాణిజ్య భవనాలు, కార్యాలయ స్థలాలు లేదా ఖాళీ భూములు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఐటీ మౌలిక వసతుల పోర్టల్‌లో తమ ఆస్తుల వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కోసం జిల్లా ఐటీ మేనేజర్ (90108 21844) ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రభుత్వములు మారిన కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు మారవు

## ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో బ్రతుకు బండి లాగుతున్నారు





ప్రజాభూమి పోరుమామిళ్ల : ఎటువంటి బెనిఫిట్స్ ఆరోగ్య కార్డులు , ఎక్స్ట్రా కటింగ్లు,ట్రావెల్ అలావెన్స్, ట్రాన్స్ఫోర్ట్ అలావెన్స్ ,భోజనం బత్యం , లేకుండా పనిచేసున్నారు. ఉద్యోగ భద్రత లేకుండా అభద్రత భావంతో బ్రతుకులు. శ్రమ దోపిడీ చేస్తూ ఎక్కువ పని గంటలు పని చేయుచుకుంటూ "అందరి వేతనాలు పెరిగి మాకు ఎప్పుడు వేతనాలు పెరుగుతాయి" అని రోజు సమగ్ర శిక్ష ఉద్యోగులు యమ్. ఐ. ఎస్ కోఆర్డినేటర్స్, కంప్యూటర్ ఆపరేటర్ మరియు క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ అకౌంటెంట్ ఆపరేటర్, అటెండర్స్ ఎదురు చూస్తూ కండ్లు కాయలు కాస్తున్నాయి గడచిన దశాబ్ద కాలంలో ఇప్పటికి పెరగని జీతాలు. స్కూల్ ఎడ్యుకేషన్ వారదిగా సమగ్ర శిక్ష ఉద్యోగులు విద్యార్థుల బ్యాగ్స్, బూట్లు, బెల్టు పుస్తకాలు స్టూడెంట్ కిట్ మరియు తల్లికి వందనం వంటి అనేక కార్యక్రమములు ప్రభుత్వం ప్రజలకి అందిస్తున్న కీలక పాత్ర పోసిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సెలవు రోజులలో వేబట?స్ తెలికాన్ఫరెన్స్ మీటింగ్ లు పని ఒత్తిడి ప్రభుత్వం తీసుకొని వచ్చిన స్టూడెంట్ కిట్ పాఠశాలలకు చేర్చే పక్రియలో భాగంగా హమాలీలాగా సమగ్ర శిక్ష ఉద్యోగులను చూడడం ఎంత వరకు న్యాయం డీగ్రీ, ప్రొఫైసెనల్ కోర్స్ చేసిన వారు ఉన్నారు. ఇంత సులకనగా చూస్తున్నారు.కనీసం సెలవులు పొందే హక్కు కూడా లేకుండా వేతనం తో కూడిన సెలవులు లేవు ఆరోగ్యం బాగా లేక సెలవు పెడితే ఆ మాసం జీతం లేక కుటుంబం పచ్చులు ఉండవలసిన దీన స్థితి సమగ్ర శిక్ష ఉద్యోగం ప్రమాదంలో మరణించారు అని, కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగి భర్త చనిపోయాడు, ఇద్దరు పిల్లలు, వచ్చే జీతం పదిహేను వేలు, రేషన్ కార్డు, వితంతువు పెన్షన్ రెండు లేవు, అద్దె ఇంటిలో ఉంటుంది. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు లేవు పెరిగిన ఖర్చులు మనశాంతి ప్రశాంత లేని ఉద్యోగం కాంట్రాక్టు ఉద్యోగి 62 ఏళ్ళు రిటైర్ వయస్సు పెంచుతారని ఆశగా ఎదురుచేస్తూ, ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటైర్ అయ్యారు. ఇలాంటి పరిస్థితులు మార్పులు కోసం ఎదురుచూస్తున్నా నేపద్యంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి సర్కార్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలు, మున్సిపల్, పంచాయితీ, ఆర్టిసి మరియు విద్యుత్. అన్ని ప్రభుత్వ రంగసంస్థలు, యూనివర్సిటీలు, సమగ్ర శిక్షా, నేషనల్ హెల్త్, కెజిబివి, ఉపాధి హామీ అన్ని ప్రభుత్వపథకాలు, ప్రభుత్వ సొసైటీలు, టిటిడి తదితర ధార్మికసంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు, మినిమం టైంస్కేల్ అమలు కోసం కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. చిరుద్యోగులను అభద్రతా భావంలోకి నెట్టేస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేకుండా పని చేయించుకుంటున్న ఈ విధానాలు మార్పు కోసం ఇంకెన్నేళ్లు? ఎదురు చూడాలని మదన పడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్న సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవించకుండా, ఉద్యోగుల మధ్య వేతన అసమానతలను పెంచే విధంగా ఎవ్యాహరిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ ఆఫ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యాక్ట్, 2023 (చట్టం 30/2023) అమలులో ఉంది. ఈ ఏడాది కాలంలో ఎలాంటి ముందడుగు పడలేదు. ఈ రెగ్యులర్ పక్రియ ను కొనసాగించాలి. ప్రస్తుత చట్టానికి సవరణ లు చేసి పదేళ్ళు సర్వీసు పూర్తీ చేసిన అందరిని రెగ్యులర్ చేయడానికి మార్పులు చేయాలి.

**రెగ్యులర్ పోస్ట్ నియామకాలు లో వెయిటేజీ ఇవ్వాలి.**

డిఎస్సి టీచర్స్ నియామకాలలో ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్, అధ్యాపకులకు వెయిటేజీ ఇవ్వాలని కూటమి సర్కార్ కి అనేక వినతులు చేసిన సానుకూల నిర్ణయం రాలేదు. తమిళనాడు, మధ్యప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలు ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగులకు వెయిటేజీ విధానాన్ని అమలు చేస్తున్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గెస్ట్ టీచర్స్ కు రెగ్యులర్ టీచర్ నియామకాలలో 40% వెయిటేజీ విధానాన్ని తీసుకువచ్చారు. తెలంగాణ, కర్ణాటక కాంట్రాక్ట్ ఉద్యోగులకు వయస్సు సడలింపు చేసి మరి, అనుభవ వెయిటేజీ ఇచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి విధానం ప్రస్తుతం అమలులో లేదు. తక్కువ జీతాలతో సంవత్సరాలుగా సేవలందిస్తున్న, వారి అనుభవాన్ని గౌరవిస్తూ ప్రభుత్వ నియామకాలలో ప్రత్యేక వెయిటేజ్ మార్కులు ఇవ్వడం సహజ న్యాయం. హర్యాన ప్రభుత్వం పధిరి కాంట్రాక్టు ఉద్యోగుల ఉపాది గ్యారంటి చట్టం తీసుకుని రావలసిన అవసరం ఉంది.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చినప్పటికీ ఈ ఏడాది కాలంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇటీవల ఎన్టీఆర్ భరోసా పెన్షన్, నూతన రేషన్ కార్డులు, తల్లికి వందనం పథకం అమలు చేసినప్పటికీ చిరుద్యోగులకు వర్తింప చేయలేదు. నిత్యవసర ధరలు, రవాణా ఖర్చులు, వైద్య ఖర్చులు, ఇంటి అద్దె విపరీతంగా పెరగడంతో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు సరిపోవడం లేదు. నెలవారీ ఖర్చుల కోసం అప్పులపాలవుతున్నారు. ఆరోగ్య భద్రత, పిల్లల విద్యా సహాయం, ఇంటి అద్దె భృతి, రేషన్ సబ్సిడీలు వంటి పథకాలను ప్రత్యేకంగా అమలు చేయాలి. రిటైర్మెంట్ ఏ62, గ్రాట్యూటీ తాజాగా కూటమి ప్రభుత్వం అంగన్వాడీ, ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలు చేస్తూ, రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచినా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం వర్తింపచేయకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోంది. అనేక సంవత్సరాలుగా తక్కువ జీతంతో పనిచేస్తూ, ఎలాంటి పదవీ విరమణ ప్రయోజనాలు లేకుండా, రిటైర్ అయ్యే సరికి కుటుంబానికి భారం అవుతున్న పరిస్థితి దురదృష్టకరం. వీరికి కూడా రెగ్యులర్ ఉద్యోగుల్లానే రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు, గ్రాట్యూటీ, పెన్షన్ పదకం లేదా ఉద్యోగ భద్రతకు దారిచూపే ప్రయోజనాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

**కనీస వేతన, ఉద్యోగ భద్రత లేకుండా పిల్లలను ఎలా పోషిస్తారు?**

ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు తక్కువ జీతాలతో కుటుంబాలను పోషించలేని స్థితిలో ఉన్నారు. పెళ్లి చేసుకోవడం కూడా చాలామందికి సాధ్యంకాని లక్ష్యంగా మారింది. ముఖ్యమంత్రి గారు "ఎక్కువమంది పిల్లలను కనండి" అంటున్నారు, కానీ ఉద్యోగ భద్రత లేకుండా, కనీస అవసరాలకు సరిపడే వేతనం లేకుండా పిల్లలను ఎలా పెంచగలరు? రెగ్యులర్ ఉద్యోగులకు ఉన్న ప్రసూతి సెలవులు, పితృత్వ సెలవులు, చైల్డ్ కేర్ లీవులు, ఆరోగ్య భీమా వంటి హక్కులు చిరుద్యోగులకు ఇవ్వడం లేదు. కొన్ని శాఖల్లో ఇప్పటికీ ప్రసూతి సెలవులు అమలవ్వడం లేదు. చివరకి వేతనం లేకుండా సెలవులు తీసుకుంటూ పెళ్లి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీస వేతనం, స్థిర ఉద్యోగ భద్రత, కుటుంబ సంక్షేమానికి అవసరమైన సెలవులు, సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేకుండా "పిల్లల్ని కనండి" అనే నినాదం కేవలం నీటి మీద గాలిలా మారుతుంది. వెంటనే ప్రభుత్వం ఈ వాస్తవాలను గుర్తించి, అంగీకార చర్యలు తీసుకోవాలి.

**ఐక్యత పోరాటంతో పరిష్కారం**

గత 25 సంవత్సరాలు నుండి ప్రభుత్వాలు మారుతున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన జీవనం లభించడం లేదు. పార్టీలు మారుతున్న వారు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ఒకటే. తక్కువ జీతాలు తోనే పనిచేయించుకొనే విధానన్నే కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే యమ్. టి.ఎస్. అమలు, రెగ్యులరైజేషన్, వెయిటేజీ, సంక్షేమ పథకాలు, మరియు రిటైర్మెంట్ ప్రయోజనాలను కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలి. నియామకాల భాధ్యత రాజ్యాంగం కల్పించిన సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కోసం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కలలు కల గా కాకుండా వారి కుటుంబాలు బాగు పడాలని కళ్లలో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారు.


## శ్రీ దుర్గమ్మను దర్శించుకున్న శ్రీకాళహస్తి పీఠాధిపతి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని సాయినగర్ ఉన్న శ్రీ దుర్గమ్మ దేవస్థానాన్ని శ్రీకాళహస్తి శుకబ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతి పూజ్యశ్రీ విద్యాస్వరూపానంద స్వామీజీ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు విష్ణుశర్మ పీఠాధిపతి పూజ్యశ్రీ విద్యాస్వరూపానంద స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజ్యశ్రీ విద్యాస్వరూపానంద స్వామీజీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి ఆలయ అభివృద్ధి, భక్తుల సంక్షేమం కోసం ఆశీర్వచనాలు అందించారు. రానున్న రోజుల్లో ఈ ఆలయం మరింత అభివృద్ధి చెంది భక్తులకు ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే ఆలయంలో వివిధ హోమాలు, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి పూజ్యశ్రీ విద్యాస్వరూపానంద స్వామీజీని దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు పొందారు. అనంతరం పలువురు భక్తులు స్వామీజీని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గండి భూమానంద ఆశ్రమాధిపతి ప్రతిభానంద మాతాజీ, ఉత్తరాధికారి స్వామి అభినవ శంకరానంద స్వామీజీతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## తనూజ్ పుట్టినరోజు సందర్భంగా నిరాశ్రయులకు అన్నదానం



ప్రజాభూమి, సిద్ధవటం:

సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, కొత్త బోయినపల్లి గ్రామానికి చెందిన కొర్రపాటి ఉమా మహేశ్వర్--నాగమణి దంపతుల కుమారుడు తనూజ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కడప నగరంలోని నవజీవన్ నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులు, నిరాశ్రయులకు మధ్యాహ్నం, రాత్రి భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ రవిశంకర్ మాట్లాడుతూ, తనూజ్ రెడ్డి ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, సమాజ సేవ పట్ల ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన వివిధ హక్కులకు బహిరంగ వేలం

**- షాపు, తాత్కాలిక స్టాల్, భూమి కౌలు హక్కులు అత్యధిక బిడ్లకు దక్కింపు**

**- దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. సుభాష్**

ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన వివిధ హక్కుల బహిరంగ వేలం శనివారం ఉదయం స్థానిక పట్టణంలోని ఆ దేవస్థానం కార్యాలయం వద్ద నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ తెలిపారు. దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌లోని 19వ షాపును వేంపల్లికి చెందిన మడక రమేష్ నెలవారీ అద్దె రూ.30 వేల చొప్పున అత్యధిక బిడ్‌కు దక్కించుకున్నట్లు తెలిపారు. అలాగే, దేవస్థానంలో తాత్కాలిక స్టాల్ ఏర్పాటు చేసి పూజా సామగ్రి విక్రయించే హక్కును చక్రాయపేట మండలం, కొండవాండ్లపల్లి గ్రామానికి చెందిన కె. విజయ్ కుమార్ ఏడాది కాలానికి రూ.30,500 అత్యధిక బిడ్‌కు పొందినట్లు పేర్కొన్నారు. దేవస్థానానికి చెందిన అలిరెడ్డిపల్లి గ్రామంలోని 23 సెంట్ల భూమి వార్షిక కౌలు హక్కు రూ.3,200కు వేలంలో దక్కినట్లు వెల్లడించారు. బహిరంగ వేలాన్ని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కార్యాలయం సూపరింటెండెంట్ జి. రమణమ్మ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పీవీ. రమణ, పాలకమండలి సభ్యులు సునీల్ కుమార్, రామయ్య, జ్యోతి, రాజమ్మ, రమణమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు.



## పులివెందుల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శివతనూజ



ప్రజాభూమి,పులివెందుల

సమస్యల పరిష్కారానికిప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేస్తే ఏదైనా సాధించవచ్చు అని మున్సిపల్ కమిషనర్ శివ తనూజ అన్నారు.శనివారం పులివెందుల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె మున్సిపల్ కమిషనర్ గా బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష రాసి మెరిట్ ద్వారాఫస్ట్ ర్యాంక్ సాధించి మొట్టమొదటిసారిగా మున్సిపల్ కమిషనర్ గా పులివెందులకు రావడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.

## నీట్-2026లో ప్రతిభ చాటిన రైతు బిడ్డ తేజస్విని- ఆల్ ఇండియా ర్యాంక్ 10111



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం మంగ్లవారిపల్లె గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన విద్యార్థిని తేజస్విని నీట్--2026లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఆల్ ఇండియా ర్యాంక్ 10111 సాధించింది. బెంగళూరులోని నారాయణ విద్యాసంస్థల్లో శిక్షణ పొందిన ఆమె ఈ విజయంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లి సువర్ణ మాట్లాడుతూ, గత ఏడాది తన భర్త సుధాకర్ గుండెపోటుతో మృతి చెందారని, ప్రస్తుతం పొలం పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కుమార్తె చదువుకు ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించామని, ఆమె వైద్య విద్య పూర్తిచేసి ఉన్నత స్థాయికి చేరే వరకు తమ వంతు కృషి కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని తేజస్వినిని అభినందించారు.

## నీలకంఠేశ్వర ఆలయంలో 20 అడుగుల అభయ ఆంజనేయస్వామి విగ్రహ ఆవిష్కరణ



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని కనుమలోపల్లె గ్రామ సమీపంలోని కడప--చెన్నై జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీ ఉమాదేవి సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 20 అడుగుల శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని శనివారం వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ, ఆకు పూజ నిర్వహించగా, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ట్రస్ట్ అధినేత సోమా బాబు మాట్లాడుతూ, కడపకు చెందిన ఎన్నారై బాపనపల్లి మధుసూదన్ రూ.5 లక్షల వ్యయంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయించి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. మధుసూదన్ మాట్లాడుతూ, తన తండ్రి కీర్తిశేషులు శివయ్య జ్ఞాపకార్థం విగ్రహాన్ని ప్రతిష్ఠించామని, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కూడా సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చైతన్య శర్మ, బాపనపల్లి జ్యోతి, జశ్వితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వసతి గృహాల సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి- ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు



ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. శనివారం సిద్ధవటం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యతతో పాటు వసతి గృహంలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన ఆహారం, మెరుగైన వసతులు అందిస్తున్నట్లు తెలిపారు. రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్‌రాజు ఆదేశాల మేరకు హాస్టల్‌ను పరిశీలించగా టాయిలెట్లు, బాత్‌రూములు, వంటగది పరిశుభ్రంగా ఉన్నాయని, విద్యార్థులు కూడా సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు భవనాసి మునెయ్య, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మద్దిమాను గురప్పస్వామి గుడి హుండీ లెక్కింపు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం గురప్పాగారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మద్దిమను గురప్ప స్వామి దేవస్థానమునకు చెందిన హుండీలను శనివారం జరిగిన హుండీ లెక్కింపు కార్య క్రమం నకు శ్రీ యస్.జనార్దన్ ఇన్స్పెక్టర్ రాజంపేట, ఆలయ చైర్మన్,,సభ్యులు వారి అధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో జరిగినది హుండీ లెక్కింపు నకు గాను నగదు గా రూ..7,85,207/-..లు వచ్చినది ఈ మొత్తం 26.03.2026నుండి 18.07.2026వరకు అనగా దాదాపు ముడున్నర నెలలకు వచ్చినది ఈ కార్యక్రమం నకు చెన్నూర్ గ్రామ శ్రీనివాస గోవిందసేవ కార్థులు భక్తాదులు చైర్మన్ యన్.మల్లికార్జునరెడ్డి, సభ్యులు జి.గురుస్వామి, కే.గోపాలమ్మ, బి.బాలిరెడ్డి, డి.బాలశేఖర్, సి.దనరాజ్,,గ్రామస్తులు అర్చకులు వేణుమాధవ్ శర్మ ,

## ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గంగాధర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కొత్త ఎస్ఐగా టి. గంగాధర్ రెడ్డి శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.కడప వీఆర్ నుండి బదిలీపై వచ్చిన ఆయనకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే సిబ్బందితో సమావేశమై ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, చట్ట అమలుపై పలు సూచనలు చేశారు. పులివెందుల పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విధులు నిర్వహిస్తామని ఎస్ఐ గంగాధర్ రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 19 జూలై 2026

# ముస్లిం వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి - ఎండీ. అబ్దుల్ రహీమ్ పిలుపు

- "విభజించు పాలించు" కు వ్యతిరేకంగా పోరాడాలి ● సీపీఐ సీనియర్ నాయకులు సీవీఆర్. కుమార్
- చరిత్రకారుడు నశిర్ అహ్మద్ సేవలు చిరస్మరణీయం ● బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్
- ఉర్దూ స్కూల్స్ తరలకుండా చర్యలు చేపట్టిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు ● ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు జమాలుల్లా షేక్
- విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల స్టిక్కర్లు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, తెల్లదొరల బానిస సంకెళ్ళ నుండి విముక్తి కల్పించిన ముస్లిం వీరుల చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని మైనారిటీ నాయకులు, టీడీపీ పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి ఎండీ. అబ్దుల్ రహీమ్ అన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని చిల్లకూరు శేషమ్మ మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలోని ఉర్దూ బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులకు ముస్లిం స్వాతంత్ర సమరయోధుల స్టిక్కర్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇన్సాఫ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రహీమ్ భాయ్ మాట్లాడుతూ దేశంలో కొంతమంది మతోన్మాదులు ముస్లింలను టెర్రరిస్టులుగా చిత్రీకరించి సమాజంలో చులకన చేసే ప్రయత్నం చేశారన్నారు. గుంటూరుకు చెందిన ప్రముఖ చరిత్రకారులు నశిర్ అహ్మద్ చరిత్రకు అందని ఎంతోమంది ముస్లిం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను ఆధారాలతో సహా తెలుసుకుని చరితార్థులు 1, 2 అనే గ్రంథాలను రచించి సమాజానికి దేశం కోసం ప్రాణాలు అర్పించిన ముస్లిం యోధుల పరిచయం చేశారన్నారు. దేశ పౌరులందరూ స్వాతంత్ర సమరయోధుల త్యాగనిరతిని గుర్తుంచుకోవాలని పిలుపిచ్చారు. సీపీఐ సీనియర్ నాయకులు సీవీఆర్. కుమార్ మాట్లాడుతూ కేంద్ర పాలకులు తమ రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం విభజించు పాలించు బ్రిటిష్ సిద్ధాంతాలను అమలు చేస్తూ హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ఐక్యంగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఇన్సాఫ్ సమితి, మైనారిటీ నాయకుల సేవలను కొనియాడారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ నసీర్ అహ్మద్ సేవలు చిరస్మరణీయమన్నారు. ముస్లిం మైనారిటీ యువత క్రియాశీల రాజకీయాల్లో రావాలని సూచించారు. అంతకుముందు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ ఉర్దూ స్కూల్స్ ఇతర ప్రాంతానికి తరలి వెళ్లకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్న గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి సహకరించిన రహీమ్ భాయ్, పట్టణ మైనారిటీల సేవలను కొనియాడారు. ఉర్దూ స్కూల్స్ లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమవంతు కృషి చేస్తామన్నారు. చరిత్రకారులు నశిర్ అహ్మద్ ఆధ్వర్యంలో దాతల సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ముస్లిం స్వాతంత్ర సమరయోధుల స్టిక్కర్లను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే గూడూరు లో కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు కూడా ముస్లిం స్వాతంత్ర సమర యోధుల జీవిత విశేషాలను తెలుసుకోవాలని దీని ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ అవకాశం కల్పించిన ఉర్దూ స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్టిక్కర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసిస్టెంట్ ఆడిటింగ్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ కలాం, మైనారిటీ నాయకులు షఫీ మౌలానా, షేక్ ఇబ్రహీం, అబ్రార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, టీడీపీ మైనారిటీ నాయకులు ఎండీ. నాజర్, అల్లీ హుసేన్ భాయ్, బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి ఎస్దాని భాయ్, హిదాయతుల్లా, ఆర్ఎస్కే. సద్దాం హుస్సేన్, ఖాదర్ బాషా, ఉర్దూ టీచర్లు జమీర్, కలీం పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మదనంబెడు గ్రామంలో మేకలు చోరీ

### ముగ్గురిలో ఒక దొంగను పట్టి పోలీసులకు అప్పగింత




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబెడు గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు కొందరు మేకలను అపహరించుకుని వెళ్లారు. స్థానికుల కథనం మేరకు వివరాలు..గ్రామంలో నివసిస్తున్న బాలి.మునస్వామి ఇంటి వద్దకు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో రెండు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వచ్చారు.ఇంటి పెరటిలోకి దొంగలు ప్రవేశించి రెండు మేకలను అపహరించుకుని ద్విచక్ర వాహనాలపై బయలుదేరారు.ఈ నేపథ్యంలో పక్కింటి వారు దీన్ని గమనించి బయటికి రావడంతో అప్పటికే ఇద్దరు దొంగలు మేకతో ద్విచక్ర వాహనంలో అతి వేగంతో పరారు కాగా, దాని వెనుక మరొక దొంగ ఇంకో మేకతో పోతుండగా గ్రామస్తులు వెంబడించి మేకతో సహా దొంగను పట్టి స్థానిక పోలీసులుకు అప్పగించారు.కాగా ద్విచక్ర వాహనం బాధితుని ఇంటి వద్ద ఉంది.అయితే ఇటీవల దొంగలు కొందరు జీవాలను అవహరించుకొని వెళ్లడం అధికమయ్యాయి.దీనిపై విచారించి ఇటువంటిది పునరావృతం కాకుండా స్థానిక పోలీసు అధికారులు తగు చట్టపర తీసుకోవాలని కోరుతున్నారు.

## శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఘనంగా ధ్వజారోహణం, పాల్గొన్న చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలి రోజు నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమం కనుల పండువగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి



నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి , శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ , దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) బి.కె. వెంకటేశులు , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కోలా ఆనంద్. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్. మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాల కంటే ఈ ఏడాది మరింత మెరుగైన ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కాబట్టి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల దివ్య ఆశీస్సులు, కృపాకటాక్షాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డిని ఘనంగా సత్కరించిన పవన్ కుమార్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ ఉపాధ్యక్షుడిగా పాకాల మండలం మద్దినాయనపల్లికి చెందిన వెంగరాల హరిప్రసాద్ రెడ్డి నియమితులైన సందర్భంగా, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు, సి. రామాపురం గ్రామానికి చెందిన కె. పవన్ కుమార్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా గజమాల వేసి, దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. హరిప్రసాద్ రెడ్డికి లభించిన ఈ బాధ్యత పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని, ప్రజా సమస్యలను పార్టీ తరఫున మరింత సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లేల ఆయన సేవలు కొనసాగాలని పవన్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని హరిప్రసాద్ రెడ్డి నిలబెట్టుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, నిరంజన్ రెడ్డి,యశ్వంత్ రెడ్డి, వినోద్ ,గిరిధర్ రెడ్డి ,వెంకటేష్ రెడ్డి, అనిల్ ,ప్రవీణ్, ప్రభాకర్ మరియు కార్యకర్తలు, అభిమానులు హరిప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ ఉద్యోగస్తుల ద్వారానే నడపాలి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

ఆర్టీసీ పరిరక్షణ కొరకు రాష్ట్ర జేఏసీ చేపట్టిన దశలవారి పోరాటంలో భాగంగా విద్యుత్ బస్సుల నిర్వహణ, మూసివేసిన డిపోల పునరుద్ధరణ, వెంటనే ఐ ఆర్ ప్రకటించడం, పిఆర్సి కమిషన్ వేయడం ప్రయాణికుల రద్దీకి లితగ్గట్టు బస్సుల సంఖ్యను పెంచడం, కొత్తగా ఉద్యోగస్తులను తీసుకోవడం పై యాజమాన్యం, ప్రభుత్వం నుండి స్పష్టత లేకపోవడంతో జేఏసీ రెండోదశ ఉద్యమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు బొజ్జల సుధీర్ రెడ్డి ని కలసి ఉద్యమానికి మద్దతు కోరుతూ శ్రీకాళహస్తి డిపో ఆర్టీసీ జేఏసీ నాయకులు ఎంప్లాయిస్ యూనియన్లిరాష్ట్ర సహాయ కార్యదర్శి పి ఎస్ కుమార్ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మధు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జిపిఎస్ ఆచారి లింగమూర్తి , గ్యారేజ్ ప్రెసిడెంట్ మురళి మరియు ఎన్ఎంయు నాయకులు బి కే రెడ్డి, మునీర్, ముని రాజా, శ్రీనివాసులు, టీవీ లక్ష్మి మరియు పట్టాభి,సుబ్రహ్మణ్యం, ఉదయ్,బి జే లక్ష్మి,వాసు, రమేష్,రంగనాథం, నరసయ్య మరియు ఇతర నాయకులు పాల్గొని ఆర్టీసీలోని సమస్యలపై వివరించడం జరిగినదిలిశ్రీ



## మన శ్రీకాళహస్తి - మన బాధ్యత

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ ఉదయం శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ నందు జరిగిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో మన కూటమి ముఖ్య నాయకులు, అధికారులు, కార్యకర్తలతో కలిసి పాల్గొనడం జరిగింది.ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్ల పరిసరాలను "నీట్ అండ్ క్లీన్"గా ఉంచుకోవాలని కోరుతున్నాను.శ్రీకాళహస్తి కేవలం ఒక పట్టణమే కాదు, దేశంలోనే ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం. అందుకే మన నియోజకవర్గంలో పారిశుధ్యం ( శానిటేషన్ ) ఎంతో ముఖ్యం.మన పట్టణాన్ని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవడం మన అందరి బాధ్యత.ఈ కార్యక్రమంలో భాగంగా మన మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రత్యేకంగా అభినందించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.

## ఉత్సాహంగా నో బ్యాగ్ డే



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు మండలం లో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం సహకారం తో అంత్యాక్షరి పదాల రైలు బండిని తయారు చేసి ప్రదర్శించారు.అభినయ గేయాలు పాడారు.ఆటలు ఆడారు.రంగు రంగుల బొమ్మలు గీసారు.ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ ప్రతి శనివారం నో బ్యాగ్ డే వలన విద్యార్థులు సృజనాత్మక కృత్యాలతో ఉత్సాహంగా గడపడం వలన మానసిక, శారీరక అభివృద్ధి చెంది ఆరోగ్యం గా ఉంటారని అన్నారు.

## దర్గా నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డు కట్.. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, గూడూరు పట్టణంలోని దర్గా ప్రాంతం నాలుగు రోడ్ల కూడలి వద్ద రోడ్డు కట్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాల కారణంగా రోడ్డు పక్కన బురద నీరు నిల్వ ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు, ఈద్గా యూత్ అసోసియేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శనివారం (జూలై 18) ఓ ద్విచక్ర వాహనదారుడు తన భార్యతో కలిసి ఆ రహదారిపై



వెళ్తుండగా, రోడ్డు కట్ అయిన ప్రాంతాన్ని ఎక్కే ప్రయత్నంలో అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో దంపతులు పక్కనే నిల్వ ఉన్న బురద నీటిలో పడిపోయారు. అక్కడే ఉన్న స్థానిక ప్రజలు, ఈద్గా యూత్ అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పందించి వారిని పైకి లేపి, నీటితో శుభ్రం చేసి, సమీపంలోని ఓ దుకాణంలో కొంతసేపు విశ్రాంతి తీసుకునేలా సహాయం చేశారు. అనంతరం వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇలాంటి ఘటనలు ఇప్పటికే పలుమార్లు చోటుచేసుకున్నాయని, ఈ రహదారిపై ప్రయాణించే అనేక మంది వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు, ఈద్గా యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీ విజయ దుర్గ ఉపపీఠంలో శ్రీ వారాహి అమ్మవారి గుప్తా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారాహి అమ్మవారి జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని శివాలయం నుండి ఆలయ చైర్మన్ అరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో పసుపు కుంకుమ చీర గాజులు తదితర పూజా సామాగ్రి తో సారెను మంగళ వాయిద్యాలతో మహిళ భక్తులు ఉత్సవంగా శ్రీ విజయ దుర్గ ఉపపీఠం వరకు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు పీఠం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో శివాలయం పలక మండలి కమిటీ సభ్యులు పట్టణ ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు .

## గిరిజన కాలనీలో జనసేన పార్టీ నాయకుడు పేట చిరంజీవి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు శ్రీకాళహస్తి జనసేన పార్టీ నాయకులు మరియు డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు పేట చిరంజీవి జన్మదిన సందర్భంగా తొట్టంబేడు మండలం విరూపాక్షపురం గిరిజన కాలనీలోనీ ఒక కుటుంబంలో నలుగురు ఆడపిల్లలు మరియు ఒక మగ పిల్లవాడు ఉన్నటువంటి కుటుంబం కొంచెం పరిస్థితి సరిగా లేనందువలన అ కుటుంబానికి జనసేన నాయకుడి జన్మదిన సందర్భంగా రెండు నెలలకు సరిపడ నిత్యవసర సరుకులు జనసేన పార్టీ తరఫున ఇవ్వడం జరిగింది. లిఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా గురించి పట్టించుకునే వాళ్ళు ఎవరూ లేరు అని మేము ఎప్పుడు బాధపడే వాళ్ళము కానీ ఈరోజు జనసేన పార్టీ తరఫున మీరు మా గిరిజన కాలనీకి ముఖ్యంగా ఇంటికి వచ్చి మమ్మల్ని ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు, జనసేన వీర మహిళలు, నాయకులందరూ కూడా మీ పిల్లలకు మా భరోసా ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రమేష్ బాబు మనీ హరి లక్ష్మణ్, వీర మహిళలు కవితా రాణి శారద సుకన్య గాయత్రి పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు శ్రీకాళహస్తి సమీపంలోని తొట్టంబేడు పోలీసులు మట్కా కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తొట్టంబేడు ఇన్‌చార్జ్, బి.ఎన్. కండ్రిగ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, క్రైమ్ నంబర్ 43/2026 మట్కా కేసులో ఇప్పటికే ప్రధాన నిందితుడు పద్మనాభంను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో పరారీలో ఉన్న షేక్ అమానుల్లా అనే నిందితుడిని దొడ్డంపేట ఎస్ఐ బాలకృష్ణకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అతని నివాసం వద్ద అరెస్టు చేసినట్లు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా షేక్ అమానుల్లాపై శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో నాలుగు కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వాటిలో నాలుగు కేసులు పెండింగ్‌లో ఉండగా, అవి రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించినవిగా తేలినట్లు చెప్పారు. 2017 నుంచి ప్రధాన నిందితుడు పద్మనాభంతో పరిచయం ఏర్పడిన షేక్ అమానుల్లా, మట్కా బెట్టింగ్‌ల ద్వారా అధికంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ వ్యాపారంలోకి ప్రవేశించినట్లు విచారణలో వెల్లడైందని సీఐ తెలిపారు. ఈ మట్కా కేసులో ఇప్పటివరకు మొత్తం ఐదుగురు నిందితులను గుర్తించగా, ఇద్దరిని అరెస్టు చేసినట్లు, మిగిలిన ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు. వారిని కూడా త్వరలోనే అరెస్టు చేసి, కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి తీసుకువస్తామని పోలీసులు వెల్లడించారు.

## శ్రీ ధూమ్ర వారాహి దేవిగా శ్రీ వారాహి అమ్మవారు భక్తులను కటాక్షం



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం ప్రపంచంలోని అత్యంత మహిమాన్వితమైన ఏకైక శ్రీ పాతాళ శ్వేత వారాహీ మహాక్షేత్రమైన తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర ఉన్న శ్రీ శక్తిపీఠంలో నిర్వహించబడుతున్న శ్రీ వారాహీ నవరాత్రి మహోత్సవములలో నాల్గవ రోజున అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా మృత్యుదోష నిర్మూలన, శత్రు ఉచ్చాటనం, భూ/గృహ సమస్యా పరిష్కారం కొరకు విశేష ఫలదాయకమైన శ్రీ ధూమ్ర వారాహీ దేవి ప్రత్యేక



మంత్ర హోమం నిర్వహించబడినది. స్త్రీ మూర్తులకు సువాసిని పూజా, మధ్యాహ్నం అమ్మవారికి మహా హారతి సమర్పించబడగా, సాయంత్రం కళా నివేదన రూపంలో సంగీత, నాట్య, సాహిత్య సేవలు అమ్మవారికి అంకితం చేయబడినవి. రాత్రి వేళ పరమపూజ్య శ్రీ మాతాజీ వారి సమక్షంలో నవరాత్రి పూజ, దర్బారు సేవ జరుగగా, నడిచే దైవం జగద్గురువుల వారిచే మహా హారతి, అనంతరం అమ్మవారికి ఏకాంత సేవ నిర్వహించబడినవి. ఈ పుణ్యదినాన సుమారు 18,000 మందికి పైగా భక్తులు క్షేత్రాన్ని సందర్శించి అమ్మవారి దివ్య దర్శన భాగ్యాన్ని పొందారు. వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ సమృద్ధిగా జరిగినది, ఇది గురు-దైవానుగ్రహానికి, పీఠం సేవాతత్పరతకు నిదర్శనంగా నిలిచింది.

# పశుపోషకుల ఆవేదన -- అధికారుల నిర్లక్ష్యం,తక్షణమే మెడికల్ క్యాంపులు పెట్టాలి

## తపసి మురళీ రెడ్డి, జనసేన పార్టీ సీనియర్ నేత డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి
చంద్రగిరి మండలంలో గుండె తరుక్కుపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒక వైపు వింత రోగాలతో మూగజీవాలు గొర్రెలు, మేకలు విలవిలలాడుతూ కళ్ల ముందే ప్రాణాలు వదులుతుంటే... బాధ్యత గల ప్రభుత్వ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తొండవాడ, శానంబట్ల పరిసర ప్రాంతాల్లో వరుసగా గొర్రెలు, మేకలు మృత్యువాత పడుతున్నాయి. జీవాలే ప్రధాన జీవనాధారంగా, వాటిని నమ్ముకునే బతుకుతున్న ఎంతో మంది పేద పశుపోషకులు ఈ రోజు కన్నీరు మున్నీరవుతున్నారు. ఉన్నపళంగా కళ్లముందే మూగజీవాలు చనిపోతుంటే ఆ పేద కుటుం



బాలు ఆర్థికంగా పూర్తిగా కుదేలై పోయాయి. వారి ఆక్రందనలు ఈ అధికారుల చెవులకు వినబడటం లేదా?'' పశుసంవర్ధక శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ప్రభావిత పల్లెల్లో అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ సీనియర్ నేత తపసి మురళీ రెడ్డి డిమాండ్ చేశారు. అసలు ఆ మూగజీవాలకు సోకిన ఆ వింత వ్యాధి ఏంటో వెంటనే నిర్ధారించి, దానికి తగిన మందులు, టీకాలు అందించాలని, ఇంకా ఆరోగ్యంగా మిగిలి ఉన్న మూగజీవాలకైనా ఆ వ్యాధి సోకకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పేద ప్రజల పొట్ట కొడుతూ, మూగజీవాల ప్రాణాలతో చెలగాటమాడితే జనసేన చూస్తూ ఊరుకోదు. ఇప్పటికైనా అధికారులు నిద్ర మత్తు వదిలి తక్షణమే స్పందించాలి. లేని పక్షంలో మూగజీవాల పెంపకదారులను, బాధితులను వెంటబెట్టుకుని ఈ సమస్యను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి, మన ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకునేంత వరకు జనసేన పోరాటం ఆపదని ఆయన హెచ్చరించారు.

# గడివేడు పాఠశాలకు విద్యా సామాగ్రి వితరణ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
రోటరీ క్లబ్ గూడూరు వారిచే కీర్తిశేషులు కొణిదల ముని రామయ్య గారి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కొణిదల ముని భాస్కర్ మరియు పాస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొణిదల మునిగిరేష్ దాతృత్వంతో కడివేడు జిల్లా పరిషత్ హైస్కూల్ కు 30 వేల రూపాయల విలువచేసే స్టూడెంట్ స్టేషనరీ రాక్స్ మరియు స్కూల్ కి పోడియం అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు తిరుమూరు సురేష్ రెడ్డి మాట్లాడుతూ మా క్లబ్ ద్వారా ప్రతి సంవత్సరం జూలై 18 వ తారీఖున కొణిదల ముని రామయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మునిగిరీష్ మరియు ముని భాస్కర్ ల దాతృత్వంతో ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ వస్తున్నామని అందులో భాగంగా చిల్లకూరు మండలం కడివేడు జిల్లా పరిషత్ హై స్కూల్ కు స్టేషనరీ రాక్స్ మరియు పోడియం ను అందించడం జరిగిందని







అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్లబ్ సీనియర్ సభ్యులు బుసారెడ్డి దశరధరామిరెడ్డి మాట్లాడుతూ ముని భాస్కర్, మునిగిరీష్ లు వారి తండ్రిని స్మరించుకునే విధంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలను చేపట్టడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమ దాతలు కొణిదల ముని భాస్కర్ మరియు కొణిదల మునిగిరీష్ లు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పెద్ద మొత్తంతో కూడుకున్నవి కాకపోయినప్పటికీ మా తండ్రిని స్మరించుకునే విధంగా ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలని తమ అభిమతం అని అందులో భాగంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ స్టేషనరీ రాక్స్, పోడియం అందించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, అదేవిధంగా మా పాఠశాలకు ఒక ప్రింటర్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జాయింట్ సెక్రటరీ నిరంజన్ రెడ్డి, రోటరీ పాస్ట్ ప్రెసిడెంట్ లు .ఎస్వి నాగేంద్రప్రసాద్, పి హరి ప్రసాద్, బివి శ్రీధర్ రెడ్డి, టీవీ రవికుమార్, బి రాంప్రసాద్,తాళంకి వెంకట సురేష్ బాబు, జగదీష్ నాయుడు, పి.ప్రసాద్ నాయుడు, ఏ బలరామిరెడ్డి, స్థానిక నాయకులు ప్రసాద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా... బాధిత కుటుంబానికి భరోసాగా దండి నరేంద్ర

## శ్రీ కాళహస్తి వన్ టౌన్ సీఐ వెంకటేష్ తక్షణ స్పందన - ఆచూకీ కోసం వేగవంతమైన చర్యలు, కుటుంబానికి భరోసా

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్
నియోజకవర్గానికి చెందిన టాక్సీ డ్రైవర్ ఉమాయూన్ బాషా కనిపించకుండా పోయిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జనసేన కార్యకర్త సలీమ్ ద్వారా విషయం తెలుసుకున్న వెంటనే బాధిత కుటుంబాన్ని కలిశాను. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఉమాయూన్ బాషా శ్రీ కాళహస్తి కి చెందిన గిరి అనే వ్యక్తి అభ్యర్థన మేరకు కారును అప్పగించేందుకు ఒంగోలుకు వెళ్లారు. విధి పూర్తిచేసుకుని తన పారితోషికం తీసుకున్న అనంతరం, గురువారం, జూలై 17 సాయంత్రం 7:15 గంటలకు ఇంటికి ఫోన్ చేసి, శ్రీకాళహస్తికి తిరిగి రావడానికి బస్సు కోసం



ఎదురుచూస్తున్నానని తెలిపారు.అయితే ఆ తర్వాత ఆయనతో ఎలాంటి సంప్రదింపు జరగలేదు. జూలై 18 మధ్యాహ్నం 1:30 గంటలకు కుటుంబ సభ్యులు చివరిసారిగా ఫోన్ చేసినప్పటికీ స్పందన రాలేదు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ తెలియక పోవడంతో భార్య, కుమార్తె తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ముఖ్యంగా ఆయనకు బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలు ఉండటంతో కుటుంబ సభ్యుల ఆందోళన మరింత పెరిగింది. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, జనసేన పార్టీ తరఫున పూర్తి నైతిక మద్దతు అందిస్తామని హామీ ఇచ్చాను.ఈ విషయాన్ని వెంటనే వన్‌టౌన్ సీఐ వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన అత్యంత వేగంగా స్పందించి తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. అలాగే, ఉమాయూన్ బాషా గారి ఆచూకీ కోసం అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. వారి తక్షణ స్పందన, ప్రజల పట్ల ఉన్న బాధ్యతాయుతమైన వైఖరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. సీఐ సూచనల మేరకు అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయి. ఉమాయూన్ బాషా క్షేమంగా కుటుంబ సభ్యుల వద్దకు త్వరలోనే చేరాలని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నాము.

# సత్యవేడు నియోజకవర్గానికి మూల స్తంభం లాంటివారు ఆదిమూలం( సత్యవేడు ఎమ్మెల్యే)...:-కేవీబీపురం నాయకులు

## సత్యవేడు నియోజకవర్గానికి భవిష్యత్తు నాయకుడు కోనేటి సుమన్...:-కేవీబీపురం నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.
కేవీబీపురం మండలంలో ఎమ్మెల్యే ఆదిమూలం, మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, నియోజకవర్గంలోని బూత్ కమిటీల అధ్యక్షులు కోనేటి సుమన్ సుడిగాలి పర్యటన. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం మరియు ఆయన కుమారుడు కోనేటి సుమన్ ను ఘనంగా స్వాగతం పలికిన కేవీబి పురం నాయకులు కార్యకర్తలు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తరువాత కేవీబి పురం మండల కేంద్రం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు వేలాదిమందితో పాదయాత్ర చేసిన అనంతరం సభ ఏర్పాటు చేసిన స్థానిక నాయకులు... ఈ సందర్భంగా కోనేటి సుమన్ మాట్లాడుతూ... పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి.... ఈ మండలంలో నియోజకవర్గంలో ఊహించని స్థాయిలో జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులను టిడిపి ఖాతాలోకి వేసుకోవాలి..... ఇక్కడ వర్గాలు లేవు విభేదాలు లేవు ఒకే వర్గం చంద్రబాబు నాయుడు వర్గం మన కుటుంబం తెలుగుదేశం పార్టీ... మన విభేదాలు పాలనాపరమైన విషయాలలో ప్రతిపక్షం తోనే... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న, చేసిన, చెయ్యబోయే సంక్షేమభివృద్ధి కార్యక్రమాలే ప్రచార అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్దాం..... ఈ కార్యక్రమం పదవులు లేకపోయినా పదవులు రాకపోయినా ఈ స్థాయిలో నిర్వహించిన మండల



నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ఇక్కడికి తరలివచ్చిన ప్రజలకు పాదాభివందనం చేసుకుంటున్న..... నేను రైతు బిడ్డనే ఈ మండలం పూర్తిగా వ్యవసాయ ఆధారిత మండలం... రైతు సమస్యలను పరిష్కరించాలన్న మండలం అభివృద్ధి చెందాలన్న మెజార్టీ స్థానాలు రాబోయే ఎన్నికల్లో మనం కైవసం చేసుకోవడం ఎంతైనా ఉంది.... మండలంలోని, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల వెనక ఉండి నేను నా వంతు కృషి శక్తికి మించి చేస్తాను..... కస్ఠకాలంలో నాన్నకు మరియు ముఖ్యంగా నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం చేసుకుంటున్న నా ఈ జీవితం నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తున్న అని భావోద్వేగ ప్రసంగం చేయడంతో ఒక్కసారిగా ఊపందుకున్న నినాదాలు... ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు రామానుజుల నాయుడు మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీలోనే కొనసాగుతున్న పార్టీకై మా సాయిశక్తుల పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే ఉన్నాము ఊపిరి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీనే..... ముఖ్యమంత్రి తిరిగి చాలా కాలం తర్వాత ఆదేశించడంతో మండల మరియు నియోజకవర్గ కోసం ఎల్లవేళలా తపన పడి మన ఎమ్మెల్యే ఆదిమూలం కృషి చేస్తారని పూర్తి విశ్వాసం నాకు ఉందని అదేవిధంగా ఆయన తనయుడు సుమన్ తనకు కూడా బిడ్డలాంటి వాడని వీరిద్దరి సారథ్యంలో నియోజకవర్గ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని తద్వారా గౌరవ ముఖ్యమంత్రికి మరియు కూటమి ప్రభుత్వాని ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తారని తెలిపారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ.... కేవీబి పురం నాయకులు, కార్యకర్తలు ప్రజలు మండలంలో ఈ స్థాయిలో నన్ను స్వాగతం పలకడంతో కాస్త భావోద్వేగానికి గురయ్యానని నేను గెలిచినప్పుడు కూడా ఇంత ఆనందంగా లేదని చాలా కాలం తరువాత తెలుగు తమ్ముళ్ల సమక్షంలో తిరిగి కార్యక్రమం నిర్వహించడం మాటల్లో వర్ణించలేనని, ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకులు, మంత్రి నారా లోకేష్ చొరవతో తిరిగి మీ మధ్యకు రావడం సంతోషంగా ఉందని, మీరు నాపై చూపుతున్న ప్రేమాభిమానాలకు సరస్సు వంచి నమస్కరిస్తున్నానని అదేవిధంగా అదే స్థాయిలో మీ సేవకు అంకితం అవుతానని నియోజకవర్గ అభివృద్ధికి రాత్రింబగళు కష్టపడతానని, కష్టకాలంలో నా వెంటనే నడిచిన నాకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని స్థానిక ఎన్నికల్లో, జిల్లాలోని అత్యధిక స్థానాలు ఈ నియోజకవర్గంలో ఉండాలని తెలిపారు.... ఏది ఏమైనా భారీ సంఖ్యలో కార్యక్రమానికి విచ్చేసిన నాయకులను కార్యకర్తలను భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి చివరిలో ఎమ్మెల్యే చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టు కొనడం గమనార్హం.... తల్లి:- తమ్ముడు:- అయ్యా నేను మీ వాడిని మీలో ఒకడిని, సంతకు వచ్చినట్లు వచ్చి సామాన్లు అమ్ముకొని పోయే వాడిని కాదయ్యా.... నేను మీ వాడిని మీలో ఒకడిని.... సోదరులారా.... నీకు సేవ చేసే భాగ్యం నాకు దొరికింది... నేను మీ ఊర్లలో ట్రావెల్ మట్టి ఇసుక దోచుకొని వెళ్లేవాడిని కాదయ్యా... వనరుల దోపిడీ దారుడుని అంతకంటే కాదయ్యా.... నేను మీ సేవకుడిని... ఊపిరి ఉన్నంతవరకు సేవ చేస్తూనే ఉంటా..... ఈ నైజం నాకు నా పేదరికం నేర్పింది అయ్యా.....

# వైభవంగా శ్రీవారి తిరుచ్చి వాహనసేవ

ప్రజా భూమి ప్రతినిధి,వడమాలపేట,
తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైనఅప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్నవెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి తిరుచ్చి వాహనసేవ, ఊంజల్ సేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం వేకువజామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ నాంచారులతో ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని సర్వాభరణాలు, పూలమాలలతో ఊయలలో అలంకరించి వేదమంత్రాలు, భక్తుల గోవింద నామ స్మరణల నడుమ ఊంజల్ సేవ జరిపించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన శ్రీ పద్మావతీ ఆండాళ్ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని మేళతాళాలు, మంగళ వాయి ద్యాలు నడుమ మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు నారికేల, కర్పూర నీరాజనాలు సమర్పించారు. అనంతరం ఆలయానికి చేరుకొన్న స్వామివారికి మంగళహారతు లిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, ఆలయఅధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.



# స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి.
శనివారం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయము శ్రీకాళహస్తి నందు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ రెడ్డి వారి గురువారెడ్డి ఈ కార్యక్రమములో చైర్మన్ రెడ్డి





వారి గురువారెడ్డి సిబ్బంది రీడర్స్ విద్యార్థులతో కలిసి స్వయంగా పరిసరాలను శుభ్రం చేస్తూ అనంతరం చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. నాయకత్వంలో ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే ఈ యొక్క స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం తీసుకుని వచ్చి ప్రజలకు అవగాహన కల్పించి ముఖ్యమంత్రి వర్యులు ఈ కార్యక్రమంలో ఏదో ఒక నియోజకవర్గంలో మూడవ శనివారం పాల్గొంటూ ప్రజలకు స్ఫూర్తినిచ్చి ఈ కార్యక్రమం పై చైతన్యం తీసుకొస్తున్నారు అని తెలిపారు.అందులో భాగంగా ఈరోజు ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయము , శ్రీకాళహస్తి నందు గ్రంథాలయ పాఠకులు,విద్యార్థిని విద్యార్థులు, మరియు గ్రంథాలయ సిబ్బంది చే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమము నిర్వహిస్తూ అదేవిధంగా విద్యార్థులు కూడా ఈ సంకల్పాన్ని తీసుకుని తోటి వారికి కూడా తె యపరిచి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆనంద ఆరోగ్యము గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణానికి మీరంతా కూడా మార్గదర్శకులుగా ఉండాలి అని విజ్ఞప్తి చేశారు. గతంలో ముఖ్యమంత్రి మరియు నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి జన్మభూమి అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రజల్లో చేతనం తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించినటువంటి స్ఫూర్తిదాత చంద్రబాబు నాయుడు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు యన్ ఎస్ లావణ్య,ఎ హరికృష్ణ, పాఠకులు విద్యార్థులు పాల్గొనారు.

## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ రోజు నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్" కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లు మరియు జిల్లా సాయుధ దళం (ఏ ఆర్) కార్యాలయంలో ఘనంగా





నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సాయుధ దళం కార్యాలయంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ దేవదాస్ పర్యవేక్షణలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ క్యాంటీన్, పోలీస్ జిమ్, బెల్ ఆఫ్ ఆర్మ్స్, పోలీస్ అతిథి గృహం (గెస్ట్ హౌస్), పోలీస్ దేవాలయాల పరిసరాలను అధికారులు, సిబ్బంది కలిసి శుభ్రపరిచి పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. అనంతరం అధికారులు, సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి, పరిశుభ్రమైన కార్యాలయాలు, హరిత వాతావరణం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ మాట్లాడుతూ, "స్వచ్ఛత అనేది మన బాధ్యత మాత్రమే కాదు, అది మన సమాజానికి ఇచ్చే గొప్ప బహుమతి. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలి" అని పేర్కొన్నారు. అలాగే, మంచి పరిసరాలు మంచి ఆలోచనలకు దారితీస్తాయి. పరిశుభ్రత ప్రతి ఒక్కరి అలవాటుగా మారాలి అని సూచించారు. ప్రజల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత ఫలవంతంగా కొనసాగుతాయని తెలిపారు.

# శ్రీహరికోటకు చేరుకున్న మంత్రి నారా లోకేశ్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీహరికోట.
భారతదేశంలో ప్రైవేటుగా అభివృద్ధి చేసిన తొలి ఆర్బిటల్–క్లాస్ రాకెట్ 'విక్రమ్–1' ప్రయోగాన్ని వీక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ శనివారం శ్రీహరికోటకు చేరుకున్నారు. ఉదయం 11:30 గంటలకు షార్ నుంచి 'విక్రమ్–1' రాకెట్‌ను ప్రయోగించనున్నారు. శ్రీహరికోటకు



చేరుకున్న మంత్రి లోకేశ్‌కు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఘన స్వాగతం పలికారు.భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యానికి ఈ ప్రయోగం కీలక మైలురాయిగా నిలవనుందని భావిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా దేశీయ ప్రైవేట్ స్పేస్ పరిశ్రమకు కొత్త అవకాశాలు తెరుచుకునే అవకాశం ఉంది.

## ఆడి నెల మొదటి ఆదివారం సందర్భంగా నాగలాపురంలో ద్రౌపతి అమ్మవారికి పొంగళ్ళు

### -సాయంత్రం గ్రామోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి నాగలాపురం.
నాగలాపురం ధర్మరాజులు ఆలయంలో ఆడి నెల మొదటి ఆదివారం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం ద్రౌపతి అమ్మవారికి భక్తులు సంప్రదాయబద్ధంగా పొంగలి నైవేద్యం సమర్పించి, అనంతరం సాయంత్రం అమ్మవారిని గ్రామోత్సవంగా ఊరేగింపుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ద్రౌపతి అమ్మవారికి పొంగలి సమర్పించి, అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## విక్రమ్ - 1 రాకెట్ ప్రయోగం విజయవంతం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీహరికోట.
శ్రీహరికోట లోని మొదటి రాకెట్ ప్రయోగ వేదిక పై నుండి ఈ రోజు 12 గంటల 05 నిమిషాలకు జరిగిన స్కై రూట్ ప్రేవేటు సంస్థకు చెందిన విక్రమ్ - 1 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం తో మరో సారి ఇస్రో వర్గాలలో ఆనందం మిన్నంటింది, అలాగే ఈ ప్రయోగం లో కీలకంగా



పనిచేసిన స్కీరూట్ సంస్థ శాస్త్రవేత్తలలో ,సిబ్బందిలో కూడా ఆనందానికి అవధులు లేవు . ప్రేవేటు సంస్థకు చెందిన మొదటి రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం ఇస్రో చరిత్ర లో కొత్త అధ్యాయం కు శ్రీకారం చుట్టింది,

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 19 జూలై 2026

# శ్రీకాళహస్తిలో 9వ వార్డు ప్రజల నరకయాతన

## బార్ బాబులు దుకాణాలు యాజమాన్యం బైకుల పార్కింగ్ తో బందీ అయిన ఇరుకైన రోడ్డు

### నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. పన్నులు వసూలు చేయడంలో చురుగ్గా ఉండే మున్సిపల్ అధికారులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మాత్రం పూర్తిగా విఫలమవుతున్నారనడానికి 9వ వార్డులోని పరిస్థితే నిదర్శనం. పట్టణంలోని 9వ వార్డు, తెలుగుదేశం పార్టీ కార్యాలయం వెనుక వైపున ఉన్న గృహాలకు వెళ్లే ప్రధాన రహదారి అత్యంత ఇరుకుగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా రోడ్డు ఎక్కడా సరిగ్గా లేక, మట్టి రోడ్డుగా, గుంతలమయంగా మారింది.

బార్ తో మరింత ప్రమాదం:

అసలే ఇరుకుగా ఉన్న ఈ రహదారికి తోడు, ఆనుకొని ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ స్థానికులకు మరింత శాపంగా మారింది. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు మద్యం సేవించేందుకు వచ్చే మందుబాబులు తమ ద్విచక్ర వాహనాలను ఈ



ఇరుకైన వీధిలోనే అడ్డదిడ్డంగా పార్క్ చేసి వెళ్లిపోతున్నారు. దీంతో రెండు బైకులు కూడా పక్కపక్కనే వెళ్లలేని దుస్థితి నెలకొంది.

దుకాణాల యజమానుల నిర్లక్ష్యం:

అదే మార్గం గుండా వెళ్లే ఇరువైపులా ఉన్న దుకాణాల యజమానులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సందు ఇరుకుగా ఉండి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిసి కూడా, దుకాణాల యజమానులు తమ బైకులను మరియు వచ్చే కస్టమర్ల బైకులను రోడ్డుకు ఇరువైపులా నిలిపేస్తున్నారు. దీంతో ఆ దారి పూర్తిగా మూసుకుపోయి ప్రజలకు నడవడానికి కూడా దారి లేకుండా పోతోంది.

వందలాది మంది విద్యార్థులకు ఇక్కట్లు:

ఈ మార్గం విద్యార్థులకు ప్రధాన రహదారి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వందల సంఖ్యలో స్కూల్ పిల్లలు, కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు ఈ దారి గుండానే నడచి వెళ్తుంటారు. అడ్డదిడ్డంగా పార్క్ చేసిన బైకుల కారణంగా వారు పక్కకు తప్పుకోవాల్సి వస్తోంది. రద్దీ సమయంలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడి, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.

పట్టించుకోని అధికారులు:

ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా, ఎలాంటి ఫలితం లేదని వాపోతున్నారు. పన్నులు కట్టించుకోవడంలో ముందుండే అధికారులు, సౌకర్యాలు కల్పించడంలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల డిమాండ్:

ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఈ ప్రాంతాన్ని సందర్శించాలని కోరుతున్నారు. ఈ రోడ్డు మార్గాన్ని వెడల్పు చేయాలని, ఒకవేళ ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా అనధికారంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి ఉంటే వాటిని తక్షణమే తొలగించి, రోడ్డుకు అడ్డంకులు లేకుండా చూడాలని, బార్ ముందు అక్రమ పార్కింగ్ ను నిషేధించి, అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల ముందు బైకులు నిలపకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని 9వ వార్డు ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు తీరని హాని

### మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సైకిల్ ర్యాలీలో ఎస్సై సాయినాథ్ చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి సత్తి వేడు.



మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు తీరని హాని కలిగిస్తుందని తిరుపతి జిల్లా సత్యవేడు సబ్ ఇన్స్పెక్టర్ సాయినాథ్ చౌదరి చెప్పారు.జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు పుత్తూరు డిఎస్పి రవికుమార్ సూచనల మేరకు స్థానిక సీఐ మురళి నాయుడు పర్యవేక్షణలో గత కొంతకాలంగా మాదకద్రవ్యాల నిర్మూలన,రవాణా,వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టి గంజాయి వంటి మాదక ద్రవ్యాలను వినియోగించడం వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలను ఒకపక్క నిర్వహిస్తూ మరోపక్క గంజాయి వినియోగిస్తున్న వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచి చట్టపర చర్యలు తీసుకుంటున్నారు.ఇందులో భాగంగానే శనివారం ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులతో సత్యవేడు నుంచి విఆర్ కండ్రిగ గ్రామం వరకు నాలుగు కిలోమీటర్లు సైకిల్ ర్యాలీని నిర్వహించారు.ఈ క్రమంలో డ్రగ్స్ వద్దు బ్రదర్ అంటూ విద్యార్థుల నినాదాలు హోరెత్తించాయి. ఈ సందర్భంగా హైస్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎస్సై సాయినాథ్ చౌదరి సైకిల్ ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత సమాజం కోసం దీనిపై అవగాహన కార్యక్రమాలతో పాటు వీటిని నిర్మూలపై కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.పైగా మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలు అరికట్టడానికి పోలీసులు,నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ద్వారా నిరంతరం దాడులు కొనసాగిస్తున్నట్టు ఆయన వివరించారు. అయితే పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించి,వారిని సన్మార్గంలో నడిపించే బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉందన్నారు.ఎవరైనా డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడితే,వెంటనే పోలీసులకు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫిట్ ఇండియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాస్కర్,పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ్-1విజయవంతంపై శ్రీసిటీ ఎండీ హర్షం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీహరికోట.



దేశంలో ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన తొలి రాకెట్ విక్రమ్-1 శ్రీహరికోట నుంచి విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించడం చారిత్రాత్మక విజయమని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. దీనిపట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, స్కైరూట్ ఏరోస్పేస్ సీఈఓ పవన్ కుమార్ చందన నేతృత్వంలోని బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటడంతో పాటు, ఆవిష్కరణలు మరియు సహకారానికి నూతన అధ్యాయాన్ని ప్రారంభించిందని ఆయన అన్నారు. అంతరిక్ష రంగంలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తున్న ఇన్-స్పేస్ సంస్థ చైర్మన్ డాక్టర్ పవన్ కుమార్ గోయింకా నాయకత్వాన్ని డా. సన్నారెడ్డి ప్రశంసించారు. ఇస్రో చైర్మన్ డా. వి. నారాయణన్ అందించిన బలమైన పునాది ప్రైవేట్ సంస్థలకు స్ఫూర్తినిచ్చిందని, అలాగే షార్ డైరెక్టర్ ఎస్.ముత్తుచెళియన్ అందిస్తున్న సహకారం స్పేస్‌పోర్ట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. శ్రీహరికోట సమీపంలో ఏరోస్పేస్ మరియు అనుబంధ ఇంజినీరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తున్న శ్రీసిటీ, భారత అంతరిక్ష పరిశ్రమ విస్తరణకు తన వంతు సహకారం అందించడం గర్వకారణమని డా. సన్నారెడ్డి తెలిపారు. పరిశోధన, పారిశ్రామిక ఆవిష్కరణలు, ఆధునిక ఇంజినీరింగ్‌కు ఈ హబ్ దోహదపడుతూ, భవిష్యత్తులో మరిన్ని అంతరిక్ష విజయాలకు బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సత్యవేడు వెలుగు ఏపీఎం డాంగే యాదవ్ బదిలీ

### ఇన్చార్జి ఏపిఎంగా సిసి శివకుమార్ అదనపు బాధ్యతలు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు వెలుగు( గ్రామీణాభివృద్ధి సంస్థ) ఏపీఎంగా పనిచేస్తున్న డాంగే యాదవ్ బదిలీ అయ్యారు. అదే సమయంలో ఇక్కడ సీసీగా పని చేస్తున్న శివకుమార్ ఏపీఎంగా ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించారు.ఈ మేరకు జిల్లా అధికారులు శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీఎంగా పనిచేస్తున్న డాంగే యాదవ్ను ఎర్రవారి పాలెంకు బదిలీ చేయడం జరిగింది.కాగా ఏపిఎం డాంగే యాదవ్ బదిలీ కావడంతో స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రస్తుతం సీసీలుగా శివకుమార్,మంగయ్య,పుల్లయ్య,శీను పనిచేస్తున్నారు.అయితే ఏపీఎంగా పనిచేస్తున్న డాంగే యాదవ్ గత నాలుగైదు నెలలుగా బదిలీ కోసం ప్రయత్నాలు చేసినట్టు సమాచారం.ఈ నేపథ్యంలోనే జిల్లా అధికారులు ఆయనను బదిలీ చేసినట్టు తెలిసింది.పైగా రైల్వే కోడూరు నుంచి ఇటీవలే బదిలీపై ఇక్కడికి వచ్చిన శీను కూడా బదిలీ కోసం రైల్వే కోడూరు ప్రజాప్రతినిధుల ద్వారా ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్టు తెలిసింది.

# వైసీపీ సోషల్ మీడియా నేత గుణపాటి సుబ్రహ్మణ్యం ను పరామర్శించిన కిలివేటి

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని నాయు డుపేటలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్సీపీ సోషల్ మీడియా నియోజకవర్గ నాయకులు గుణ పాటి సుబ్రహ్మణ్యంను సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శని వారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మనోధైర్యాన్ని నింపారు. అనంతరం కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాల కోసం డిజిటల్ వేదికగా పోరాడే ప్రతి కార్యకర్త వైఎస్సార్సీపీకి నిజమైన వెన్నెముక లాంటి వారని కొనియాడారు. కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం నాయకత్వ బాధ్యతని, శ్రేణుల సంక్షేమానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పార్టీ నేతలు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, కటకం జయరాం తదితరులు పాల్గొన్నారు.



# " వాస్తవాలు పక్కనబెట్టి కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నమా?..

### సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై ఆగ్రహం

ప్రజా భూమి ప్రతినిధి నాగలాపురం.

నాగలాపురం బజార్ వీధిలోని గాంధీ విగ్రహం సమీపంలో ఉన్న తాగునీటి బోరుకు సంబంధించి ఇటీవల కొన్ని సామాజిక మాధ్యమాలు, వార్తా కథనాల్లో ప్రచారంలోకి వచ్చిన అంశాలపై పలువురు స్థానికులు, సోషల్ మీడియా వినియోగదారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.తాగునీటి బోరుకు ఎన్టీఆర్ బ్యానర్ అడ్డుగా ఉండి ప్రజలు నీరు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారనే ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని వారు అంటున్నారు.



బోరుకు వెళ్లేందుకు తగినంత దారి ఉందని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండానే నీటిని వినియోగిస్తున్నారని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్యానర్ కారణంగానే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రచారం చేయడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎటువంటి అధికారిక నిర్ధారణ లేకుండానే ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని వారు విమర్శిస్తున్నారు. ప్రజా సమస్యలను రాజకీయ కోణంలో చూపిస్తూ కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని, వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే వార్తలు ప్రచారం చేయాలని సోషల్ మీడియా వేదికగా పలువురు సూచిస్తున్నారు.అసత్య ప్రచారాల కంటే ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయడమే మీడియా, సామాజిక మాధ్యమాల బాధ్యత అని, నిరాధార ఆరోపణలతో రాజకీయ బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు విశ్వసించబోరని స్థానికులు పేర్కొంటున్నారు.

# తొలి ప్రయత్నంలోనే ఘన విజయం సాధించిన స్కైరూట్

### విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీహరికోట.

భారత అంతరిక్ష పరిశోధన రంగంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ.. దేశంలోనే తొలిసారిగా ఒక ప్రైవేట్ ఏరోస్పేస్ సంస్థ 'స్కైరూట్' రూపొందించిన 'విక్రమ్-1' రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి 'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ చరిత్రాత్మక ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన శాస్త్రవేత్తలకు, స్టార్టప్ బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతరిక్ష సాంకేతికత, సరికొత్త ఆవిష్కరణల్లో ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని అగ్రగామిగా నిలవడానికి ఈ ప్రయోగం ఒక చక్కటి నిదర్శనమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన దార్శనికతకు, ఆయన అందిస్తున్న ప్రోత్సాహానికి దక్కిన ప్రతిఫలమని అభిప్రాయపడ్డారు. స్పేస్ రీసెర్చ్ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించడం ద్వారా దేశంలో సరికొత్త స్టార్టప్‌ల అభివృద్ధికి, యువతలో వ్యవస్థాపక స్ఫూర్తిని రగిలించడానికి కొత్త అవకాశాలు వచ్చాయన్నారు. పట్టుదల, వినూత్న ఆలోచనలు ఉంటే ప్రైవేట్ రంగంలోనూ అద్భుతాలు సృష్టించవచ్చని ఈ ప్రయోగం నిరూపించిందని, ఇది ప్రతి యువ



భారతీయుడికి ఒక బలమైన సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేయడంలో ప్రైవేట్ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) పాత్రను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని అందిస్తూ యువతను ప్రోత్సహించడంలో ఇస్రో ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ అద్భుత రాకెట్‌ను తయారు చేసిన 'స్కైరూట్ ఏరోస్పేస్' బృందంతో పాటు ఇస్రో, ఇన్-స్పేస్ సంస్థల శాస్త్రవేత్తలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయగాథ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచి, అంతరిక్ష రంగంలో భారతదేశాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాయుడుపేటలో 'జగన్ 2.0' సూపర్ యాప్ ఆవిష్కరణ!

### -అణిచివేత పై డిజిటల్ పోరాటం..

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

సోషల్ మీడియాలో వైసీపీ గొంతు నొక్కేందుకే కూటమి సర్కార్ కుట్రలు.. ఈ యాప్‌తో ప్రజా సమస్యలపై నేరుగా వైఎస్ జగన్‌కు ఫిర్యాదు చేయవచ్చు: మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అణచివేతపై డిజిటల్ పోరాటానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమరశంఖం పూరించింది. ఇందులో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని వైఎస్సార్సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం 'జగన్ 2.0' సూపర్ యాప్ మరియు క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, పీఏసీఎస్ అధ్యక్షులు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**వార్తలను డిలీట్ చేయిస్తున్నారు.. అందుకే ఈ యాప్:**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి



నుండి అక్రమ మైనింగ్, దౌర్జన్యాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఆరోపించారు. ఈ ప్రజావ్యతిరేక పాలనను, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా తాము ప్రశ్నిస్తుంటే.. ప్రభుత్వం అధికార బలంతో ఆయా గ్రూపుల నుండి సమాచారాన్ని, పోస్టులను బలవంతంగా డిలీట్ చేయించే దుర్మార్గానికి ఒడిగడుతోందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే సమాచార నిరోధానికి చెక్ పెడుతూ, ఏ శక్తీ డిలీట్ చేయలేని విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ అత్యంత సురక్షితమైన 'జగన్ 2.0' సూపర్ యాప్‌ను రూపొందించారని స్పష్టం చేశారు.

కార్యకర్త నుండి జగన్ వరకు ఒకే వేదిక:

ఈ యాప్ ద్వారా గ్రామ స్థాయిలోని సామాన్య కార్యకర్త సైతం క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను, ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను నేరుగా అధినేత వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లవచ్చని సంజీవయ్య వివరించారు. ఆండ్రాయిడ్ మరియు ఆపిల్ వినియోగదారుల కోసం పోస్టర్లపై రెండు వేర్వేరు క్యూఆర్ కోడ్‌లను పొందుపరిచామని, వాటిని స్కాన్ చేయడం ద్వారా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకునే సమయంలో వచ్చే రెఫరల్ కోడ్‌ను భద్రపరుచుకోవాలని సూచించారు. పార్టీ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ప్రభుత్వ వైఫల్యాలపై డిజిటల్ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

**కూటమి సర్కార్‌పై ఘాటు విమర్శలు:**

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై కిలివేటి సంజీవయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఇసుక దోపిడీపై బేరీజు. ఇసుక అక్రమ తవ్వకాలపై తీవ్ర విమర్శలు వస్తుండటంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నాలుగు నెలల పాటు దోపిడీని ఆపాలని సీఎం చంద్రబాబు నాయుడు తన పార్టీ నేతలకు దండం పెట్టి బతిమిలాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

మాయమైన ఆరోగ్యశ్రీ.. నిలిచిన ఉచిత వైద్యం:

వైఎస్సార్సీపీ హయాంలో ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచితంగా అద్భుత వైద్య సేవలు అందిస్తే.. నేటి కూటమి ప్రభుత్వంలో కనీసం ఆసుపత్రుల్లో మందులు కూడా ఇవ్వకుండా బయట కొనుక్కోవాలంటూ చీటీలు రాసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంఆర్ఎఫ్ నిధులను కూడా ఆర్భాటాలకే వాడుకుంటున్నారని విమర్శించారు.

**పవన్ కళ్యాణ్ ఆత్మపరిశీలన చేసుకోవాలి:**

మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల నిధుల కేటాయింపుల్లో కేవలం తెలుగుదేశం పార్టీకే 80 నుంచి 85 శాతం ప్రాధాన్యత ఇస్తూ జనసేనకు 15 శాతం, బీజేపీకి 5 శాతం మాత్రమే ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ప్రశ్నిస్తానని ప్రగల్భాలు పలికిన పవన్ కళ్యాణ్.. ఇప్పుడు చంద్రబాబు గది నుంచి చెబితేనే బయటకు వచ్చే పరిస్థితికి దిగజారారని, తన స్థాయిని 15 శాతానికి తగ్గించుకున్నందుకు జనసేన నాయకులు ఆత్మఅవలోకనం చేసుకోవాలని హితవు పలికారు. రేపటి రోజున జనసేనకు ఆ 21 సీట్లు కూడా ఇచ్చే పరిస్థితి ఉండదని హెచ్చరిస్తూ, పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా నోరు విప్పి మాట్లాడాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి శ్రీహరికోట.



శ్రీహరికోట అంతరిక్ష కేంద్రా నుండి శనివారం ఉదయం 11:30 నిమిషాలకు "మిషన్ ఆగమన్"పేరుతో నింగికి ఎగరనున్న విక్రం రాకెట్ ప్రయోగానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీహరికోటకు రావడంతో....ముందుగా శనివారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులు పార్థసారథి శ్రీ సిటీ పాయింట్ హెలిప్యాడ్ వద్ద కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు...అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తిరుగు ప్రయాణంలో భాగంగా మధ్యాహ్నం ఒంటిగంటకు సూళ్లూరుపేట ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకోనున్నట్లు ఆలయ అధికారులకు సమాచారం అందడం జరిగింది... చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రసన్న లక్ష్మి మంత్రి నారా లోకేష్ దర్శనం కోసం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు..

# కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం




రామచంద్రాపురం మండలం కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రి ప్రాగణంలో పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించడం, గదులను, ఆరోగ్య పరికరాలను శుభ్రంచేయడం,పండ్ల చెట్లు నాటి,డాక్టర్ చంద్రప్రకాష్ ఆస్పత్రి సిబ్బంది, పరిసర ప్రాంతాల ప్రజలు,సెవెన్ హిల్స్ పార్క్ డి విద్యార్థులతో, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫసర్ డాక్టర్ రోజారమణి, డా. జావిద్, ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు,యుడిసి బాలాజీ, ల్యాబ్ టెక్నిషియన్ జగన్,పులిగుంట శేఖర్,బాలాజీ, సంజీవి నాయుడు, విజయులు నాయుడు, చెంగల్రాయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి -ఏసిఆర్ కన్ స్ట్రక్షన్స్ అండ్ ఇన్ఫ్రా అధినేత ఎ.చెన్నారెడ్డి

- ప్రభుత్వ విద్యారంగానికి చెన్నారెడ్డి సహకారం అభినందనీయం.
- ఎం.ఇ.ఓ ఎస్.మహమ్మద్ షఫీ, ఏఐఎఫ్ఇటిఓ జాతీయకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల : గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల యందు చదువు విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఏసిఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ ఇన్ఫ్రా అధినేత అంబవరం చెన్నారెడ్డి తెలిపారు. తనవంతుగా తాను చదివిన పాఠశాలకు పూర్వ విద్యార్థిగా తన వంతు ఏదో ఒకటి చేయాలనే సదుద్దేశంతో పాఠశాలలో చదువు పేద విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలనే తలంపుతో నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు చెన్నారెడ్డి తెలిపారు. విద్యార్థులు ఈ నగదు ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో వీరిలో ఎవరైనా అత్యుత్తమ ప్రతిభతో ఉన్నత చదువులకు వెళ్లాలనుకుంటే, అందు నిమిత్తం కూడా చేయూతనందిస్తామన్నారు. మండల కేంద్రంలోని నరసాపురం యందలి జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల యందు చదివి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ గా, ఒక కంపెనీకి అధినేతగా అత్యున్నత స్థానాలను అధిరోహించి కర్ణాటక రాష్ట్రంలో స్థిరపడిన మిద్దెల గ్రామ వాస్తవ్యులు అంబవరం చెన్నారెడ్డి ప్రతి సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభకనబరచి, అత్యధిక మార్కులతో మొదటి ఐదు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక లక్ష రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. మూడవ సంవత్సరం 2026 సంవత్సరం మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులతో మొదటి ఐదు స్థానాలలో నిలిచిన విద్యార్థులు బి.ప్రణతి, ఎన్. అప్సన, డి.నతీష్కుమార్,బి.బేబీ, ఎస్.మిస్బా లకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసే కార్యక్రమం శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.పోలిరెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ ఎస్. మహమ్మద్ షఫీ,ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్(ఏఐఎఫ్ఈటి ఓ) జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ పూర్వవిద్యార్థిగా పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థినీ, విద్యార్థులను నగదు బహుమతులతో ప్రోత్సహిస్తున్న ఏసిఆర్ కన్స్ట్రక్షన్స్ మరియు ఇన్ ఫ్రా అధినేత అంబవరం చెన్నారెడ్డి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోనే మారుమూల మండలమైన కాశినాయన మండల వాసిగా తను చదివిన పాఠశాల యందలి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న చెన్నారెడ్డి లాంటి దాతలు చాలా అరుదుగా ఉంటారన్నారు. అలాంటి వారిని పూర్తిగా తీసుకొని దాతలు ముందుకు రావాలన్నారు. విద్యార్థులు కూడా దాతలు చేసిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. తదనంతరం పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు దాతలు చెన్నారెడ్డి దంపతులను, దాత తల్లిదండ్రులు గురివిరెడ్డి దంపతులను శాలువా, పూలమాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.నారాయణరెడ్డి, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,దాత సోదరుడైన ఉపాధ్యాయుడు అంబవరం నారాయణరెడ్డి,స్టాఫ్ సెక్రటరీ బి.వెంకటసుబ్బారెడ్డి,ఎస్టీయు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయులు రవిశంకర్, రామకృష్ణారెడ్డి, రమణ, గురయ్య, రమేష్ మిద్దెల గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యూ ఆర్ కోడ్‌తో ప్రయాణికుల భద్రత -ఆటో డ్రైవర్లకు ఆదాయ భరోసా

- 196 మంది డ్రైవర్లకు డిజిటల్ గుర్తింపు కార్డులు
- నెల రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 10 వేల ఆటోలకు విస్తరణే లక్ష్యం
- జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్యూ ఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆటో రిక్షాల్లో ప్రయాణించే ప్రజలకు భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ గుర్తింపు, ప్రయాణికుల విశ్వాసం, అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. హిందూపురం పట్టణంలోని 13 ఆటో యూనియన్లకు చెందిన 196 మంది ఆటో డ్రైవర్లకు తొలివిడత కింద డిజిటల్ ఐడీ కార్డులు, క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను అందజేశారు. రానున్న నెల రోజుల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల ఆటోలకు ఈ సౌకర్యాన్ని విస్తరించనున్నట్లు వెల్లడించారు. హిందూపురంలోని ఎంజీఎం మైదానంలో శనివారం జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో డిజిటలైజేషన్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని డిజిటల్ ఐడీ కార్డులు, క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను పంపిణీ చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను భద్రత కలిగిన వెబ్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ పేరు, ఫోటో, ఆధార్ అనుసంధానిత వివరాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, యజమాని సమాచారం వంటి వివరాలను పరిశీలించిన తర్వాత ప్రత్యేకమైన డిజిటల్ ఐడీతో కూడిన క్యూ ఆర్ కోడ్ జారీ చేస్తున్నట్లు వివరించారు. ఈ వ్యవస్థ వల్ల నకిలీ డ్రైవర్లు, అనుమతి లేని వాహనాల సంచారాన్ని అరికట్టడంతో పాటు ఆటో సేవల్లో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఆటోలో ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్‌ను ప్రయాణికులు తమ మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేస్తే డ్రైవర్ వివరాలు, వాహన యజమాని సమాచారం, లైవ్ లొకేషన్‌ను కుటుంబ సభ్యులకు పంపించే సౌకర్యం, సమీప పోలీస్ స్టేషన్ వివరాలు, ఆన్‌లైన్ ఫిర్యాదు నమోదు, అత్యవసర కాల్, డ్రైవర్‌కు రేటింగ్ ఇవ్వడం, ఇతర భద్రతా సేవలు కలిపి మొత్తం ఎనిమిది సేవలు అందుబాటులోకి వస్తాయని ఎస్పీ వివరించారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి ఈ విధానం మరింత భద్రత, ధైర్యాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలోని 13 ఆటో యూనియన్లకు చెందిన తొలి విడతలో 196 మంది ఆటో డ్రైవర్లకు క్యూ ఆర్ కోడ్‌లు అందజేశామని ఎస్పీ తెలిపారు. మిగిలిన ఆటో డ్రైవర్లు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వివరాలను నమోదు చేసుకుంటే ప్రతి ఆటోకు డిజిటల్ గుర్తింపు కార్డు, క్యూ ఆర్ కోడ్ అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆటో యూనియన్లు, డ్రైవర్లు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. క్యూ ఆర్ కోడ్ ఉన్న ఆటోలను ప్రయాణికులు ఎక్కువగా నమ్ముతారని, భద్రతా పరంగా విశ్వాసం పెరగడం వల్ల అలాంటి ఆటోలకు డిమాండ్ కూడా పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. దీంతో ఆటో డ్రైవర్లకు ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన డిజిటల్ ఐడీ ఉండటం వల్ల అధికారిక గుర్తింపు లభించడంతో పాటు సమాజంలో ఆటో డ్రైవర్లకు మరింత గౌరవం దక్కుతుందని చెప్పారు. భవిష్యత్తులో ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు, డిజిటల్ సేవలు,



ఇతర ప్రయోజనాలు కూడా ఈ విధానం ద్వారా సులభంగా అందే అవకాశం ఉంటుందని వివరించారు. ఇప్పటికే కదిరిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించామని, ప్రస్తుతం ధర్మవరం ప్రాంతంలో 550 నుండి 600 ఆటోలకు క్యూ ఆర్ కోడ్ నమోదు ప్రక్రియ కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. రానున్న నెల రోజుల్లో శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల ఆటోలకు డిజిటల్ గుర్తింపు, క్యూ ఆర్ కోడ్ వ్యవస్థను అమలు చేయడమే లక్ష్యమని వెల్లడించారు. నిర్ణీత గడువులోగా నమోదు చేసుకోని వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాంకేతికతను ప్రజల భద్రతకు అనుసంధానం చేస్తూ శ్రీ సత్యసాయి జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ సురక్షిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లాలో



అమలు చేస్తున్న ఆటో క్యూ ఆర్ కోడ్ విధానానికి గుంటూరు జిల్లా ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ గుంటూరు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించిన సమయంలో ఆటోరిక్షాలకు క్యూ ఆర్ కోడ్ వ్యవస్థను విజయవంతంగా అమలు చేశారని తెలిపారు. ఆ ప్రాంతంలో ఈ విధానం ప్రయాణికుల భద్రతను పెంపొందించడంతో పాటు ఆటో డ్రైవర్లకు విశ్వసనీయతను తీసుకువచ్చి ఎంతో సద్వినియోగం అయిందని, అదే అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీ సత్యసాయి జిల్లాకు వచ్చిన అనంతరం జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా వ్యాప్తంగా ఆటో వాహనాలకు క్యూ ఆర్ కోడ్ వ్యవస్థను ప్రవేశపెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆటో డ్రైవర్లు, యూనియన్లు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, ఆటో డిజిటలైజేషన్ ద్వారా ప్రజలకు సురక్షితమైన, పారదర్శకమైన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణికుల్లో ఆటోలపై మరింత విశ్వాసం పెరుగుతుందని. జిల్లా పోలీసు శాఖ చేపట్టిన క్యూ ఆర్ కోడ్ కార్యక్రమానికి మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని, పట్టణంలోని ప్రతి ఆటో ఈ డిజిటల్ విధానంలో నమోదు అయ్యేలా ఆటో యూనియన్లు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి శ్రీనివాసులు, సీఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, జనార్దన్, కరీం, ఎస్సైలు, మున్సిపల్ అధికారులు, రవాణా శాఖ సిబ్బంది, 13 ఆటో యూనియన్ల ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక లావాదేవీలపై అవగాహన ఉండాలి

## - డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి

ప్రజాభూమి, వేంపల్లె

పొదుపు సంఘంలోని సభ్యులందరికీ జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మన డబ్బు మన లెక్కలు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డిఆర్డిఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి సూచించారు. శనివారం గ్రామ సమాఖ్య – 4 కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళా సభ్యురాలు ఆర్థిక లావాదేవీలపై సంపూర్ణ అవగాహన పెంచుకొని, జీవనోపాధిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని ద్వారా అధిక ఆధాయం పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మహిళలు వ్యాపార వేత్తలుగా తాయారై మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం వెంకటేశ్వర రావు, సీసీ లు రామలింగయ్య, అనిల్, బాబు, రెడ్డయ్య, సదాశివుడు, జయలక్ష్మీ, ప్రసాద్, సిబ్బంది వీరాంజనేయలు తదితరులు పాల్గొన్నారు.



ఇ–బైక్ షోరూం ప్రారంభం : స్రవంతి మహిళా సమాఖ్య సభ్యురాలు ప్రభావతి ఏర్పాటు చేసుకున్న ఇ–బైక్(ఏడిఎంస్) షోరూం ని డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార వేత్తలుగా తాయారై ఆదర్శంగా నిలవాలని కోరారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకట రమణ, ఏపిఎం వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా బల్క్ వేస్ట్ జనరేటర్స్ పై అవగాహన

ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బల్క్ వేస్ట్ జనరేటర్స్ పై మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు పట్టణంలోని హోటళ్లు, ఫంక్షన్ హాల్ బల్క్ వేస్ట్ ఉత్పత్తి చేసే సంస్థలను సందర్శించారు. ముందుగా స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఆయన సచివాలయ సెక్రటరీలు, డ్వాక్రా యానిమేటర్లు మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రోజుకు 100 కేజీలకు పైగా చెత్త ఉత్పత్తి చేసే నాలుగు సంస్థలను గుర్తించామని, హోటల్స్,ఫంక్షన్ హాల్ యజమానులు బల్క్ వేస్ట్ జనరేటర్స్ తప్పనిసరిగా తమ ఆవరణలోనే చెత్తను వేరు చేసి, కంపోస్ట్ చేసుకోవాలని,.ప్లాస్టిక్, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, డ్వాక్రా యానిమేటర్లు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలంలోని కె.బసవనపల్లిశజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర––స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.హెచ్. గంగప్ప హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు పర్యావరణం నో ప్లాస్టిక్, స్వర్ణాంధ్ర––స్వచ్ఛ ఆంధ్ర అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ఎస్ ఏ ఎస్ ఏ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాన్ని గంగప్ప పరిశీలించి వారి ప్రతిభను అభినందించారు. అనంతరం స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డ, పీడీసురేష్, ఉపాధ్యాయులు అరుణ, యోగా ఉపాధ్యాయులు కృష్ణ పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ తనూజను కలిసిన మాజీ చైర్మన్ వరప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తనూజను శనివారం ఆమె కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ కౌన్సిలర్, వైకాపా పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్–1 పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ సాధించి, పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. కమిషనర్ తనూజ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని తెలిపారు. పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్స్ అవార్డు ను అందుకోనున్న పుట్లూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ప్రజాభూమి, పుట్లూరు.

జిల్లా స్థాయిలో సైనింగ్ స్టార్స్ అవార్డును2026 కు గానూ పుట్లూరు మండలం తరపున స్థానిక ఆదర్శ పాఠశాల నుండి 5 మంది విద్యార్థులు ( కొమ్మా తనూజ, బండి రాం తేజ, వేలాయుధం మణికర్ణిక,తలారి ప్రణీత మరియు కొమ్ము శ్రీ లత) ఎంపిక అవడం హర్షణీయం అని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, కమిటీ చైర్మన్ నారాయణ స్వామి మరియు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 20 వ తేదిన, జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు కలెక్టర్ చేతుల మీదుగా ప్రతి ఒక్కరూ మెడల్, ప్రశంసా పత్రం మరియు 20,000 రూపాయల నగదు బహుమతి అందుకోనున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్రలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పారిశుద్ధ్య కార్యక్రమం

## - పరిశుభ్రతపై అవగాహన.. పట్టణంలో విద్యార్థుల ర్యాలీ

## - ప్రిన్సిపాల్. డా. కె. ఉషశ్రీ

ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర––స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ అధ్యక్షతన అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి పరిశుభ్రత ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉషశ్రీ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి వారానికి కనీసం ఒక గంట సమయాన్ని పరిశుభ్రత కార్యక్రమాలకు కేటాయించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు పట్టణ పురవీధుల్లో పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు డా. సతీష్, డా. హరిత, డా. హాజియ బేగం, రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రౌడీల రాజ్యంగా కూటమి పాలన

## -పురంలో జనసేన ఉనికే లేదు..

## -వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు రామాంజనేయులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్


రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రౌడీల రాజ్యంగా మారిందని, పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మానేంపల్లి రామాంజనేయులు ఆరోపించారు. శనివారం హిందూపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీకి రాష్ట్రంలోనూ, హిందూపురం నియోజకవర్గంలోనూ చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు లేదని, అలాంటి పార్టీ నేతలు వైఎస్సార్సీపీపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జనసేనకు నియోజకవర్గంలో సరైన నాయకత్వం కూడా లేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వారి బలాన్ని తేలుస్తారని పేర్కొన్నారు. ఇటీవల వైఎస్సార్సీపీ నేత తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై అధికార పార్టీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఖండిస్తున్నారన్నారు. అలాగే శ్రీకాంత్ అనే వ్యక్తిని పోలీసులు మూడు రోజుల పాటు అక్రమంగా నిర్బంధించి మానసికంగా, శారీరకంగా హింసించారని ఆరోపించారు. ఈ ఘటనపై బాధ్యులైన పోలీసు అధికారులపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఉనికి కోల్పోయిందని, నాయకత్వ లోపంతో ఆ పార్టీ నుంచి పలువురు వైఎస్సార్సీపీలో చేరుతున్నారని చెప్పారు. లేపాక్షి మండలంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలీసులు రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తే మరింత మెజారిటీతో తమ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. వాస్తవాలను అంగీకరించకుండా రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని జనసేన నేతలకు సూచించారు.



# రేణిగుంట మండలం వెదుళ్ళచెరువు గ్రామంలో మహాభారత మహోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం వెదుళ్ళచెరువు గ్రామంలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజు స్వామి వారి మహాభారత మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవాలు.. 27వ తేదీ వరకు మొత్తం 11 రోజుల పాటు నిరంతరాయంగా సాగనున్నాయి. ఈ 11 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. మహాభారత ఘట్టాలను వివరించే పౌరాణిక ప్రసంగాలు, హరికథలు, నాటక ప్రదర్శనలు భక్తులను అలరించనున్నాయి. ఈ ఉత్సవాలకు మండల నలుమూలల నుంచే కాకుండా పక్క మండలాల నుంచి కూడా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. 11 రోజుల పాటు జరిగే ఈ వేడుకలను భక్తులందరూ దర్శించి, స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు, కోరారు.






## జగన్ 2.0 సూపర్ యాప్ పోస్టర్ ను ఆవిష్కరించిన తన్నీరు నాగేశ్వరరావు

### వైయస్ఆర్సీపీ నాయకత్వాన్ని క్షేత్రస్థాయి కార్యకర్తలతో చెరువ చేసే జగన్ 2.0 సూపర్ డిజిటల్ యాప్

జగ్గయ్యపేట, ప్రజాభూమి

క్షేత్రస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు ప్రతి ఒక్కరిని ఒకే వేదిక పైకి తీసుకువచ్చే శక్తివంతమైన డిజిటల్ ప్లాట్ ఫామ్ గా జగన్ 2.0 సూపర్ యాప్ పనిచేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.జగ్గయ్యపేట పట్టణం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైఎస్ఆర్ సీపీ అధినేత పార్టీ శ్రేణులు కోసం రూపొందించిన యాప్ ను నాయకులతో కలిసి జగన్ 2.0" సూపర్ యాప్ పోస్టర్ను జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆవిష్కరించారు.వైఎస్సార్సీపీ కార్యకర్తలపై జరిగే దాడులు, వేధింపులు, అక్రమ కేసులు, ఇతర అరాచకాలకు సంబంధించిన వివరాలను ఈ యాప్లో నమోదు చేయడం ద్వారా పార్టీ నాయకత్వం వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే శక్తివంతమైన డిజిటల్ ప్లాట్ఫామ్లో జగన్ 2.0 సూపర్ యాప్ పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల గొంతుకను అణచివేసే ప్రయత్నాలను తిప్పికొట్టడంతో పాటు, సమాచార మార్పిడి, ప్రజా సమస్యలు, పోలీసు, రాజకీయ వేధింపులపై డిజిటల్ డైరీ ద్వారా నేరుగా ఫిర్యాదు చేసే అవకాశాన్ని ఈ యాప్ కల్పిస్తుందని తెలిపారు. నియోజకవర్గాలలో అన్ని మండలాలు, గ్రామాల పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, ప్రతి కార్యకర్త తప్పనిసరిగా జగన్ 2.0 సూపర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథంపై కీర్తి పతాకం!



- ఇబ్రహీంపట్నం మండలానికి ఉత్తమ స్వచ్ఛ రథంలో రాష్ట్ర స్థాయి గుర్తింపు
- స్వచ్ఛ రథం ఆపరేటర్ ఇ.కోటయ్యకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథాల ద్వారా రాష్ట్ర వ్యా ప్తంగా కోటి కిలోల పొడి వ్యర్థాల సేకరణ చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న సందర్భంగా 28 జిల్లాల నుంచి ఉత్తమంగా పనిచేసిన స్వచ్ఛ రథం ఆపరేటర్లను గుర్తించింది. ఈ సందర్భంగా ఎన్టీ ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన స్వచ్ఛ రథం ఆపరేటర్ ఇ. కోటయ్య రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన స్వచ్ఛ రథం ఆపరేటర్గా ఎంపికయ్యారు. ఆయనకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామా ల్లో ఇం టింటి నుంచి పొడి వ్యర్థాలను క్రమబద్ధంగా సేకరించడం, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణలో ఆపరే టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో స్వచ్ఛ రథాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నిబద్ధ తతో పనిచేస్తున్న అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి ఇబ్రహీంపట్నం మండల స్వచ్ఛ రథం ఆపరేటర్ కోటయ్య అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో ఈ గుర్తింపు సాధించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు మరింత సమర్థవంతంగా ఘన వ్యర్థాల నిర్వహణ చేపట్టి, స్వచ్ఛత పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## వినూత్న ఆలోచనలతో విజయవంతమైన వ్యాపారాలు

- ఆర్టీఐహెచ్లో స్టార్టప్లు, ఐపీఆర్పై విద్యార్థులకు అవగాహన
- యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆర్టీఐహెచ్ విస్తృత సహకారం
- ఆర్టీఐహెచ్ విజయవాడ సీఈవో డా. హరిబాబు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

యువతలోని వినూత్న ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా తీర్చిదిద్దేందుకు ఆర్టీఐహెచ్ అనేక కార్యక్రమాల ద్వారా విస్తృత సహకారం అందిస్తోందని ఆర్టీఐహెచ్ విజయవాడ సీఈవో డా. హరిబాబు అన్నారు. విజయవాడలోని ఎనికేపాడులో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) కార్యాలయంలో శనివారం స్టార్టప్లు, మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెస్టిన్ స్కూల్ ఆఫ్ బిజినెస్కు చెందిన 80 మంది బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కొత్త ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఉన్న అవకాశాలపై అవగాహన పెంపొందించుకున్నారు.

ఈ సందర్భంగా ఆర్టీఐహెచ్ విజయవాడ సీఈవో డా. హరిబాబు మాట్లాడుతూ స్టార్టప్ల స్థాపన నుంచి వ్యాపార విస్తరణ వరకు అవసరమైన మార్గదర్శకత్వంతో పాటు నిపుణుల సలహాలు వంటి సేవలను అందిస్తున్నామని వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐపీఆర్ అటార్నీ సుధీర్.. ట్రేడ్మార్క్, బ్రాండింగ్, జీఎస్టీ, మేధోసంపత్తి హక్కుల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఒక వినూత్న ఆలోచనను చట్టబద్ధంగా ఎలా రక్షించుకోవాలి, బ్రాండ్ విలువను ఎలా పెంచుకోవాలి, మేధో సంపత్తిని వ్యాపార విజయానికి ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలను ఉదాహరణలతో సహా వివరించారు. కార్యక్రమం అనంతరం సుమారు పది మంది విద్యార్థులు ఆర్టీఐహెచ్ స్పార్క్ కార్యక్రమంలో చేరేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. వీరికి ఆర్టీఐహెచ్ ద్వారా ప్రత్యేక మెంటారింగ్, హ్యాండ్హోల్డింగ్, స్టార్టప్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## యోగాంధ్రకు ఘన గౌరవం..

### విద్యార్థులు, అధ్యాపకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులకు ప్రశంసా పత్రాలు

### యోగంతో ఆరోగ్యం - భాగస్వామ్యంతో విజయం.. - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర-2026 రాష్ట్ర కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా, యోగాంధ్రలో విశేషంగా పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాల ప్రదానోత్సవ కార్యక్ర మాన్ని శనివారం జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. యువతకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా నుంచి 15,300 మంది విద్యార్థులు, యువత, యోగా సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు యోగాంధ్ర కార్యక్రమంలో ఉత్సా హంగా పాల్గొని జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశా లలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, ఫార్మసీ, ఆయుష్, నర్సింగ్ కళాశాలల విద్యా ర్థులు, అధ్యాపకులు, యోగా సంస్థలు, ఎన్జీఓల సమష్టి సహకారంతో ఈ విజయం సాధ్యమైందన్నారు.

యోగం శారీరక, మానసిక ఆరోగ్యానికి మూలా ధారమని, ప్రతి ఒక్కరూ యోగాన్ని నిత్యజీవితంలో భాగం గా చేసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. యోగాం ధ్ర విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిం చారు.

కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్డీవో వెన్నెల శ్రీను, యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. కొల్లేటి రమేష్, జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కోటేశ్వరరావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా మ్ అధికారులు, యోగా సంఘాల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిపురం తాగునీరు సురక్షితం..

- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- డయేరియా అనుమానిత కేసులపై నిరంతరం అప్రమత్తం
- ముందు జాగ్రత్తగా బబుల్స్తో నీటి సరఫరా
- అసత్య ప్రచారాలు, వదంతులను నమ్మవద్దు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

విజయవాడ అర్బన్ పరిధిలోని గిరిపురం ప్రాంతంలో తాగునీటి సరఫరాకు సంబంధించి వదంతులు నమ్మవద్దని.. ఇక్కడి తాగునీరు సురక్షితమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. వైద్య ఆరోగ్యం, నగరపాలక సంస్థ.. సమన్వయ శాఖల అధికారులతో కలిసి పరిస్థితిని అత్యంత ప్రా ధాన్యతతో పర్యవేక్షిస్తూ విస్తృత స్థాయిలో క్షేత్ర స్థాయి తనిఖీలు, తాగునీటి నాణ్యతను పర్యవేక్షి స్తున్నట్లు జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ తెలిపారు. గిరిపురం ప్రాంతంలో తాగునీటి సరఫరా సమ యంలో ఇళ్ల వద్దనే రెసిడ్యువల్ క్లోరిన్ పరీక్షలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 200కు పైగా నీటి నమూనాలను సేకరించి పరీక్షించామని.. అదేవిధంగా నైట్రైట్, అమ్మోనియా తదితర పారామీటర్లపై కూడా సమగ్రంగా పరిశీలనలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మరింత శాస్త్రీయ నిర్ధారణ కోసం నీటి నమూ నాలను గుంటూరులోని ఐపీఎం ప్రయోగశాలకు పంపించి రసాయన, బ్యాక్టీరియాలజికల్ పరీక్ష లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ ఇప్పటివరకు నిర్వహించిన ప్రాథమి క పరీక్షల్లో కార్పొరేషన్ సరఫరా చేస్తున్న తాగునీటిలో ఎలాంటి కలుషిత లక్షణాలు గుర్తించలేదని, రెసిడ్యువల్ క్లోరిన్ స్థాయిలు కూడా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు తేలిందని చెప్పారు. ప్రస్తుతం ప్రజలకు సరఫరా చేస్తున్న నీరుసురక్షితమైన తాగునీరేనని స్పష్టం చేశారు. అయితే ప్రజారోగ్య పరిరక్షణకు మరింత ప్రాధాన్ యమిస్తూ తాగునీటిని తప్పనిసరిగా మరిగించి, చల్లార్చిన అనంతరం మాత్రమే వినియోగించాలని ప్రజలకు సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా విజయవాడ నగరపాలక సంస్థ మినరల్ వాటర్ ప్లాంట్ లో ఉత్పత్తి చేస్తున్న మినరల్ వాటర్ బబుల్స్ను గిరిపురం ప్రాంతం లోని ప్రతి ఇంటికి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీటిని అందిం చేందుకు విజయవాడ నగరపాలక సంస్థ నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడు తోందని, ప్రజ లు ఎలాంటి అపోహలు లేదా అవాస్తవ ప్రచా రాలను నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్, వీఎంసీ స్పెషల్ ఆఫీసర్ జి.లక్ష్మీశ సూచించారు.

## మచిలీపట్నం సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో ఘనంగా ఆర్ట్ ఎక్స్పో-2026







### విద్యార్థుల సమగ్ర వికాసానికి కళలు ఎంతో అవసరం

### కరస్పాండెంట్ ఫాదర్ వినయ్

### ఆకట్టుకున్న విద్యార్థుల సృజనాత్మక కళాఖండాలు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించి, వారి అద్భుత ప్రతిభను వెలికితీసే లక్ష్యం తో మచిలీపట్నంలోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం 'ఆర్ట్ ఎక్స్పో-2026' కార్యక్రమాన్ని అత్యంత ఘనం గా నిర్వహించారు.ఈ ప్రదర్శనను పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ వినయ్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం విద్యా ర్థులు రూపొందించిన వివిధ రకాల కళాఖండాలను ఆయన ఆసక్తిగా పరిశీలించి, వారి నైపుణ్యాన్ని అభినందించారు.పుస్తక విద్యతో పాటు కళలూ ముఖ్యం..ఈ సందర్భంగా ఫాదర్ వినయ్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పుస్తక విద్య మాత్రమే సరిపోదని, కళలు, సృజనాత్మక ఆలోచనలు కూడా విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో తోడ్పడతాయని అన్నా రు. ఇలాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం వల్ల పిల్ల ల్లో దాగి ఉన్న నైపుణ్యాలు బయటకు రావడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని పేర్కొన్నారు.సందర్శకులను కట్టిపడేసిన ప్రదర్శనలు:అన్ని తరగతుల భాగస్వామ్యం: ఈ ఆర్ట్ ఎక్స్పోలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

కళాఖండాల వైవిధ్యం: విద్యార్థులు స్వహస్తాలతో రూపొందించిన పెయింటింగ్స్, డ్రాయింగ్స్, క్రాఫ్ట్ వస్తువులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సామాజిక స్పృహ: పర్యావరణ పరిరక్షణ, విజ్ఞానశాస్త్రం (సైన్స్), సామాజిక అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన ఆకృతులు ఆలోచింపజేశాయి.

అభినందనల జల్లు: విద్యార్థుల వినూత్న ఆలోచనలు, రంగుల సమ న్వయం చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సందర్శకులు ముగ్ధులయ్యారు.పాఠశాల నిర్వా హ కుల ప్రకటన:"ప్రతి సంవ త్సరం ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో కళాత్మక నైపుణ్యాలు పెంపొందడమే కాకుండా, వారి ఆలోచనా సామర్థ్యం, ఊహాశక్తి, సరికొత్త ఆవిష్కరణల దృక్పథం మరింత అభివృద్ధి చెందుతాయి."ఘనంగా ముగిసిన వేడుక..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లిస్సమ్మ, ఉపాధ్యాయులు ప్రిసిల్లా, పావని, నిర్మల, కళ్యాణి, పిఈటి రాజేష్ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి చక్కని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పిల్లల్లో స్ఫూర్తి నింపినందుకు తల్లిదండ్రులు పాఠశాల యాజమా న్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓ మంచి ఆలోచనతో ముందడుగు వేద్దాం..



- చిన్నచిన్న మంచి అలవాట్లు సమాజంలో పెద్ద మార్పునకు పునాదులు
- మన అందరి ఆరోగ్యం, ఆనందానికి సమష్టిగా కృషిచేద్దాం
- రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉందాం
- పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

స్వచ్ఛమైన ఆనందమయ ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంతో స్వర్ణాంధ్ర సాకారానికి ఓ మంచి ఆలోచనతో ముందడుగు వేయాలని.. సమాజంలో మార్పు మన నుంచే మొదలుకావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.నెలలో మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎనికేపాడులోని ఎస్ఆర్కే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బల్క్ వేస్ట్ జనరేటర్లు (బీడబ్ల్యూజీఎస్) థీమ్తో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన తర్వాత జిల్లా మహిళా, శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత మరచి పాలిథిన్ సంచిని వినియోగించి బయటపడేయడం వల్ల సమాజానికి ఎంత నష్టం కలుగుతుందో క్షుణ్నంగా వివరించారు. ప్రకృతి మనకు అమూల్యమైన వరమని, దాన్ని పరిరక్షించడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ ముఖ్యంగా సింగిల్-యూజ్ ప్లాస్టిక్కు దూరంగా ఉండాలని.. గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్నాయని, మానవ ఆరోగ్యంతో పాటు జీవ వైవిధ్యానికీ తీవ్ర ముప్పు కలిగిస్తున్నాయని తెలిపారు. ఇంటి నుంచే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేయడం, పరిశుభ్రతను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల బహుళ ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 ప్రకారం చెత్తను మూలంలోనే నిర్వహించి, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం నినాదంతో ముందుకెళ్తూ బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించడం, ప్రోత్సహించే విధానాలను వివరించారు. రోజుకు 100 కిలోలు లేదా అంతకంటే ఎక్కువ చెత్త ఉత్పత్తి చేయడం, 20 వేల చదరపు మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం కలిగి ఉండటం, రోజుకు 40 వేల లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ నీటిని వినియోగించడం. ఈ మూడింటిలో ఏదో ఒకటి వర్తించినా ఆ సంస్థను బల్క్ వేస్ట్ జనరేటర్గా పరిగణించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞతో పాటు ఇంటి వద్ద వ్యర్థాల నిర్వహణలో చురుగ్గా వ్యవహరిస్తున్న మహిళలకు జ్యూట్ బ్యాగులు, ప్రశంసా పత్రాలు అందించారు. అదేవిధంగా గ్రీన్ అంబాసిడర్లను సగౌరవంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కె.రమేష్.. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లు కొత్త అవకాశాలు, ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధికి ఎలా దోహదం చేస్తాయో వివరించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకమైందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వెంకటలక్ష్మి, డీఎల్పీవో రాఘవన్, ఎంపీడీవో పార్థసారథి, తహశీల్దార్ లలిత, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# పెద్దమట్టపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్‌లో నిలిచిన వర్షపు నీరు

## మట్టితో చదును చేసి సమస్యను పరిష్కరించిన గ్రామస్తులు, తల్లిదండ్రులు



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

పెద్దమట్టపల్లి మోడల్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీరు నిలిచిపోయింది. దీనివల్ల పాఠశాలకు వచ్చే చిన్నారి విద్యార్థులు లోపలికి వెళ్లడానికి, ఆడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యార్థులు పడుతున్న కష్టాలను గమనించిన పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు తక్షణమే స్పందించారు. అందరూ ఒకతాటిపైకి వచ్చి, శ్రమదానంతో ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తెప్పించి, పాఠశాల ఆవరణను పూర్తిగా చదును చేశారు. విద్యార్థుల ఇబ్బందులను తమ ఇబ్బందులుగా భావించి, అడిగిన వెంటనే స్పందించి ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తోలి సమస్యను పరిష్కరించిన గ్రామస్తులకు, తల్లిదండ్రులకు, పేరెంట్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు పాఠశాల హెచ్ ఎం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యం : మంత్రి కొలుసు పార్థసారథి

## అడవినెక్కలం పాఠశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించిన మంత్రి





ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

అడవినెక్కలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని విద్యార్థులు, గ్రామస్థులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని స్వయంగా శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పరిశుభ్రమైన పరిసరాలే ప్రజల ఆరోగ్యానికి, భావితరాల భవిష్యత్తుకు పునాది అని అన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని, చెత్తను తడి--పొడి వ్యర్థాలుగా వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పచ్చదనాన్ని పెంచడం వంటి చర్యలతోనే స్వర్ణాంధ్ర--2047 లక్ష్యం సాకారమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు భాగస్వాములైతేనే పరిశుభ్రమైన, సుస్థిరమైన, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించగలమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఎం ఆర్ వో పి ఎన్ వి ప్రసాద్, ఎంపీడీవో అబ్దుల్ సలాం, మండల స్థాయి అధికారులు, తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు మరియు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలి

## ఏలూరులో రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ నేతల విజ్ఞప్తి





ప్రజాభూమి – ఏలూరు

దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ శనివారం ఏలూరులోని పతేబాధలో బిషప్ కారుపాటి శాంతి సాగర్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత క్రిస్టియన్ రైట్స్ జేఏసీ నాయకుడు పెరికె వరప్రసాద్ మాట్లాడుతూ, దళిత క్రిస్టియన్లు సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన వర్గానికి చెందిన వారని పేర్కొన్నారు. వారికి ఎస్సీ హోదా కల్పించే అంశంపై జస్టిస్ బాలకృష్ణ కమిషన్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించాలని పిలుపునిచ్చారు. ఎన్నో ఏళ్లుగా ఈ డిమాండ్ సాధన కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిషప్ కారుపాటి శాంతి సాగర్, పాస్టర్ రమేష్, వెంకటరత్నం,కలపాల రవి, ధర్మ లింగేశ్వరరావు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైన మాంటిస్సోరి విద్యార్థి

ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ వరుసగా రెండో ఏడాది తాళ్లపూడి మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు సాధించారు. 2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 578 మార్కులు సాధించిన కత్తిరి సంజన షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు కరస్పాం డెంట్ వివి అనీష్ తెలిపారు. ఈనెల 20న ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డుతో సత్కరిస్తానట్లు కరస్పాండెంట్ అనీష్ తెలిపారు. ఈ అవార్డుకు ఎంపికైన సంజనకు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు స్కూల్ యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఆదివాసి హక్కుల రక్షణకై కదలిరండి

## జూలై 20న రంపచోడవరంలో 'ఆదివాసి మహా గర్జన'ను జయప్రదం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి – కూనవరం



మన భూమి మన ఉద్యోగం మన హక్కు! అనే నినాదంతో, ఆదివాసీల మనుగడను, హక్కులను కాపాడుకోవడానికి సమరశంఖం పూరించే సమయం ఆసన్నమైంది. షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని ఆదివాసీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూలై 20 (సోమవారం) నాడు రంపచోడవరంలో నిర్వహించ తలపెట్టిన ఆదివాసి మహా గర్జన సభను జయప్రదం చేయాలని ఆదివాసి అడ్వకేట్స్ మడివి రవితేజ, ధర్ముల లక్ష్మీనారాయణ ఉమ్మడిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు నేడు ప్రమాదంలో పడ్డాయని, మన అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి రాజకీయాలకు అతీతంగా ఏకమవ్వాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**జీవో నెం.3కి ప్రత్యామ్నాయ జీవోను వెంటనే జారీ చేయాలి**

షెడ్యూల్డ్ ఏరియా ఉపాధ్యాయ ఉద్యోగాల్లో స్థానిక ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలనీ, ఆదివాసి నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ జీవోను విడుదల చేయాలి.

**1/70 చట్టాన్ని పరిరక్షించాలి:** ఆదివాసీల భూములకు రక్షణ కవచం లాంటి 1/70 చట్టాన్ని కాపాడు కోవడానికి, సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలి. చట్టాన్ని నీరుగార్చే ఏ ప్రయత్నాన్నైనా ఆదివాసి సమాజం సహించదు. తరతరాలుగా అడవిని నమ్ముకుని, అడవిని ప్రాణంగా చూసుకుంటున్న ఆదివాసీలారా... ఆలోచించండి నేడు మన భూమి, మన పిల్లల ఉద్యోగాలు, మన కంటిపాప లాంటి చట్టాలు కళ్లెదుటే ప్రశ్నార్థకమవుతుంటే ఇంకా మౌనంగా ఉందామా? ఈ పోరాటం కేవలం ఒక రోజుది కాదు... మన రాబోయే తరాల భవిష్యత్తుది!

రాజకీయాలకు అతీతంగా కదలిరండి!

ఈ మహా గర్జన ఏ ఒక్క పార్టీకో, వర్గానికో సంబంధించినది కాదు. ఇది మన ఉనికి కోసం జరుగుతున్న ఆత్మగౌరవ పోరాటం. కావున, రంపచోడవరం పరిసర ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజానీకం, తల్లీదండ్రులు విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు యువత మరియు విద్యార్థి లోకం అందరూ తమ రాజకీయ జెండాలను పక్కనబెట్టి, ఆదివాసి అజెండాతో తరలిరావాలి. మన గొంతుక అమరావతి పాలకులకు వినిపించేలా, జూలై 20న రంపచోడవరం నడిబొడ్డున జరిగే 'ఆదివాసి మహా గర్జన' సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

ఇటీవల కన్నుమూసిన మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే, జనసేన నాయకులు టీవీ రామారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముద్రగడ పద్మనాభం మరణం కాపు సమాజానికి, రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా కళ్లూరి సుబ్రహ్మణ్యం, కాపు నాయకులు నామన చిన్న బూరయ్య, రాగు వీరాజు తదితరులు కూడా ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# తిరువూరు పరిసర ప్రాంతాలు నివాసయోగ్యంగా లేవు



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

వి.ఆర్‌పురం పోలవరం నిర్వాసితులను పునరావాసం కొరకు అధికారులు ఇటీవల కృష్ణాజిల్లా తిరువూరు పరిసర ప్రాంతాలకు నిర్వాసితులను తీసుకెళ్లి అక్కడ భూములను చూపించారు, అక్కడ భూభాగం నివాస గృహాలకు అనుకూలంగా లేవని అలాగే నీటి సౌకర్యం ఉపాధి అవకాశం లేనందున మాకు ఆ ప్రాంతంలో పునరావాసం వద్దని విఆర్ పురం నిర్వాసితులు శనివారం తెలిపారు. కృష్ణాజిల్లా కాకుండా మాకు తూర్పుగోదావరి జిల్లా గోకవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న కొత్తపల్లి గ్రామ రైతులు భూములు ఇవ్వటానికి అనుకూలంగా ఉన్నందున, మాకు ఆ ప్రాంతాన్ని చూపించి మాకు పునరావాసం కల్పించాల్సిందిగా అధికారులును నిర్వాసిత ప్రజలు కోరారు. అలా కాకుండా బలవంతంగా మమ్ములను కృష్ణాజిల్లా తిరువూరు ప్రాంతంలో పునరావాసం కల్పించడానికి ప్రయత్నం చేస్తే మేము వెళ్లడానికి సిద్ధంగా లేమని, అలా తరలించడానికి ప్రయత్నం చేస్తే మేము పోరాటానికి కూడా సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. ఇప్పటికే విఆర్ పురం గ్రామం నుండి సుమారు 300 మంది వన్ టైం సెటిల్మెంట్ పెట్టుకున్నారని, మిగతా 500 మంది నిర్వాసితులు గోకవరం ప్రాంతానికి వెళ్లడానికి వారి అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారని, కావున మాకు నివాసయోగ్యమైన తూర్పుగోదావరి జిల్లా గోకవరం ప్రాంతాల్లో పునరావాసం కల్పించి న్యాయం చేయాల్సిందిగా అధికారులను కోరుతున్నారు.

# నివాస గృహాల్లోకి వర్షపు నీరు సమస్యను పరిష్కరించని స్పెషల్ అధికారి

- బడా బాబులకు కొమ్ముకాస్తున్న అధికారులు
- హరిజన వాడలో ఇండ్ల వర్షపు నీరుకి




ప్రజా భూమి ప్రతినిధి – కూనవరం

మండలంలోని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు మేజర్ గ్రామ పంచాయతీ పాత బస్టాండ్ సెంటర్ రాజశేఖర్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహాల నందు గత కొంతకాలంగా అతి చిన్నపాటి వర్షానికి సామాన్య నిరుపేద కుటుంబాల వారు ఇబ్బందికి గురవుతున్నారు పల్లపు ప్రాంతాన్ని కొంతమంది బడా బాబులు మట్టి పోసి ఎత్తు చేయడంతో సామాన్య హరిజనవాడలో ఉంటున్న పుట్టి గణపతి ఇంటిలోకి నీరు ప్రవేశించడంతో ఆ కుటుంబం రాత్రివేళ ఎటు వెళ్ళాలో తెలీక అనేక ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది అలాగే మీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండటంతో అక్కడ ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు కూడా పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడడం జరిగింది ఇట్టి సమస్యపై అనేకమార్లు స్థానిక పంచాయతీ సెక్రటరీ స్పెషల్ అధికారికి అనేకమార్లు తెలియజేసిన అనేకమార్లు పత్రికల్లో వచ్చిన ఇంత వరకు స్పందించకపోవడం నిలిచి ఉన్న నీరు బయటకు పోవడానికి ప్రత్యాయమాయ మార్గాలను సూచించిన స్పందించకపోవడం అధికారుల తీరుపై తీవ్రవై అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నామని పోలవరం నిర్వాసిత ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యం సరికాదని త్వరలో ఈ ప్రాంతాన్ని విడిచి వెళ్లే వరకైనా ప్రజలకి కావలసిన మౌలిక సదుపాయాల ను సమకూర్చాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిర్వాసిత ప్రజలను అనేక గందరగోళాలకు గురి చేస్తున్నారని తక్షణ సమస్యలకు పరిష్కారం చూపని ఎడల పోరాట మార్గాన్ని ఎంచుకోక తప్పదని ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు షేక్ అబ్దుల్లా పుట్టి గణపతి రావు తదితరులు పాల్గొన్నారు

# తిరువూరు పునరావాస కాలనీ మా అందరికీ ఆమోదం



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం

వి ఆర్ పురం గ్రామ ప్రజలు అందరూ తిరువూరు, గంపలగూడెం మండలంలో ప్రభుత్వం చూపించిన భూమి మా అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని, మాకు ఎటువంటి అపోహలు లేవని గ్రామ ప్రజలు ఏకాభిప్రాయంతో ఉన్నారని స్తానిక నిర్వాసిత ప్రజలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావాలని కొంతమంది స్వార్థం కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తిరువూరు చూడటానికి వెళ్లిన మేమందరము, ఏకకంఠంతో ఆమోదం తెలుపుతున్నామని ఈ సందర్భంగా విఆర్ పురం గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

# అరటి పీచుతో అదనపు ఆదాయం : రైతులకు అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి




తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో అరటి పీచు (బనానా ఫైబర్) ఆధారిత ఉత్పత్తుల తయారీపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పంట అనంతరం పొలాల్లో నిరుపయోగంగా మిగిలిపోయే అరటి పీచును సద్వినియోగం చేసుకుని ఫైబర్ పరిశ్రమలకు అందించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్. మల్లికార్జునరావు మాట్లాడుతూ, అరటి పీచును పొలంలో వదిలేయడం వల్ల బ్యాక్టీరియా, ఫంగస్ పెరిగి తదుపరి పంటలకు నష్టం కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఈ పీచును ఫైబర్ పరిశ్రమలకు వినియోగిస్తే మంచి ఆదాయం లభిస్తుందని, ఎంఐడిహెచ్ పథకం ద్వారా 35 శాతం రాయితీ అందిస్తున్నట్లు వివరించారు. పీడీఏ--ఏపీఎంఐపీ అడపా దుర్గేష్ మాట్లాడుతూ, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు బనానా ఫైబర్ పరిశ్రమల స్థాపనకు 35 శాతం సబ్సిడీతో పాటు 90 శాతం వరకు బ్యాంకు రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి పరిశ్రమలు ఏర్పడితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. కొవ్వూరు ఉద్యానశాఖ అధికారి పి. లావణ్య ప్రస్తుత ఉద్యానశాఖలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలను రైతులకు వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్‌డీఏ సీబీ నాగేశ్, పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ప్రతినిధులు, కలెక్టరేట్ అధికారులు, ముంబై ఇన్వెస్టర్ నిక్లేష్, మలకపల్లి సొసైటీ చైర్మన్ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ సర్పంచ్ మద్దిపాటి ప్రకాశరావు, మేకల శ్రీనివాసరావు, మద్దిపాటి రామారావు, మద్దూకూరి శ్రీనివాసరావు, ముళ్లపూడి కాశీ విశ్వనాథం, హార్టికల్చర్ అసిస్టెంట్ వై. విద్యాసాగర్, వ్యవసాయ శాఖ సిబ్బంది సీహెచ్. మోహన్, ఆషిఫా, రూప లావణ్యతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ముంపు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాల సీపీఎం

ప్రజా భూమి ప్రతినిధి – కూనవరం



దేశంలోఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మండలాన్ని ప్రభుత్వం వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గోదావరి జలాలను ఇతర జిల్లాల రైతుల అవసరాలకు వినియోగిస్తుండగా మా ప్రాంతం నుండి ప్రవహిస్తున్న సీలేరు, శబరి, గోదావరి నదుల నీటిని స్థానిక రైతులకు అందించడంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. జూన్ నెల నుంచి సరిపడా వర్షాలు లేకపోవడంతో మండలంలోని గిరిజన రైతులు సాగు పనులు చేపట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండలంలో శబరి, గోదావరి నదులు ప్రవహిస్తున్నప్పటికీ శాశ్వత సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు నిర్మించలేదన్నారు. దీంతో మెట్ట భూముల్లో పూర్తిగా వర్షాధారంగా సాగు చేసే గిరిజన రైతులు ఈ ఏడాది తీవ్ర నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. శబరి, గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరదల కారణంగా ఖరీఫ్ పంటలు సాగు చేయడం సాధ్యం కాక రైతులు రబీ పంటలపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. ముంపు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు ప్రభావిత రైతులకు పూర్తి సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందించాలని, ప్రతి గిరిజన రైతుకు100 శాతం సబ్సిడీతో పాడి పశువులు ఇవ్వాలని, మెట్ట భూములకు విద్యుత్ లేదా సోలార్ బోర్ల ద్వారా సాగునీటి సదుపాయం కల్పించాలని, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు పూర్తి సబ్సిడీతో అం దించాలని, పోడు భూముల్లో పండించే పంట లకు కూడా క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేయా లని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి, మండల కమిటీ సభ్యుడు తెల్లం తమ్మయ్య, ఎంపీటీసీ ధర్ముల అమ్మోజి, మహిళా సంఘం నాయ కులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
ఆదివారం 19, జూలై 2026

# మారుమూల గిరిజన గ్రామాల్లో రెండవ విడత దోమలు మందు పిచకారి



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ నీలు ఫర్ ఆధ్వర్యంలో పెద్దమట్టపల్లి పంచాయతీ పరిధిలోనీ, మారుమూల గిరిజన గ్రామాలైన నాగేంద్రపురం, బూరుగువాడ గ్రామాలలో రెండవ విడత దోమలు మందు పిచకారి, ఐ ఆర్ ఎస్ స్ప్రేయింగ్, ఏసీఎం 5%మొదలు పెట్టారు. మలేరియా ప్రభావిత గ్రామాలలో ప్రజలందరూ దోమల మందు పిచకారి కి సహకరించి లోపల అన్ని గదులకు దోమల మందు పిచకారి చేయించండి, దోమల తెరలు వాడదండి, పరిసరాల పరిశుభ్రత పాటించండి, నీటి నిల్వలును తొలిగించండి అని స్తానిక ప్రజలకు అవగాహన కల్పించారు. రేఖపల్లి పి హెచ్ సీ లోనీ వైద్యురాలు సహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భద్రకాళి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షితమైన వేదిక

- న్యూఢిల్లీలో అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియాదనిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్ హాజరు
- కలిసి పనిచేద్దామని దేశీయ టూర్ ఆపరేటర్లకు పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ సాదర ఆహ్వానం
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీ టూరిజం పురోగతి:మంత్రి దుర్గేష్



న్యూఢిల్లీ/అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

భారతదేశ దేశీయ పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యం త కీలకమైన భూమిక పోషిస్తోందని, పర్యాటక రంగాన్ని ఒక వ్యూహాత్మక ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం న్యూఢిల్లీలోని చాణక్యపురి 'హోటల్ జింజర్' వేదికగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "స్వదేశీ పర్యటన్ -- సశక్త్ భారత్" అనే ప్రధాన ఇతివృత్తంతో.. ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్‌తో జరిగిన సదస్సు లో మంత్రి దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పర్యాటకరంగ సేవల్లో 30 ఏళ్ల పూర్తి చేసుకున్న ాణుూ× సంస్థకు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 2,400 మందికి పైగా సభ్యులతో విస్తరించిన ఈ జాతీయ నెట్‌వర్క్, భారతీయ పర్యాటక రంగాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అరకు లోయ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలను ఏడు ప్రధాన పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికం, తీరప్రాంతం (కోస్టల్), పర్యావరణం (ఎకో), బౌద్ధ వారసత్వం, గ్రామీణ సంస్కృతి కలగలిసిన అరుదైన పర్యాటక అనుభూతి ఆంధ్రప్రదేశ్ సొంతమని పేర్కొన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి దివ్యక్షేత్రాల నుండి అరకు లోయ అందాలు, గండికోట గ్రాండ్ కాన్యన్, బెలుం గుహల వరకు ఎన్నో అద్భుతాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.

**టూర్ ఆపరేటర్లే అసలైన సారథులు:మంత్రి దుర్గేష్**

"ప్రభుత్వాలు మౌలిక వసతులను కల్పిస్తాయి కానీ టూర్ ఆపరేటర్లు మాత్రమే పర్యాటక ప్రదేశాలను సందర్శకులకు చేరువ చేసి అద్భుతమైన ప్రయాణ అనుభూతులుగా మారుస్తారు" అని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13, 14 తేదీల్లో జరిగిన 'ఆంధ్రప్రదేశ్ ాణుూ× నేషనల్ ట్రావెల్ మార్ట్' విజయవంతం కావడాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఆ భాగస్వామ్యాన్ని వాస్తవ బుకింగ్‌లు, నూతన ప్యాకేజీలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.పర్యాటక వృద్ధి కేవలం పర్యాటకుల సంఖ్య పెంచడానికే పరిమితం కాకూడదని, స్థానిక గైడ్‌లు, రవాణాదారులు, హోమ్‌స్టే నిర్వాహకులు, చేనేత కార్మికులు మరియు మహిళా ఉపాధి గ్రూపులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని స్పష్టం చేశారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూనే స్థానిక సంస్కృతిని పెంపొందించడమే తమ ప్రభుత్వ విధానమన్నారు. ఈ సందర్భంగా ాణుూ× సంస్థకు మంత్రి దుర్గేష్ 7 కార్యాచరణ అంశాలు ప్రతిపాదించారు. ప్రతి ప్రధాన ాణుూ× చాప్టర్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కనీసం రెండు ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌లను ప్రమోట్ చేయాలని కోరారు. విభిన్న వర్గాల పర్యాటకుల కోసం ఉమ్మడిగా 3, 5, 7 రోజుల ప్యాకేజీలను రూపొందించాలని తెలిపారు. టూర్ ఆపరేటర్ల కోసం త్వరలోనే ప్రత్యేక ఫామిలియరైజేషన్ టూర్లను ఏర్పాటు చేస్తామన్నారు. పర్యాటక సేవల మెరుగుదలకు క్రమబద్ధమైన ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. టూర్ ఆపరేటర్ల డిజిటల్ నెట్‌వర్క్, క్యాటలాగ్‌లలో ఏపీ పర్యాటకానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రముఖ పండుగలు, సంస్కృతుల ఆధారంగా సంయుక్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. స్థానిక పర్యాటక సేవా నిర్వాహకులకు సామర్థ్యం పెంపొందించేలా అవసరమైన శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పర్యాటక రంగం కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా గ్రామాలు, తీరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల వరకు విస్తరించి మహిళలకు, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, స్థానిక వంటకాలు మరియు చేతివృత్తులకు ప్రాచుర్యం తెస్తుందని మంత్రి దుర్గేష్ నొక్కి చెప్పారు. అమరావతి, నాగార్జునకొండ, తొట్లకొండ, బొజ్జన్నకొండ వంటి బౌద్ధ వారసత్వ ప్రదేశాలతో పాటు విజయవాడ, శ్రీకాళహస్తి క్షేత్రాలను, కోనసీమ గ్రామీణ పర్యాటకాన్ని, మారేడుమిల్లి, కోరింగ వంటి పర్యావరణ పర్యాటక కేంద్రాల ప్రాధాన్యతను మంత్రి వివరించారు.ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కలంకారీ కళలు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, ఉప్పాడ-ధర్మవరం చేనేత వస్త్రాలు మరియు అరకు కాఫీ వంటి విశిష్ట ఉత్పత్తులను టూరిజం ప్యాకేజీలలో భాగం చేయాలని కోరారు. పర్యాటకులు ఏపీని కేవలం చూడటమే కాదు... ఇక్కడి సంస్కృతిని అనుభవించేలా చేయాలన్నారు.పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా, ఎక్కువ ఖర్చు పెట్టేలా సరికొత్త హోమ్‌స్టేలు, ఎకో-లాడ్జ్‌లు, కారవాన్ టూరిజం మరియు అడ్వెంచర్ టూరిజం వంటి మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. "ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం ఇప్పుడు సరికొత్త అవకాశాలతో, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో పర్యాటకులను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న చాప్టర్ ఛైర్మన్లు అందరూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. రాష్ట్రాన్ని సందర్శించండి, సరికొత్త ప్యాకేజీలను రూపొందించండి, ప్రమోట్ చేయండి. మీకు ప్రభుత్వ పక్షాన పూర్తి సహకారం, రాయితీలు అందిస్తాం" అని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.వాణిజ్యపరంగా లాభదాయకమైనవిగా, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడేవిగా, సంస్కృతిని పెంపొందించేవిగా మరియు స్థానిక సమాజానికి మేలు చేసేవిగా ఉండే అద్భుతమైన ప్రయాణ అనుభూతులను మనం ఉమ్మడిగా సృష్టిద్దామన్నారు.అందరం కలిసి దేశీయ పర్యాటక రంగాన్ని బలోపేతం చేద్దాం, స్థానిక వర్గాలకు ఆర్థిక సాధికారత కల్పిద్దాం. తద్వారా జాతీయ సంకల్పమైన "స్వదేశీ పర్యటన్ -- సశక్త్-భారత్" సాకారంలో మన వంతు భాగస్వామ్యం అందిద్దామని మంత్రి కందుల దుర్గేష్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏ డి టి ఓ ఐ జాతీయ అధ్యక్షుడు శ్రీ వేద్ ఖన్నా, సంస్థ ముఖ్య ప్రతినిధులు, దేశంలోని వివిధ రాష్ట్రాల చాప్టర్ల ఛైర్మన్లు, పర్యాటక, హోటల్ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- 14 ఎంఎస్ఎంఈ యూనిట్లకు రూ. 1.20 కోట్ల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం
- ఆంధ్ర ప్రదేశ్ క్లస్టర్ అభివృద్ధి పథకంలో రాష్ట్రంలో మొట్టమొదటి గా ప్రత్తిపాడులో అక్షయ డైరీ ప్రొడక్ట్స్ క్లస్టర్ రూ.10 కోట్లతో ఏర్పాటుకు ప్రతిపాదన
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్




ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

జిల్లాలో వివిధ నియోజక వర్గ స్థాయిలో చేపట్టిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమలు,ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. అధ్యక్షతన జరిగింది. ఏక గవక్ష విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న,మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు,ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ల నిర్మాణ పురోగతి,ప్రత్తిపాడులో నూతన డైరీ ప్రొడక్ట్స్ క్లస్టర్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. పరిశ్రమలు, ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, అగ్నిమాపక, ఏపీఐఐసీ, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లో గత త్రైమాసికంలో జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి మొత్తం 176 దరఖాస్తులు అందగా,ఏక గవాక్ష విధానంలో ఆయా శాఖల ద్వారా 161 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 15 దరఖాస్తులు వివిధ శాఖల వద్ధ పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నిటిపైన నిర్థిష్ట గడువు లోపు తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,పారదర్శకంగా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.వీటికి సంబంధించిన నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్దేశించిన గడువులోపు నిర్మాణాలకు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 14 ఎంఎస్ఎంఈ యూనిట్లకు రూ. 1,20,22,450 విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా రాష్ట్రం లోనే మొట్టమొదటిగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో అక్షయ డైరీ ప్రొడక్ట్స్ క్లస్టర్ రూ.10 కోట్లతో ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు.నూతన క్లస్టర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన సభ్యులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.అలాగే చొల్లంగి గ్రామంలో నెలకొల్పబడిన ఎస్.వి పాలిటెక్ పరిశ్రమకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణా రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వీ రవికుమార్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, డ్వామా పి డి మధుసూదన్, మార్కెటింగ్ శాఖ ఏడి బి. భారతి, డిప్యూటీ చీఫ్ ఇన్ ఫ్యాక్టరీస్ నారాయణరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇతర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధి ఎన్.వెంకటరావు, పరిశ్రమల శాఖ సిబ్బంది, వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు, క్లస్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని చెత్త సమస్య నుండి శాశ్వతంగా విముక్తి చేయడమే లక్ష్యంగా"స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం

### పెద్దాపురం-సామర్లకోట ప్రాంతంలో రూ. 400 నుండి రూ. 450 కోట్ల భారీ వ్యయంతో 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ ఏర్పాటు





ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

రాష్ట్రాన్ని చెత్త సమస్యనుండి శాశ్వతంగా విముక్తి చేయడమే లక్ష్యంగా "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం గుడివాడ, నందమూరి తారక రామారావు స్టేడియం నందు జరిగిన "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం"నకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 8 సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంనకు వర్చువల్ విధానంలో కాకినాడ జిల్లా పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధీర ప్రసాద్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప, తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో కాకినాడ జిల్లా పెద్దాపురం మునిసిపాలిటిలో ఆధునిక తడి మరియు పొడిచెత్త ప్రాసెసింగ్ ప్లాంట్ ను రూ. 4.06 కోట్లతో 1.6 ఎకరాలలో...ఈ ప్లాంట్ రోజు వారీ ప్రాసెసింగ్ సామర్థ్యం 40 టన్నులతో (మున్సిపాలిటీ నుండి ఉత్పత్తి అయ్యే చెత్త 25 టన్నుల (తడి చెత్త-15.3, పొడిచెత్త-9.7) "సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం" ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రిమాట్లాడుతూ.. రాష్ట్రానికి చెత్త సమస్య నుండి శాశ్వతంగా విముక్తి చేయడమే లక్ష్యంగా "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా సాగుతోందన్నారు. ఇందులో భాగంగానే కాకినాడ జిల్లా పెద్దాపురం-సామర్లకోట ప్రాంతంలో రూ. 400 నుండి రూ. 450 కోట్ల భారీ వ్యయంతో 'వేస్ట్ టూ ఎనర్జీ' (చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే) ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రస్తుతం ప్రాథమికంగా చెత్త వర్గీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రాబోయే 18 నెలల్లో ఈ ప్రతిష్టాత్మక ప్లాంట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని తెలియజేస్తూ.. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఎనిమిది ప్లాంట్ల ను ఏర్పాటు చేస్తామని, అవసరమైతే మరిన్ని పెంచి మారుమూల ప్రాంతాల్లోని చెత్త ద్వారా కూడా కరెంట్ ఉత్పత్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఎంతో చొరవ చూపి, ల్యాండ్ కూడా ఇప్పించిన శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప గారిని ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా అభినందిస్తూ, జిల్లా పరిపాలనా యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ... పెద్దాపురం, సామర్లకోట పట్టణాల పరిధిలో ప్రజా సౌకర్యార్థం మరియు పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పలు భారీ అభివృద్ధి పనులకు గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పెద్దాపురం పట్టణంలో దాదాపు రూ. 4.06 కోట్ల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్'ను గౌ. ముఖ్యమంత్రి వర్యుల వారు వర్చువల్‌గా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో నిత్యం 25 టన్నుల చెత్త సేకరిస్తుండగా, భవిష్యత్తు జనాభా అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని రోజుకు 40 టన్నుల పొడి మరియు తడి చెత్తను సమర్ధవంతంగా ప్రాసెస్ చేసేలా ఈ ప్లాంట్‌ను నిరంతర కెపాసిటీతో నిర్మించినట్లు వివరించారు. గతంలో చెత్తనంతా ఒకే చోట గుంపుగా వేయడం వల్ల ఏర్పడే లెగసీ వేస్ట్ సమస్యకు, తద్వారా వచ్చే దుర్వాసన, భూగర్భ జలాల కాలుష్యానికి ఈ ఆధునిక ప్లాంట్ ద్వారా శాశ్వతంగా అడ్డుకట్ట పడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనితో పాటు సామర్లకోటలో జిందాల్ కంపెనీ భాగస్వామ్యంతో రూ. 450 కోట్ల భారీ వ్యయంతో నిర్మించ తలపెట్టిన 'వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్' పనులను కూడా ప్రారంభించడం జరిగిందని, స్థానిక శాసనసభ్యుల వారి ప్రత్యేక కృషితో ఈ ప్రాజెక్టును పెద్దాపురం నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని, రాబోయే రెండు మూడు సంవత్సరాలలో కాకినాడ జిల్లాలోని మొత్తం ఏడు నియోజకవర్గాల నుండి సేకరించే చెత్తనంతా ఈ ప్లాంట్ ద్వారా విద్యుత్ శక్తిగా మార్చనున్నట్లు తెలిపారు. తద్వారా రాబోయే రోజుల్లో కాకినాడ జిల్లాను చెత్త రహిత జిల్లాగా మరియు సంపూర్ణ స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే,సామర్లకోట పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు గాను పలు మంచినీటి సదుపాయాల అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టడం జరిగిందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో నిరంతరం ముందుకు నడిపిస్తూ, పెద్దాపురం మరియు సామర్లకోటలను ఆదర్శ నగరాలుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ... పెద్దాపురంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (వ్యర్థాల నిర్వహణ కేంద్రం)ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించారని, చెత్త అంతా ఇళ్లలోనే ఉండిపోతే ప్రజల ఆరోగ్యం పాడవుతుందనే ఉద్దేశంతో, నియోజకవర్గాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశంతో ఈ అద్భుతమైన ప్రాజెక్టును పూర్తి చేశామన్నారు. జిల్లాకు సంబంధించి దాదాపు 450 కోట్ల రూపాయలతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. అలాగే సామర్లకోట పట్టణ అభివృద్ధి కోసం కూడా నాలుగు కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఆ పనులు కూడా ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో దశాబ్దాలుగా ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ ఇవాళ ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామన్నారు. ఏలేరు కాలువ నుండి నేరుగా పెద్దాపురం, సామర్లకోట జంట పట్టణాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు గాను సామర్లకోటకు రూ. 38 కోట్లు, పెద్దాపురానికి రూ. 38 కోట్లు... మొత్తంగా రూ. 76 కోట్ల భారీ వ్యయంతో పనులు చేపట్టామని వివరించారు. ఈ తాగునీటి ప్రాజెక్టును రాబోయే ఆరు నెలల కాలంలోనే పూర్తి చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రి స్వయంగా ఇక్కడి కొండపైకి వచ్చి, క్షేత్రస్థాయిలో ఈ ప్లాన్‌ను పరిశీలించి, పనులను బ్రహ్మాండంగా అప్రిషియేట్ చేశారని గుర్తు చేశారు. అమరావతి అభివృద్ధిని ఆయన ఎంత ప్రతిష్టాత్మకంగా చూస్తున్నారో, అంతే ప్రాధాన్యతతో మన పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధిని కూడా పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఇలాంటి మంచి ప్రాజెక్టులను భవిష్యత్తులోనూ నిరంతరాయంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతంపెద్దాపురం టౌన్‌లో రోజుకు 25.5 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని, ఇందులో 9.7 టన్నుల పొడి చెత్త, 15.3 టన్నుల తడి చెత్త వస్తోందని తెలిపారు. ఇప్పటివరకు వర్కర్లు ఈ చెత్తను సేకరిస్తున్నప్పటికీ, సరైన ప్రాసెసింగ్ ప్లాంట్ లేకపోవడం వల్ల ఇదంతా డంప్ యార్డ్‌కే వెళ్తోందని.. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దాపురం పట్టణానికి 40 టన్నుల కెపాసిటీ గల ఐఎస్ డబ్ల్యుఎమ్ ప్లాంట్‌ను మంజూరు చేసిందని, ఈ ప్లాంట్ ద్వారా పట్టణంలోని చెత్తనంతటినీ తడి, పొడి కింద విడదీసి శాస్త్రీయంగా ప్రాసెస్ చేస్తామనితెలిపారు. తడి చెత్త నుండి ఎరువు తయారీ, పొడి చెత్త రీసైక్లింగ్ చేసి పట్టణంలో వచ్చే చెత్త మొత్తాన్ని వంద శాతం ఇక్కడే ప్రాసెస్ చేసుకొని, పెద్దాపురాన్ని 'జీరో వేస్ట్' (వేస్ట్ ఫ్రీ టౌన్) గా తీర్చిదిద్దడానికి ఈ ప్లాంట్ ఎంతో దోహదపడుతుందని కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి,పెద్దాపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ మరియు ఆర్ డి ఓ కృష్ణమూర్తి, పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు, డిస్టిక్ పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఆఫీసర్ బ్రహ్మతేజ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.